RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA



# జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి జెడ్పిటిసి యాదగిరి

### జాగిర్యాల గ్రామంలో నూతన సిసి రోడ్ నిర్మాణ పూజ చేస్తున్న నాయకుడు




మెదక్ జిల్లా: రేగోడ్, మే02(నేటి శుభోదయ ప్రతినిథి శ్రీనాథ్ చారి): శుక్రవారం నాడు రేగోడ్ మండల కేంద్రంలోని పి. ఎ. సి.యస్ ఆధ్వర్యంలో జొన్నలు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రేగోడ్ మాజీ జడ్పీటీసీ అలిగే యాదగిరి . అనంతరం జగిర్యాల గ్రామంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణని ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీడీఓ సీత రామమ్మ , తహాశీల్దార్ దత్తు రెడ్డి ,స్థానిక వ్యవసాయ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫెరోజ్ , పి.ఎ.సి.యస్ చైర్మన్ రాజు యాదవ్ , వైస్ చైర్మన్ రాధాకిషన్ , పి.ఏ.సి.యస్.మాజీ చైర్మన్ శ్యామ్ రావు ,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ సెట్ , ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు పీర్యా నాయక్ ,రేగోడ్ మాజీ సర్పంచ్ భాస్కర్ ,జగిర్యాల,తిమ్మాపూర్ మాజీ సర్పంచులు నర్సింలు ,రాములు గారు,సుదర్శన్ ,కొత్వాన్ పల్లి మాజీ ఎంపీటీసీ నర్సింలు ,నాయకులు భద్ర రెడ్డి గారు,సంగ్య నాయక్ . మరియు తదితరులు పాల్గొన్నారు.



## నేడు బొడ్డు శ్రీధర్ ఎవిఓపిపిఏ రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ప్రమాణ శ్రీకారం



మణికొండ ప్రతినిధి.మే2(నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా ఆర్య వైశ్య ఆఫీసియల్స్ – ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షునిగా బొడ్డు శ్రీధర్ ప్రమాణం చేయనున్నట్లు మణికొండ ఆర్య వైష్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా బొడ్డు శ్రీధర్ మాట్లాడుతూ... మణికొండలో ఉన్నటువంటి ఆర్య వైశ్య సోదరులందరిని ఏకతాటి మీదికి తీసుకువచ్చి అమ్మవారి గుడి సాధన కోసం పనిచేస్తున్నానని అన్నారు. గుడి సాధన ఒక అడుగు దూరం లో ఉందని దానిని అతిత్వరలో పూర్తిచేయడమే తన ముందున్న లక్షమన్నారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు అస్థాన అతిధి మల్లీపెద్ది శంకర్, విశిష్ట అతిధి తెలంగాణ కార్పొరేషన్ ఛైర్మెన్, విశిష్ట అతిధి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,విశిష్ట అతిధి ఉప్పల వెంకటేష్,విశిష్ట అతిధి ఉప్పల శ్రీనివాస్, విశిష్ట అతిధి గందె సుధాకర్ విచ్చేయనున్నట్లు బొడ్డు శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం 9.30గంటలకు మణికొండ ఆల్కపూరి టౌన్ షిప్, సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించబడుతుందని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆర్య వైషులు, ప్రజలు, వివిధ పార్టీ నేతలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ శ్రీధర్ పిలుపునిచ్చారు.

# గుడ్ మార్నింగ్ మణికొండ పేరుతో సమస్యలు పరార్

మణికొండ ప్రతినిధి.మే2(నేటి శుభోదయ): గుడ్ మార్నింగ్ మణికొండ కాన్సెప్ట్ తో ప్రజలతో మమేకమై ప్రజాసమస్యలు గుర్తిస్తూ వాటి పరిష్కారంకోసం సమయాన్ని కేటాహిస్తూన్న భారత రాష్ట్ర సమితి పార్టీ మంచి సత్ఫలితాలనే సాధిస్తుంది అని చెప్పడంలో అతిషయోక్తి అని చెప్పాలి.మణికొండ మునిసిపాలిటీ నాయకులు 2 మే రోజున పుప్పాలగూడలోని సెక్రటేరియట్ కాలనీ, తిరుమల హిల్స్ పరిసర ప్రాంత ప్రజలను కలుసుకొని స్థానిక సమస్యల సేకరణలో భాగంగా: సెక్రటేరియట్ కాలనీ రోడ్డు నంబర్ 10 ప్రక్క నుండి పారే పందెంవాగు నాలపై కొంత మేర మాత్రమే డోమ్ రూపంలో సిమెంట్ కట్టడం జరిగినదనీ విస్తు పోతున్నారు. ఇట్టి డోమ్ కట్టడం పందెంవాగు నాలపై పూర్తిగా వేసినట్లయితే ప్రజలకు ఎంతో కొంత మేలుచేసిన వారౌతారని తద్వారా స్థానికులు దుర్వాసన పాలు కాకుండా ఆరోగ్యాలతో విరాజిల్లు తారని తెలియ చేసినారు. ఇదే రోడ్డులో ఉన్న ఖాళీ స్థలం మొత్తంగా కుప్పి తొట్టి మాదిరిగా చెత్తా చెదరంతో ఉండడం వలన దోమల బెడద తీవ్రంగా ఎదుర్కుంటున్నామని వాపోయారు. ప్రజా ప్రోయోగార్థం మంచినీటి సరఫరా సమయ పాలన లేకుండా లైన్ మెన్ ల ఇష్టారాజ్యంగా వేళా పాలా లేకుండా అరగంట సేపు సరఫరా చేస్తున్నట్లు, బోరింగులలో నీటిమట్టం లేనందువలన ప్రజలు ఇక్కట్ల పాలౌతున్నామని తమ అభిప్రాయాన్ని వ్యక్త పరచారు. ఇట్టి పరిస్థితిలో ప్రైవేట్ ట్యాంకర్ల యజమానులు ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని అల్లాడి పోతున్నారు.తిరుమల హిల్స్ మొత్తంగా విద్యుత్ సరఫరా సరిగా లేదని పై పెచ్చు రోడ్డు నంబర్ 14 చివరలో వీధి దీపాలు అసలు వెలగడం లేవని చిమ్మ చీకటిలో బయటకు రావడానికి స్థానికులు జంకుతున్నారని తెలిపినారు. తిరుమల హిల్స్ రోడ్డులు మొత్తం కుప్పితోట్ల మాదిరి ఎక్కడ బడితే అక్కడ చెత్తా చెదారంతో విరాజిల్లుతున్నదని తెలిపినారు. ఇట్టి రోడ్డు చివరలో కాలువనుండి దుర్గంధంతో పాటు విష నాగులు వస్తున్నావని, ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవితం గడుపుతున్నామని బయ బ్రాంతులతో తెలిపినారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సాధ్యమైనంత త్వరగా ఉపశమనం కలిగించాలని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, సంఘం శ్రీకాంత్, బుద్ధోలు బాబు, బండమీది మల్లేష్, దిలీప్, బిట్లుగ రాజు, శ్రీనివాస్ చారి, రాజేంద్ర ప్రసాద్, సుమనళిని, యాలాల కిరణ్ డిమాండ్ చేస్తున్నారు.





# ధాన్యం కొనుగోలులో అన్యాయం

### మిల్లర్లకోసమేనా ప్రభుత్వం?

## రైతుల కన్నీటి పర్యవసానంగా ఐదు కేజీల తరుగు పై సిపిఎం నేతల నిరసన

రాథోడ్.. నేటి శుభోదయ కొనిజర్ల , మే 02 :- కొణిజర్ల మండలంలోని లక్ష్మీపురం వద్ద కొనుగోలు కేంద్రంలో రైతులు గత 20 రోజులుగా ధాన్యాన్ని అమ్మేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి సంస్థ వెంటనే ధాన్యం కొనుగోలు చేసి బస్తాలు రవాణా చేసేందుకు తగిన సంఖ్యలో లారీలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, స్థానిక సిపిఎం గ్రామ శాఖ నాయకులతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి క్వింటాకు ఐదు కేజీల తరుగు విధించడాన్ని రైతులు తీవ్రంగా నిరసించారు. అలాగే గన్ని సంచులు సమయానికి అందకపోవడం, కాంటా వేసిన ధాన్యాన్ని రైతులే స్వయంగా మిల్లులకు పంపించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆకస్మిక వర్షాలతో రైతులుతీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యలపై తక్షణమే స్పందించిన భూక్యా వీరభద్రం మండల తహశీల్దార్‌కు ఫోన్ చేసి వివరాలు తెలియజేశారు. రైతుల సమస్యలను ఐకెపి అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఐదు కేజీల అదనపు తరుగు విధానాన్ని నిలిపివేయాలని, కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు చింతపల్లి ప్రసాద్, బానోత్ హరిచంద్, లక్ష్మీపురం గ్రామ కార్యదర్శి కావూరి సత్యనారాయణ, గ్రామ నాయకులు జట్ల రవికుమార్, ధరావత్ సంధ్యా నాయక్, ధరావత్ నరసింహారావు, కొచ్చర్ల బిక్షం, రైతులు గోంగూర కనకయ్య, లక్ష్మణ చారి, బుజ్జి, శివ తదితరులు పాల్గొన్నారు.





# నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఉచిత సమ్మర్ క్యాంపు

రాజేంద్రనగర్ ప్రతినిధి.మే2(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ క్యాంపు ప్రారంభమైంది.శుక్రవారం ఉదయం ఘనంగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమంతో . జమ్మూ కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పహల్గాం సమీప బైనారస్ లోయలో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు ఘన నివాళి అర్పించారు. అనంతరం 'వందేమాతరం' గీతంతో కార్యక్రమం కొనసాగింది. క్యాంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు ఏర్వ సత్యనారాయణ, అడ్వకేట్ బూపాల్, జయ ప్రధాదేవి, కాశీగారి యాదగిరి, డాక్టర్ చేతన్ పాల్గొని కోర్సుల లాంచింగ్‌ను చేశారు. ఈ సందర్భంగా అడ్వకేట్ బూపాల్ మాట్లాడుతూ.. పిల్లల భవిష్యత్తు కోసం వేసవి సెలవుల్లో ఉపయుక్తమైన శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ సమ్మర్ క్యాంపును నిర్వహిస్తున్నాము. విద్య, క్రీడా, నైపుణ్య అభివృద్ధికి సంబంధించి అనేక కోర్సులు అందించబోతున్నాము అని అన్నారు. సేవా భారతి తెలంగాణ కార్యదర్శి జయప్రదదేవి మాట్లాడుతూ... సంఘటనలతో పాటు సంస్కారం కూడా యువతకు అవసరం. ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా వారు తమ ప్రతిభను మెరుగుపరుచుకోవటమే కాకుండా, సమాజపట్ల బాధ్యతతో కూడిన పౌరులుగా తీర్చిదిద్దుకోవడానికి ఇది మంచి వేదిక. సేవా భావనతో ఎదిగే యువతే దేశ భవిష్యత్తు అని ఆమె అన్నారు. ఉపాధ్యాయులు మహేశ్వర్ మాట్లాడుతూ..ఈ తరహా సమ్మర్ క్యాంపులు విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసే అవకాశం కల్పిస్తాయి. పాఠశాల పాఠ్యాంశాలకు తోడు జీవిత నైపుణ్యాలు, సామూహిక మౌలిక విలువలను కూడా నేర్పే కార్యశాలలు అవసరం. పిల్లలు ప్రశ్నలు అడగటం, ఆలోచించటం, సృజించటం నేర్చుకోవాలి. ఈ క్యాంప్ ఆ దిశగా సరైన ప్రారంబం అని ఆయన అభిప్రాయపడ్డారు.తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ మాట్లాడుతూ... సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకం. ఈ సమ్మర్ క్యాంప్‌ల ద్వారా వారు తమ ప్రతిభను వెలికి తీయడంతో పాటు, సమాజ సేవలో తమ బాధ్యతను గుర్తించగలుగుతారు. నేటి యువతను రాబోయే నాయకులుగా తీర్చిదిద్దే అవకాశంగా ఈ కార్యక్రమాన్ని అభివృద్ధి చేయాలి అని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ చేతన్ మాట్లాడుతూ... శారీరక, మానసికఆరోగ్యంతోపాటుసామాజిక అవగాహన పెంపొందించడానికి సమ్మర్ క్యాంప్‌లు అత్యంత ఉపయోగకరమైనవిగా నిలుస్తాయి. పిల్లల్లో ఆరోగ్యపరమైన అలవాట్లు, సమయపాలన, సంఘజీవనతత్వం వంటి విలువలను పెంపొందించేందుకు ఈ తరహా కార్యక్రమాలు మార్గదర్శకంగా ఉంటాయి అని ఆయన అన్నారు. క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ...నవ యువ యూత్ క్లబ్ స్థాపనలోంచి మా లక్ష్యం 0యువత సామాజికంగా, శారీరకంగా, మానసికంగా ఎదగడం. ఈ ఉచిత సమ్మర్ క్యాంప్ ద్వారా నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన పిల్లలకు బహుముఖ అభివృద్ధికి దోహదపడే అనేక కార్యక్రమాలు అందిస్తున్నాం. ఈ ప్రయత్నం వారికి ప్రేరణగా మారాలని ఆశిస్తున్నాం అని చెప్పారు. ఈ కార్యక్రమలో ట్రస్ట్ ప్రతినిధులు కాశీగారి యాదగిరి, దొంత రాజు, కొంపల్లి జగదీష్, ఐ లక్ష్మి, చంద్రకళ సామల యాదయ్య , క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ హెచ్ ఆర్ మేనేజర్ గణేష్ గాయిత్రి, గుర్రం తిరుపతమ్మ క్యాంపు టీచర్లు హేమలత, శ్రావణి, రాజ్యలష్మి ,స్వప్న, ఐశ్వర్య, భార్గవి , దిక్షిత, గోంత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







# ఇనెలా1నుంచి 12తేదీవరకు అధికశాతం ఉష్ణోగ్రతనమోదు

## ప్రజలు ఉష్ణోగ్రతల వల్ల అప్రమత్తంగా ఉండాలి. పౌర రక్షణ డైరెక్టరేట్ జనరల్.

రాజేంద్రనగర్ ప్రతినిధి.మే2(నేటి శుభోదయ): ఈనెల 1వతేదినుంచి 12తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు, ఉష్ణోగ్రత 45 డిగ్రీల సెల్సియస్ నుండి 55 డిగ్రీల సెల్సియస్ వరకు పెరుగుతుందని వాతావరణ శాఖ చెప్పినందున ఎవరూ బయటకు వెళ్లకూడదు (బహిరంగ ఆకాశం కింద), కాబట్టి ఎవరైనా ఊపిరాడనట్లు అనిపిస్తే లేదా అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైతే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి, వెంటిలేషన్ ఉండేలా గది లోపల తలుపు తెరిచి ఉంచండి, మొబైల్ వాడకాన్ని తగ్గించండి, మొబైల్ పగిలిపోయే అవకాశం ఉంది, దయచేసి జాగ్రత్తగా ఉండండి మరియు ప్రజలకు తెలియజేయండి, పెరుగు, మజ్జిగ, చెక్క ఆపిల్ రసం వంటి శీతల పానీయాలను వీలైనంత ఎక్కువగా వాడండి.బిలి

### చాలా ముఖ్యమైన సమాచారం

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ డిఫెన్స్ పౌరులు మరియు నివాసితులను ఈ క్రింది వాటి గురించి హెచ్చరిస్తుంది. 47 నుండి 55 డిగ్రీల సెల్సియస్ మధ్య పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మరియు రాబోయే రోజుల్లో క్యుములస్ మేఘాలు ఉండటం వల్ల చాలా ప్రాంతాలలో ఊపిరాడకుండా ఉండే వాతావరణం ఉన్నందున, ఇక్కడ కొన్ని హెచ్చరికలు మరియు జాగ్రత్తలు ఉన్నాయి.

### వీటిని కార్ల నుండి తీసివేయాలి..

1గ్యాస్ పదార్థాలు 2.లైటర్లు 3.కార్బోనేటేడ్ పానీయాలు 4.సాధారణంగా పెర్ఫ్యూమ్‌లు మరియు ఉపకరణాల బ్యాటరీలు 5.కారు కిటికీలు కొద్దిగా తెరిచి ఉండాలి (వెంటిలేషన్) 6.కారు ఇంధన ట్యాంక్‌ను పూర్తిగా నింపవద్దు 7. సాయంత్రం కారుకు ఇంధనం నింపండి. 8.ఉదయం కారులో ప్రయాణించడం మానుకోండి. 9.ముఖ్యంగా ప్రయాణంలో కారు టైర్లను అతిగా గాలితో నింపవద్దు. తేళ్లు మరియు పాములు వాటి బొరియల నుండి బయటకు వస్తాయి మరియు చల్లని ప్రదేశాలను వెతుకుతూ పార్కులు మరియు ఇళ్లలోకి ప్రవేశించవచ్చు కాబట్టి జాగ్రత్త వహించండి. పుష్కలంగా నీరు మరియు ద్రవాలు త్రాగండి, గ్యాస్ సిలిండర్‌ను ఎండలో ఉంచకుండా చూసుకోండి, విద్యుత్ మీటర్లను ఓవర్‌లోడ్ చేయకుండా చూసుకోండి మరియు ఇంట్లోని ఆక్రమిత ప్రాంతాలలో మాత్రమే ఎయిర్ కండిషనర్‌ను ఉపయోగించండి, ముఖ్యంగా వేసవి కాలంలో రెండు నుండి మూడు గంటల తర్వాత 30 నిమిషాలు విశ్రాంతి తీసుకోండి. 45-47ళీ వెలుపల, ఇంట్లో ఏసి ని 24-25ళీ వద్ద ఉంచండి, మీ ఆరోగ్యం మరియు శ్రేయస్సు బాగానే ఉంటుంది. ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల మధ్య సూర్యకాంతికి ప్రత్యక్షంగా గురికాకుండా ఉండండి.

# తెలంగాణ 10 వ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన కుకట్పల్లి 1 విద్యార్థులకు సన్మానం



రాథోడ్.. **(నేటి శుభోదయ):** హైదరాబాద్, కూకట్పల్లి మే మే 02 :ఎ తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 10 వ తరగతి ఫలితాలలో కూకట్పల్లి బాలాజీ నగర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు సన్మానం చేయడం జరిగింది . ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సునీల మాట్లాడుతూ 600 మార్కులకు గాను 589 మార్కులతో సిద్ధి లాస్య ప్రియ కూకట్పల్లి మండలం టాపర్ గా నిలిచారు. అదేవిధంగా 580 ఆపైన 7 మంది విద్యార్థులు , 570 ఆపైన 33 మంది విద్యార్థులు, 560 ఆపైన 68 మంది విద్యార్థులు, 550 ఆ పైన 93 మంది విద్యార్థులు, 500 ఆపైన 193 మంది విద్యార్థులు మార్కులను సాధించారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.ఎం శివరామకృష్ణ విద్యార్థులను మరియు తల్లిదండ్రులను అభినందించారు, ఇంకా ఉన్నత విద్యలో మంచి స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.జీ.ఎం శివరామకృష్ణ , ఆర్ ఐ పద్మజా, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ , ప్రిన్సిపాల్ సునీల, వైస్ ప్రిన్సిపాల్ కాంతి, డీన్ శ్రీనివాస్ , అసిస్టెంట్ ఇన్ సైదులు, ఐపీఎల్ ఇన్చార్జి కిరణ్ కుమార్ ,ఐకాన్ ఇన్చార్జి దుర్గారావు, సి బ్యాచ్ ఇంచార్జ్ సంతోష్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు . విద్యార్థులు ఇంకా ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని కూకట్పల్లి శ్రీ చైతన్య పాఠశాల ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

## కిషోర్ వికాసం వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోండి..



కాకినాడ జిల్లా, జగ్గంపేట మే 2 (నేటి శుభోదయ): స్థానిక జగ్గంపేట లో ఐసిడిఎస్ సిడిపిఓ ఎం పూర్ణిమ ఆధ్వర్యంలో కిషోర్ వికాసం వేసవి శిబిరాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉదయం జగ్గంపేటలోని తెలుగు సమైక్య కార్యాలయ ఆవరణంలో సిడిపిఓ పూర్ణిమ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్ వి వి సత్యనారాయణ, పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ కౌమార బాలికల సమస్యలు, నా పోషన్ అవసరాలు, పిల్లల సంరక్షణ, చిన్నపిల్లల అక్రమ రవాణా, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. అదే విధంగా బాల్యవివాహాల నిషేధ చట్టం, ఆత్మరక్షణ మొదలైన అంశాలను వివరించారు. నెలరోజుల పాటు జరిగే ఈ వేసవి శిబిరం ద్వారా నేర్చుకున్న అంశాలు మీ భావి జీవితంలో ప్రతి అడుగులోను నెమరు వేసుకొంటూ ఆత్మ స్థైర్యం తో ముందడుగు వెయ్యాలన్నారు. ఈ ప్రయాణం లో ఎప్పుడు ఎలాంటి అవసరం ఏర్పడిన. మీ నేస్తం 112, ఉమెన్ హెల్ప్ లైన్ 181,చైల్డ్ లైన్ 1098 ఫోన్ చేయాలని ఆయన తెలిపారు. అనంతరం పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు మాట్లాడుతూ గ్రామస్థాయిలో మహిళా పోలీసులు కీలకపాత్ర వహించి ఈ వేసవి శిబిరం లో కిశోరి బాలికలకు ట్రైన్ చేసి చదువు వైపు మొగ్గు చూపేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాసరావు, ఎస్ ఐ రఘు నాద రావు,ఎంపీడీఓ చంద్రశేఖర్,డీసీపీవో. వెంకట్రావు మాట్లాడుతూ గ్రామంలో శిబిరాలు ఏర్పాటు చేసినప్పుడు మీటింగ్ లు ఏర్పాటు చేసి మినిట్స్ అన్ని డాక్యుమెంటేషన్ చేసి. ఈ సాధన యాప్ లో అప్లోడ్ చేయాలని 12 మీటింగ్ లు ఏర్పాటు చేయాలని 04.06.2025 నుండి 10.06.2025 వరకు. ఈ మధ్యలో బాలల గ్రామ సభ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీసులు, ఏన్ మ్ లు,ఆశా వర్కర్ లు,అంగన్వాడీ టీచరు, వి ఓ లు కిశోరి బాలికలు సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు



## ఇకనుంచి బోటిగూడా ప్రతేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు

### ప్రత్యేక నిధులతో బోటిగూడ అభివృద్ధి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



శంషాబాద్ ప్రతినిధి.మే2(నేటి శుభోదయ): నిన్న మొన్నటివరకు బోటిగూడ రామాంజపూర్ గ్రామపంచాయతీ లోని ఒక గ్రామం కానీ జనాభా ప్రాతిపదికన నేడు ప్రత్యేక గ్రామపంచాయతీ గా ఏర్పడింది.శంషాబాద్ మండలం, రామాంజపూర్ నుండి వేరుపడి బోటిగూడ ప్రతేక గ్రామ పంచాయతీగా ఏర్పడిన సందర్భంగా నూతన పంచాయతిగా విధులు నిర్వహించెందుకు ప్రారభోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. పంచాయతీ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభిచారు. బోటిగూడ గ్రామ ప్రజలు వారి సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్నో ఏండ్ల బాధలు తిరాయని,వృద్ధులు, వికలాంగులు పింఛన్ డబ్బులకు,రేషన్ బియ్యనికి రామాంజపూర్ వెళ్లే అవస్థలు తప్పయని, దీనికి పూర్తిగా సహాయ, సహకారం అందజేసిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు,వారిని శాలువా,పూల మాలలాతో సత్కారిచారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు... గ్రామస్తులు పట్టు పట్టి బోటిగూడ గ్రామపంచాయతి గా ఏర్పాటు చేసుకొనందుకు వారికి అభినందనలు తెలిపారు,అందరూ ఐక్యత తో ఉండి వచ్చే ఎన్నికల్లో పోటీ లేకుండా ఏకగ్రీవంగా పంచాయతీ పాలకవర్గం ఎన్నుకోవాలని,చిన్న గ్రామాన్ని స్వచ్ఛ గ్రామం గా తీర్చిద్దికోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాక్స్ చేర్మెన్ రవి గౌడ్, వైస్ చేర్మెన్ ప్రభు సాగర్,మాజీ జడ్పీటీసీ తన్వి రాజ్,ఎంపీడీఓ, ఎంపీఓ ,స్పెషల్ ఆఫీసర్, సెక్రటరీ, స్థానిక నాయకులు ఉన్నారు.



# ఆ తల్లిదండ్రులకు ఎంత కష్టమొచ్చిందో..!

### దాతల సాయం కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబం

### ఆపద అనగానే స్పందించిన మణికర్ణిక యువజన సంఘం

కాకినాడ జిల్లా, జగ్గంపేట మే 2(నేటి శుభోదయ): రెక్కాడితేగాని డొక్కా డని పేదరికాన్ని అనుభవిస్తున్న జగ్గంపేట నియోజకవర్గం లో ,కిర్లంపూడి మండలం జగపతి నగరం గ్రామానికి చెందిన సిహెచ్ లాజర్ కుమారుడు మహేష్ తాటి చెట్టు పైనుండి జారి కిందన పడిపోవడంతో వెన్నుముక చెయ్యి భాగములు ఇరిగిపోయి మంచానికె పరిమితమయ్యాడు. తల్లిదండ్రులకు ఒక్కడే కొడుకు కావడం వలన అల్లారు ముద్దుగా పెంచుకున్నారు. తండ్రి రిక్షా తొక్కి కుటుంబాన్ని పోసించుకుంటున్న తరుణంలో ప్రమాదం జరగడం వలన దిక్కు తోచని స్థితిలో కుటుంబ పరిస్థితి నెలకొంది, కాకినాడ ప్రైవేట్ హాస్పిటల్ నందు వైద్యం కోసం తీసుకెళ్లగా లక్షల్లో ఖర్చు అవుతుందని తెలియపరిచారు . ఆపరేషన్ చేపించి ఇంటికి తీసుకుని వచ్చారు. ఈ పరిస్థితుల దాతలను అర్థించగా పలు రకాలుగాకొందరు సహాయం అందిస్తున్నారు, విలేకరి వీరబాబు ద్వారా , సోషల్ మీడియాలో పోస్టు ప్రచారం వలన విషయం తెలుసుకున్న జగ్గంపేట గ్రామానికి చెందిన మణికర్ణిక యువజన సంఘం వారు మహేష్ కుటుంబాన్ని సందర్శించి వారికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులను మరియు 5000 చెక్కును మహేష్ తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా మణికర్ణిక యువజన సంఘం అధ్యక్షులు గున్నా బత్తుల పూజ అనూష మాట్లాడుతూ మంచి భవిష్యత్తు ఉన్న యువకుడుకు ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరమని మహేష్ కు కావలసిన మరి కొన్ని అవసరాల కోసం త్వరలోనే తగినంత సాయం దాతలు ద్వారా అందిస్తామని మణికర్ణిక యువజన సంఘ వ్యవస్థాపకులు గున్నాబత్తుల పూజా అనూష,వ్యవస్థాపక సభ్యులు మొగలంక శ్రీనివాస్ తెలియజేశారు. పూర్తిగా కోలుకునే అవకాశం కోసం వైద్యం నెలలు సంవత్సరాలు చేయించాలని డాక్టర్లు తెలిపారు అందుకోసం అయ్యే ఖర్చు భరించడం తమ బోటి వారికి కష్టమేనని బాధితుడు, కుటుంబ సభ్యులు చెబుతున్నారు. దాతలెవరైనా తమను ఆదుకోవాలనివేదనతో కోరుతున్నారు.



RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 28, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, శనివారం - 03 - మే - 2025 , వెల రూ.5/-




ఆ విషయంలో చంద్రబాబును మించిన నేత

## దేశంలో మరొకరు లేరు: ప్రధాని మోదీ

హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ

వర్చువల్ గా రూ.58 వేల కోట్ల విలువైన పనులకు శ్రీకారం

ఏపీ సీఎం చంద్రబాబుపై ప్రశంసలు

# అమరావతి పునర్ నిర్మాణానికి బటన్ నొక్కిన ప్రధాని మోదీ

### మోదీ సహకారంతో అమరావతిని ప్రపంచం గర్వించేలా నిర్మిస్తాం

- అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవం
- రాజధాని అమరావతిలో భారీ సభ
- లక్షలాది మంది సమక్షంలో రాజధాని పనులకు శ్రీకారం చుట్టిన మోదీ
- మూడేళ్ల తర్వాత అమరావతి సిటీ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ మళ్లీ రావాలి
- అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ సభ
- ఇది మా రాజధాని అని గర్వంగా చెప్పుకునేలా తీర్చిదిద్దుతామని వెల్లడి






అమరావతి: ఐదు కోట్ల మంది ఆంధ్రుల రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రధాని నరేంద్ర మోదీ పునఃప్రారంభోత్సవం చేశారు. ఇవాళ అమరావతిలో ఏర్పాటు చేసిన భారీ సభలో, లక్షలాది మంది ప్రజల సమక్షంలో, సభా వేదిక పైనుంచే రాజధాని పునర్ నిర్మాణ పనులకు లాంఛనంగా శంకుస్థాపన చేశారు. బటన్ నొక్కి రాజధాని పనులు సహా మొత్తం రూ.58 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. అందులో రాజధాని పనుల విలువ రూ.49,040 కోట్లు. రూ.8 కోట్ల విలువైన వివిధ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు కూడా ప్రధాని మోదీ నేడు శంకుస్థాపన చేశారు. ఇవాల్టి కార్యక్రమంలో మొత్తంగా 18 ప్రాజెక్టులకు మోదీ శ్రీకారం చుట్టారు.

**మూడేళ్ల తర్వాత అమరావతి సిటీ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ మళ్లీ రావాలి: చంద్రబాబు**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో అమరావతిని ప్రపంచం గర్వించేలా నిర్మిస్తామని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపంగా నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మిగతా.. 4లో

అధికారులపై కేంద్ర మంత్రి

## కిషన్‌రెడ్డి సీరియస్..?

ప్రాజెక్టు వేగవంతంగా పూర్తయ్యేలా వెంటనే భూమి సేకరణ పూర్తిచేయాలి

ప్రజల ప్రయాణ సౌలభ్యం కోసం ప్రాధాన్యతతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి

ఉప్పల్-ఘట్ కేసర్ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం భూమి సేకరణలో ఆలస్యం పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీరియస్

హైదరాబాద్: ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలపై కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. ప్రజల ప్రయాణ సౌలభ్యం కోసం ప్రాధాన్యతతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉప్పల్-ఘట్ కేసర్ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం భూమి సేకరణలో ఆలస్యం పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీరియస్ అయ్యారు. లక్షలాది ప్రయాణికుల రాకపోకలకు ఉపయోగపడే ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ కోసం భూమి సేకరణ ప్రక్రియలో జాప్యం అవుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. ప్రాజెక్టు వేగవంతంగా పూర్తయ్యేలా వెంటనే భూమి సేకరణ పూర్తిచేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు మిగతా.. 4లో






## అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా తయారవుతుంది...

- గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేసింది : పవన్ కల్యాణ్
- అమరావతి రైతుల పోరాటానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్న పవన్
- గత ప్రభుత్వం దివిసీమ ఉప్పెనలా అమరావతిని తుడిచి వేసిందని మండిపాటు
- మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీ దూసుకుపోతుందని ధీమా

4లో

# కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం...

## కీలక అంశాలపై చర్చ

ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా జనగణనతోపాటే కులగణన చేపడుతామని కేంద్రం ప్రకటించడంతో ఆ అంశంపైనే ప్రధాన చర్చ




ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ లోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశమైంది. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో జరుగుతున్న ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ , అగ్రనేత రాహుల్‌గాంధీ , పార్టీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ , కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, వివిధ రాష్ట్రాల నుంచి కీలక నేతలు హాజరయ్యారు. సోనియాగాంధీ తనయ, వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ, రాజస్థాన్‌కు చెందిన సీనియర్ నాయకుడు సచిన్ పైలట్, సీనియర్ నేతలు అజయ్ మాకెన్, జైరామ్ రమేశ్, హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ తదితరులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా జనగణనతోపాటే కులగణన చేపడుతామని కేంద్రం ప్రకటించడంతో ఆ అంశంపైనే ప్రధాన చర్చ జరుగుతున్నట్టు తెలిసింది. మిగతా.. 4లో

# పాక్‌పై భారత్ ఫైనాన్షియల్ స్ట్రైక్స్..?

### పహల్గాం ఘటన..

పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య సంబంధాలు భగ్గుమంటున్నాయి

రెండు ఫైనాన్షియల్ స్ట్రైక్స్ కు ప్రణాళికలు

ఐఎంఎఫ్ నుంచి పాకిస్థాన్‌కు అందే 7 బిలియన్ డాలర్ల సాయంపై ఆందోళనలు

ఇంటర్నెట్‌డెస్క్: పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య సంబంధాలు భగ్గుమంటున్నాయి. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న దాయాది ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం యోచన చేస్తోంది. ఆమేరకు రెండు ఫైనాన్షియల్ స్ట్రైక్స్ కు ప్రణాళికలు రచిస్తోంది. వాటిలో భాగంగా ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ గ్రేలిస్టులోకి పాకిస్థాన్‌ను తీసుకువచ్చేలా ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయి. ఐఎంఎఫ్ నుంచి పాకిస్థాన్‌కు అందే 7 బిలియన్ డాలర్ల సాయంపై ఆందోళనలు వ్యక్తంచేయనుంది. ఇవే జరిగితే ఇప్పటికే ఆర్థికంగా చతికిలపడిన మిగతా.. 4లో



## రూ. 2000 నోట్లు రద్దయి రెండేళ్లు.. ప్రజల వద్ద ఇంకా ఎన్ని ఉన్నాయంటే?

రూ.2000 నోట్ల ఉపసంహరణకు దాదాపు రెండేళ్లు పూర్తి




ఇంకా రూ.6266 కోట్ల విలువైన నోట్లు చలామణిలో ఉన్నట్లు ఆర్బీఐ వెల్లడి

మొత్తం నోట్లలో 98.24 శాతం ఇప్పటికే బ్యాంకులకు చేరిక

నోట్లు ఇప్పటికీ చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతాయని స్పష్టం

సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు

## ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు

నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీలకు నోటీసులు




ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్‌పై వివరణ కోరిన కోర్టు

కేసు తదుపరి విచారణ మే 7కు వాయిదా

మీరు ఇలాంటి పోర్టును

## గుజరాత్ లో ఎందుకు కట్టలేదు?: అదానీతో మోదీ




కేరళలో విఝింజం పోర్ట్ ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ

పోర్ట్ అద్భుతంగా నిర్మించారంటూ గౌతమ్ అదానీకి ప్రశంసలు

గుజరాత్‌లో అదానీ ఇలాంటి పోర్ట్ నిర్మించలేదంటూ సరదా వ్యాఖ్య




## వంద పాకిస్థాన్ లు వచ్చినా బదులిచ్చేందుకు ఒక్క మిస్సైల్ ఉంది.. దాని పేరు...!: నారా లోకేశ్

- ఉద్వేగపూరితంగా ప్రసంగించిన ఏపీ మంత్రి నారా లోకేశ్
- పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళి
- ఉగ్రదాడులతో భారత గడ్డపై గడ్డి కూడా పీకలేరని వ్యాఖ్యలు
- మోదీ శంకుస్థాపన చేసిన అమరావతిని ఆపే దమ్ము ఎవరికీ లేదు: మంత్రి నారా లోకేశ్
- అమరావతి పనుల పునఃప్రారంభ సభలో మంత్రి నారా లోకేష్ ప్రసంగం
- గత ప్రభుత్వ వైఖరిపై విమర్శలు, అమరావతి రైతుల త్యాగాలకు వందనం
- ప్రధాని మోదీ సహకారంతో అమరావతి అభివృద్ధి ఆగదని ధీమా

పాక్ ఉగ్రదాడిపై తీవ్ర వ్యాఖ్యలు, కేంద్ర కులగణన నిర్ణయంపై హర్షం

# ఇటీవల కలిసినప్పుడు మోదీ చాలా సీరియస్ గా కనిపించారు

### నేటి రోజు ఏపీ చరిత్రలో శాశ్వతంగా నిలుస్తుందన్న సీఎం చంద్రబాబు

గతంలో అమరావతి పనులకు మోదీనే శంకుస్థాపన చేశారని వెల్లడి

మళ్లీ ఆయన చేతుల మీదుగానే పునఃప్రారంభం అవుతున్నాయని వివరణ

మోదీ కులగణన నిర్ణయం భేష్ అంటూ ప్రశంసలు




అమరావతి: ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఈ రోజు శాశ్వతంగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవ సభలో పాల్గొన్న ఆయన, ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి పనులకు శంకుస్థాపన జరిగిందని, దురదృష్టవశాత్తు గత ఐదేళ్లుగా ఈ పనులు నిలిచిపోయాయని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ ప్రధాని మోదీ చేతుల మీదుగానే (పరోక్షంగా ఆయన ప్రభుత్వ హయాంలో) పనులు పునఃప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. గతంలో తాను ప్రధాని మోదీని కలిసినప్పుడు ఆయన ఎంతో ఆహ్లాదంగా ఉండేవారని, కానీ ఇటీవల కలిసినప్పుడు మాత్రం చాలా గంభీరంగా కనిపించారని ముఖ్యమంత్రి తెలిపారు. పహల్గామ్‌లో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్న బాధ ఆయనలో స్పష్టంగా కనిపించిందని అన్నారు. ఉగ్రవాదంపై పోరులో కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు తమ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. "మోదీ జీ, మేమంతా మీ వెంటే ఉన్నాం. వందేమాతరం, భారత్ మాతాకీ జై" అంటూ తాము ప్రధాని వెంటే నిలుస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నట్లు ప్రకటించారు. సరైన సమయంలో సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారని చంద్రబాబు ప్రధాని మోదీని ఉద్దేశించి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారని మిగతా.. 4లో

నేటి శుభోదయ ప్రతి క్షణం - ప్రజల కోసం



## మీరు ఇలాంటి పోర్టును గుజరాత్ లో ఎందుకు కట్టలేదు?: అదానీతో మోదీ

కేరళ: కేరళలో అదానీ గ్రూప్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన విఝింజం అంతర్జాతీయ డీప్‌వాటర్ మల్టీపర్పస్ సీ పోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా, పోర్టు నిర్మాణంలో అదానీ గ్రూప్ పనితీరును, ప్రత్యేకంగా గౌతమ్ అదానీని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పోర్టు నిర్మాణాన్ని, అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. పోర్టు నిర్మాణం అద్భుతంగా ఉందని కితాబిచ్చిన ప్రధాని, అదే సమయంలో గుజరాత్‌ను ప్రస్తావిస్తూ సరదాగా చేసిన వ్యాఖ్య సభికులను నవ్వించింది. పోర్టును సందర్శించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, “నేను ఇప్పుడే పోర్టును చూసి వస్తున్నాను. అదానీ దీన్ని అత్యద్భుతంగా నిర్మించారు. నిజంగా, ఇంత గొప్ప పోర్టును నేను ఇప్పటివరకు చూడలేదు” అని ప్రశంసించారు. వెంటనే చమత్కరిస్తూ, “గౌతమ్ అదానీ గుజరాత్‌లో దాదాపు 30 ఏళ్లుగా వ్యాపారం చేస్తున్నారు, కానీ అక్కడ ఇలాంటి పోర్టును నిర్మించలేదు” అని వ్యాఖ్యానించారు. ఈ మాట విన్న సభికుల్లో నవ్వులు విరిశాయి. దీనిపై మోదీ కొనసాగిస్తూ, “నేను ఇలా అన్నానని గుజరాత్ ప్రజలు ఆయనపై (అదానీపై) కోప్పడతారేమో!” అని సరదాగా అనడంతో వాతావరణం మరింత ఆహ్లాదకరంగా మారింది.

## సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు

ఢిల్లీ: నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఈరోజు నోటీసులు జారీ చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఈ కేసులో దాఖలు చేసిన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం, దీనిపై వివరణ ఇవ్వాలని వారిని ఆదేశించింది. గతంలో సరైన పత్రాలు లేవన్న కారణంతో నోటీసుల జారీకి నిరాకరించిన కోర్టు, తాజాగా ఈడీ అభ్యర్థన మేరకు చర్యలు చేపట్టింది. చార్జిషీట్‌పై విచారణకు ముందు నిందితుల వాదనలు వినాల్సి ఉందని ఈడీ కోర్టుకు తెలిపింది. ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే ఈ నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను మే 7వ తేదీకి వాయిదా వేశారు.

## రూ. 2000 నోట్లు రద్దయి రెండేళ్లు.. ప్రజల వద్ద ఇంకా ఎన్ని ఉన్నాయంటే?

ఢిల్లీ: ఆర్బీఐ రూ.2000 కరెన్సీ నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించి దాదాపు రెండేళ్లు పూర్తవుతున్నా, ఇంకా గణనీయమైన మొత్తంలో ఈ నోట్లు ప్రజల వద్దే ఉన్నట్లు వెల్లడైంది. ఏప్రిల్ 30 నాటికి రూ.6,266 కోట్ల విలువైన రూ.2000 నోట్లు ఇంకా బ్యాంకులకు తిరిగి రాలేదని ఆర్బీఐ తాజాగా ప్రకటించింది. 2023 మే 19న రూ.2000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్బీఐ ప్రకటించిన విషయం విదితమే. ఆ సమయానికి దేశవ్యాప్తంగా రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2000 నోట్లు చలామణిలో ఉన్నాయి. నోట్ల మార్పిడికి, డిపాజిట్లకు ప్రజలకు తొలుత 2023 అక్టోబర్ 7 వరకు బ్యాంకుల్లో అవకాశం కల్పించారు. ప్రస్తుతం, చలామణిలో ఉన్న మొత్తం రూ.2000 నోట్లలో 98.24 శాతం ఇప్పటికే బ్యాంకులకు తిరిగి వచ్చాయని ఆర్బీఐ పేర్కొంది. మిగిలిన సుమారు 1.76 శాతం నోట్లు, అంటే రూ.6,266 కోట్ల విలువైన నోట్లు ఇంకా ప్రజల వద్ద ఉన్నాయని తెలిపింది. ఈ నోట్లను మార్చుకోవాలనుకునే వారు లేదా తమ ఖాతాల్లో జమ చేసుకోవాలనుకునే వారు దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలను సంప్రదించవచ్చని సూచించింది. కార్యాలయాలకు వెళ్లలేని వారు, తమ వద్ద ఉన్న రూ.2000 నోట్లను పోస్టల్ శాఖ ద్వారా ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలకు పంపవచ్చని, వాటికి సమానమైన మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని ఆర్బీఐ స్పష్టం చేసింది.

## అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా తయారవుతుంది...

అమరావతి: ఏపీ రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభోత్సవ సభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ రాజధాని రైతులపై ప్రశంసలు కురిపించారు. ఒక్క పిలుపుతో రాజధాని కోసం వేలాది ఎకరాల భూమిని ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. రాజధాని కోసం అమరావతి రైతులు చేసిన పోరాటానికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నానని చెప్పారు. అమరావతి రైతులు కేవలం భూములు మాత్రమే ఇవ్వలేదని... రాష్ట్రానికి భవిష్యత్తును ఇచ్చారని అన్నారు. ధర్మ యుద్ధంలో అమరావతి రైతులు గెలుపొందారని చెప్పారు. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు తాము బాధ్యులుగా ఉంటామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. రాజధానిని అద్భుతంగా నిర్మించి అమరావతి రైతుల రుణం తీర్చుకుంటామని చెప్పారు. ఎన్డీయే కేంద్రం, రాష్ట్రం సమన్వయంతో ఏపీ అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. దివిసీమ తుపానులా అమరావతిని గత ప్రభుత్వం తుడిచిపెట్టిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతి రైతులు నలిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి రైతుల త్యాగాలను మర్చిపోలేమని చెప్పారు. పహల్గామ్ దుర్ఘటనలో 27 మంది మరణించారని... ఈ సమయంలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ప్రధాని మోదీ అమరావతి కోసం ఇక్కడకు రావడం... అమరావతిపై ఆయనకున్న ఇష్టానికి నిదర్శనమని పవన్ అన్నారు. ఎంతో విజన్ ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు అని కితాబిచ్చారు. ఎంతో దూరదృష్టితో హైదరాబాద్ లో హైటెక్ సిటీని నిర్మించిన చంద్రబాబు... ఇప్పుడు అమరావతికి శ్రీకారం చుట్టారని చెప్పారు. మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీ దూసుకుపోతుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఆ విషయంలో చంద్రబాబును మించిన నేత దేశంలో మరొకరు లేరు: ప్రధాని మోదీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేశారు. రాజధాని పనులను వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని మోదీ... అనంతరం తెలుగులో తన ప్రసంగం మొదలుపెట్టారు. దుర్గమ్మ తల్లి కొలువై ఉన్న పుణ్యభూమిలో మీ అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని వెల్లడించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్, నా మిత్రుడు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం, శక్తిమంతుడు పవన్ కల్యాణ్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని పేర్కొన్నారు. “ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నాను. నాకు కనిపిస్తోంది ఒక నగరం మాత్రమే కాదు... ఒక స్వప్నం సాకారం కాబోతోందన్న భావన కూడా కలుగుతోంది. ఒక కొత్త అమరావతి, ఒక కొత్త ఆంధ్రప్రదేశ్ సాకారం అవుతుంది. నేడు దాదాపు రూ.60 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశాం. ఇవి కాంక్రీట్ నిర్మాణాలు మాత్రమే కాదు... ఏపీ ఆశలకు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు వేయబోతున్నాయి. నేను వీరభద్రస్వామికి, అమరలింగేశ్వరస్వామికి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి సాష్టాంగ ప్రమాణం చేస్తూ, ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇంద్రలోకానికి రాజధాని అమరావతి... ఇప్పుడది ఆంధ్రప్రదేశ్ కు రాజధాని. స్వర్ణాంధ్ర ప్రదేశ్ కు శుభసూచకం. అమరావతి ఒక నగరం కాదు... ఒక శక్తి. ఆంధ్రప్రదేశ్ ను ఆధునిక ప్రదేశ్ గా మార్చే శక్తి... ఆంధ్రప్రదేశ్ ను అధునాతన ప్రదేశ్ గా మార్చే శక్తి. ఐటీ, ఏఐ సహా అన్ని రంగాలకు అమరావతి కేరాఫ్ అడ్రస్ గా మారుతుంది. గ్రీన్ ఎనర్జీ, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి విలసిల్లుతుంది. అమరావతిలో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుంది. టెక్నాలజీ నాతో మొదలైనట్లు చంద్రబాబు ప్రశంసించారు. కానీ నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాదులో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారులను హైదరాబాద్ పంపించి అక్కడి ఐటీ అభివృద్ధిని అధ్యయనం చేయించాను. భారీ ప్రాజెక్టులు చేపట్టాలన్నా, త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనులు పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో మరెవ్వరూ లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశాను. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అమరావతి అభివృద్ధికి కేంద్రం అన్ని రకాలుగా సహకరించింది... ఇక ముందు కూడా సహకరిస్తుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు అందిస్తుంది. ఆనాడు ఎన్టీఆర్ వికసిత ఏపీ కోసం కలలు కన్నారు... ఈనాడు మనందరం కలిసి ఎన్టీఆర్ కలలను నిజం చేయాలి. వికసిత భారత్ కు ఏపీ ఒక గ్రోత్ ఇంజిన్ లా ఎదగాలి. చంద్రబాబు గారూ, పవన్ కల్యాణ్ గారూ... ఇది మనం చేయాలి... మనమే చేయాలి. ఏపీలో కనెక్టివిటీ పరంగా కొత్త అధ్యాయం మొదలవుతోంది. నాయుడుపేట-రేణిగుంట హైవే అందుకు నిదర్శనం. తిరుపతి వెంకన్న దర్శనం కోసం వెళ్లే వారు ఎంతో త్వరగా ఈ రహదారిపై ప్రయాణించే వెసులుబాటు కలుగుతోంది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం వేల కోట్ల రూపాయల సాయం చేస్తోంది.” అని ప్రధాని మోదీ వివరించారు.

## అధికారులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సీరియస్..?

మూడవ పేజి తరువాయి



ప్రాజెక్టు వేగవంతంగా పూర్తయ్యేలా వెంటనే భూమి సేకరణ పూర్తిచేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుమారు రూ. 400 కోట్ల వ్యయంతో నిర్మితమైన అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను మే 5న కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఫ్లైఓవర్ కింద రోడ్డుపై ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశించారు. కాగా.. మరోవైపు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిలో మొదట ప్రతిబింబించేది హైదరాబాద్ అని.. అభివృద్ధి అంటే కేవలం హైటెక్ సిటీ కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఓల్డ్ సిటీ, గౌలిగూడ, అంబర్ పేట్, సనత్ నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలూ కీలకమని తెలిపారు. నిధుల కొరత లేకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ వంటి సమస్యలు బస్తీల్లో రొటీన్ అయ్యాయన్నారు. నగరంలో అవసరమైన ప్రతిచోట స్ట్రీట్ లైట్స్, రీస్టోరేషన్ తక్షణ చర్యలు అవసరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైటెక్ సిటీతో పాటు ఓల్డ్ సిటీ అభివృద్ధిపై సమాన దృష్టితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మెట్రో రైలు ప్రాజెక్టులో అఫ్జల్‌గంజ్ వరకే పరిమితమైన ఫస్ట్ ఫేజ్‌ను విస్తరించాలన్నారు. సెకండ్, థర్డ్, ఫోర్త్ ఫేజ్‌ల కోసం ప్రతిపాదనలు వెంటనే కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం పంపించాలన్నారు.

# అమరావతి పునర్ నిర్మాణానికి బటన్ నొక్కిన ప్రధాని మోదీ

మూడవ పేజి తరువాయి




2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 94 శాతం స్ట్రయిక్ రేట్‌తో చరిత్రాత్మక విజయం సాధించిందని చంద్రబాబు గుర్తుచేశారు. తాము అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వెంటిలేటర్‌పై ఉందని, ప్రధాని మోదీ అండతో దానిని తిరిగి గాడిలో పెడుతున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. గత ఐదేళ్ల వైఎస్ఆర్‌సీపీ పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తీసుకొస్తున్నామని అన్నారు. అమరావతి కేవలం ఒక నగరం కాదని, అది ఐదు కోట్ల ఆంధ్రుల సెంటిమెంట్ అని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. రాజధాని నిర్మాణం కోసం నాడు 29 వేల మంది రైతులు తమ భవిష్యత్తును త్యాగం చేసి 34 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించారని గుర్తుచేశారు. చారిత్రకంగా అమరలింగేశ్వర స్వామి, కృష్ణానది, బౌద్ధారామాలకు నిలయమైన అమరావతి అని




పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతి రైతులు చెప్పలేని కష్టనష్టాలు అనుభవించారని, వారి పోరాటం, త్యాగం మరువలేనిదని అన్నారు. అమరావతి ఉద్యమం లాంటి దాన్ని తన జీవితంలో చూడలేదని కొనియాడారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన ఏకపక్ష తీర్పుతో అమరావతికి మళ్లీ ప్రాణం పోశారని వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని పునర్ నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజని చంద్రబాబు అభివర్ణించారు. ఐదు కోట్ల మంది ప్రజలు గర్వంగా ‘ఇది మా రాజధాని’ అని చెప్పుకునేలా అమరావతిని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. విద్య, వైద్య రంగాలకు కేంద్రంగా, ప్రపంచంలోని అన్ని ప్రధాన నగరాలతో అనుసంధానమై ఉండేలా, గ్రీన్ ఎనర్జీతో కాలుష్య రహిత నగరంగా అమరావతిని అభివృద్ధి చేస్తామని వివరించారు. అమరావతిలో సుమారు 5 లక్షల మంది విద్యార్థులు చదువుకునేలా విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని స్థాపించి ఐటీ విప్లవానికి నాంది పలికామని, దానిని నాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రారంభించారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అదే స్ఫూర్తితో అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థలతో కీలక ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఏఐ (కృత్రిమ మేధ) రంగంలోనూ ఏపీ దూసుకుపోతుందని ఆశాభావం



వ్యక్తం చేశారు. మూడేళ్ల తర్వాత అమరావతి నగరం పూర్తిస్థాయిలో రూపుదిద్దుకున్నాక, మళ్లీ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ రావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. అమరావతి అభివృద్ధికి మోదీ అందిస్తున్న సహకారం చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆయన ఆశీస్సులు తమకు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. కేవలం అమరావతే కాకుండా, రాష్ట్రంలోని అన్ని 26 జిల్లాలను సమానంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ఇవాళ అమరావతికి వర్ష సూచన ఉందన్నారని, కానీ వర్షం రాకుండా దేవతలు మొత్తం ఆశీర్వదించారని చంద్రబాబు సంతోషంగా చెప్పారు. ప్రధాని మోదీ కూడా ఒక మాట అన్నారని, తన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ సభ కూడా ప్రతికూల వాతావరణం కారణంగా రద్దవలేదని, ఇవాళ అమరావతి సభ కూడా సక్సెస్ అయి తీరుతుందని చెప్పారని చంద్రబాబు వివరించారు.

## ఇటీవల కలిసినప్పుడు మోదీ చాలా సీరియస్ గా కనిపించారు

మూడవ పేజి తరువాయి

ప్రపంచవ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారని కొనియాడారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యేనాటికి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో పదో స్థానంలో ఉందని, ఇప్పుడు ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని గుర్తుచేశారు. త్వరలోనే భారత ఆర్థిక వ్యవస్థ మూడో స్థానానికి చేరుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు పేదరిక నిర్మూలనకు ప్రధాని మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి ప్రశంసించారు. దేశాభివృద్ధే లక్ష్యంగా ఆయన శ్రమిస్తున్నారని అన్నారు. ఇటీవల కులగణన చేయాలని మోదీ నిర్ణయం తీసుకున్నారని, ఇది కేంద్రం తీసుకున్న గొప్ప నిర్ణయమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతి పునఃప్రారంభంతో రాష్ట్ర అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# వంద పాకిస్థాన్ లు వచ్చినా బదులిచ్చేందుకు ఒక్క మిస్సైల్ ఉంది.. దాని పేరు...!: నారా లోకేశ్

అమరావతి: అమరావతి పనుల పునః ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రసంగించారు. ఇటీవల జమ్మూకశ్మీర్ లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు తన సంతాపం తెలియజేశారు. 100 పాకిస్థాన్ లు వచ్చినా, దీటుగా బదులిచ్చేందుకు మన వద్ద ఒక్క మిస్సైల్ ఉంది... ఆ మిస్సైల్ పేరు నమో (నరేంద్ర మోదీ) అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.

గడ్డి కూడా పీకలేరు!

“వారు భారతగడ్డపై గడ్డి మొక్క కూడా పీకలేరు. సింహం ముందు ఆటలు ఆడకూడదు... ఆడితే ఏమవుతుంది... మన నమో దెబ్బకు వరల్డ్ మ్యాప్ నుంచి పాకిస్థాన్ మిస్సింగ్ కావడం ఖాయం. ఈరోజు పాక్ ఆర్మీలో పనిచేసేవారు కొందరు రాజీనామాలు చేశారు, కొందరు సెలవు పెట్టి వెళ్లిపోయారు... నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మదిరిగిపోవడం ఖాయం. ఇవాళ యావత్ దేశం మన నమో వెంట నిలుస్తోంది. కేంద్రం ఇవాళ కులగణన చేయాలని నిర్ణయించింది. ఇది ఒక నిర్ణయం కాదు... ఇది ఒక సంచలనం. కులగణన చేయడానికి చాలామంది దశాబ్దాలుగా వెనుకాడుతుంటే, మన నమో ధైర్యంగా నిర్ణయం తీసుకున్నారు. నమోకు మన అమరావతి అంటే ఎంతో ప్రేమ. ఆయన ఢిల్లీలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, మన అమరావతి కోసం వచ్చారు. ఆయన ఏపీకి కావాల్సినవన్నీ అందిస్తున్నారు, కోరిన కోర్కెలు తీర్చుతున్నారు. మొన్ననే విశాఖపట్నం వచ్చి రైల్వే జోన్, ఎన్టీపీసీ, నక్కపల్లి డ్రగ్ పార్క్ కు నిధులు కేటాయించారు. ఏకంగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ఆదుకున్నారు. ఇప్పుడు అమరావతి వచ్చి నిధులే కాదు పనులు కూడా ప్రారంభించబోతున్నారు” అని లోకేశ్ వివరించారు.

మోదీ శంకుస్థాపన చేసిన అమరావతిని ఆపే దమ్ము ఎవరికీ లేదు: మంత్రి నారా లోకేశ్



ఏపీ రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేశారు. ఈ సందర్భంగా వెలగపూడిలో ఏర్పాటు చేసిన సభలో ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రసంగించారు.

చంద్రబాబుపై కక్షతో...!

గత ప్రభుత్వం చంద్రబాబుపై వ్యక్తిగత కక్షతోనే అమరావతిని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసిందని మంత్రి లోకేశ్ విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో ఐదేళ్లు కాలయాపన చేశారే తప్ప, రాజధానిలో ఒక్క ఇటుక కూడా వేయలేదని ఆరోపించారు. అమరావతి కోసం 1,631 రోజుల పాటు అలుపెరగని పోరాటం చేసిన రైతుల త్యాగాలను ఆయన గుర్తుచేసుకున్నారు. ఉద్యమంలో పాల్గొన్న రైతులపై అక్రమ కేసులు బనాయించారని, మహిళలపై దాడులు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మొక్కవోని దీక్షతో పోరాడిన రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. “ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెరటి మొక్క కాదు, ఇది జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని” అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

ఇప్పుడు ఆపండి చూద్దాం...!

ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో అమరావతి అభివృద్ధి పనులు తిరిగి ఊపందుకున్నాయని, ఇక రాజధాని నిర్మాణాన్ని ఎవరూ ఆపలేరని (‘అన్ స్టాపబుల్’ అని) లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ఆపే దమ్ము ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కార్ ఉందని, కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడతాయని అన్నారు.

ఇక ఉద్యోగాల జాతరే!

రాబోయే ఐదేళ్లలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడం ద్వారా 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి లోకేశ్ తెలిపారు. ఇప్పటికే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశామని గుర్తుచేశారు. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ (విశాఖపట్నం), ఆర్సెలార్ మిట్టల్ (అనకాపల్లి), బీపీసీఎల్ (రామాయపట్నం), ఎల్జీ ఎలక్ట్రానిక్స్ (తిరుపతి), రెన్యూవబుల్ ఎనర్జీ (రాయలసీమ), రిలయన్స్ సీబీజీ (ప్రకాశం), ఫార్మా, ఐటీ (ఉత్తరాంధ్ర) వంటి ప్రాజెక్టుల ద్వారా లక్షల కోట్ల పెట్టుబడులు, వేలాది ఉద్యోగాలు రానున్నాయని వివరించారు. అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ పేర్కొన్నారు.

## పాక్‌పై భారత్ ఫైనాన్షియల్ స్ట్రైక్స్..?

ఇవే జరిగితే ఇప్పటికే ఆర్థికంగా చతికిలపడిన పాక్‌కు శరాఘాతమే

అసలు ఎఫ్ఏటీఎఫ్ అంటే ఏమిటీ..?

అక్రమ మార్గాల్లో వచ్చే నగదు చీకటి కార్యకలాపాలకు, ఉగ్రవాదానికి ఊతం ఇస్తాయి. చాలా వెనకబడిన దేశాలు, అవినీతి పెరిగిపోయిన దేశాల్లో బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థలు వీటికి ఊతమిచ్చేవిధంగా ఉంటాయి. ఇటువంటి పనులను నిరోధించడానికి ఆర్థిక చర్యల కార్యదళాన్ని ఏర్పాటుచేశారు. ఇది ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగం కాదు. పారిస్ కేంద్రంగా జీ-7 దేశాలు, ఐరోపా కమిషన్ కలిసి 1989లో దీనిని ప్రారంభించాయి. ప్రపంచవ్యాప్తంగా ఉగ్ర కార్యకలాపాలకు నిధులు వెళ్లకుండా ఇవి కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టాయి. జీ7 దేశాలు సంపన్నమైనవి కావడంతో ప్రపంచంలోని మిగిలిన దేశాలు ఈ నిబంధనలు అనుసరించాల్సిన పరిస్థితి నెలకొంది. వీటి అమలు, నిర్వహణ లోపాలకు ఆయా దేశాలు బాధ్యత స్వీకరించేలా చేయడం ఆర్థిక చర్యల కార్యదళం (ఎఫ్ఏటీఎఫ్) విధి. ఇక, ఎఫ్ఏటీఎఫ్ అనుమానాస్పద దేశాల జాబితా (గ్రే లిస్టు)లో ఉండటం ఇస్లామాబాద్‌కు కొత్తేమీ కాదు. నిషేధిత జాబితా (బ్లాక్ లిస్ట్)లో ప్రవేశిస్తే పాకిస్థాన్‌కు విదేశీ పెట్టుబడులు రావడం గగనంగా మారుతుంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎమ్ఎఫ్) సంస్థ నుంచి వచ్చే రుణాలూ కష్టతరం కానున్నాయి. ఆర్థికంగా దివాలా తీసి ఐఎంఎఫ్ రుణం కోసం దేహీ అంటోంది. నిత్యావసరాలతో పాటు అన్ని వస్తువుల ధరలు పెరిగి పాక్ ప్రజలు సతమతమవుతున్నారు. ఆర్థిక అస్థిరతకు తోడు రాజకీయంగా కూడా కల్లోల పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలకు పాకిస్థాన్ నిధులు దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తూ.. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ప్రకటించిన ఏడు బిలియన్ డాలర్ల సహాయ ప్యాకేజీపై భారతదేశం ఆందోళనలను లేవనెత్తుతుందని భావిస్తున్నారు. మూడేళ్ల కాలానికి ప్యాకేజీ కోసం గత ఏడాది జులైలో ఐఎంఎఫ్-పాక్‌ల మధ్య ఒప్పందం ఖరారైంది. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనక “ది రెసిస్టెన్స్ ఫ్రంట్’ హస్తం ఉన్నట్లు భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇది పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వాటిలో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కూడా ఒకటి.

## త్వరలో ముఖ్యమంత్రి వస్తున్నారు.. చెరువు అభివృద్ధిలో పురోగతి కనిపించాలి: హైడ్రా కమిషనర్



హైదరాబాద్: హైదరాబాద్‌లోని బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతాన్ని సందర్శించనున్నారని, ఆయన పర్యటన నాటికి చెరువు అభివృద్ధి పనుల్లో గణనీయమైన పురోగతి కనిపించాలని ఆయన స్పష్టం చేశారు. కమిషనర్ రంగనాథ్ బతుకమ్మ కుంటలో జరుగుతున్న అభివృద్ధి పనులను నేడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. న్యాయస్థానం నుంచి అనుమతులు రావడంతో బతుకమ్మ కుంట అభివృద్ధికి ఉన్న ఆటంకాలు తొలగిపోయాయని, దీంతో రాష్ట్ర ప్రభుత్వం రూ. 7 కోట్ల నిధులతో చెరువు పునరుద్ధరణ పనులను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని కమిషనర్ తెలిపారు. మోకాలు లోతు మట్టి తీయగానే చెరువు ఆనవాళ్లు కనిపించాయని, ఈ కుంటను పూర్తిస్థాయి చెరువుగా మార్చడమే లక్ష్యమని అన్నారు. వచ్చే బతుకమ్మ పండుగ నాటికి చెరువును పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని, వేడుకలను ఇక్కడే ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు ఎలాంటి ఇబ్బందులు, అవాంతరాలు ఎదురవకుండా హైడ్రా అధికారులు పర్యవేక్షించాలని రంగనాథ్ ఆదేశించారు. చెరువు అభివృద్ధి పనులు ప్రారంభమైనప్పటి నుంచి స్థానిక ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని, వారి సహకారంతో పనులను మరింత వేగంగా పూర్తి చేయాలని కోరారు. వర్షపు నీరు చెరువులోకి సక్రమంగా చేరేలా, అలాగే అదనపు నీరు బయటకు వెళ్లేలా ఇన్‌లెట్, ఔట్‌లెట్లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

## ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా రైతు సోదరులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ



యాడికి మే 02 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండలంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో యాడికి మరియు పెద్దవడుగూరు మండల



రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు తాడిపత్రి శాసనసభ్యులైనా జే సి అస్మిత్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ పనిముట్ల తో పాటు, నేల ఆరోగ్య పత్రాలు, కిసాన్ డ్రోన్ మంజూరు పత్రాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుత్తి సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట రాముడు మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు, రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు, గడచిన రబి సీజన్ కు యాడికి మరియు పెద్దవడుగూరు మండలాలను కరువు మండలాలుగా గుర్తించినందున పంట నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాడిపత్రి శాసనసభ్యులు జేసి అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని నాణ్యమైన విత్తనాలు ఎరువులు పంపిణీ చేస్తామని వ్యవసాయ పనిముట్లు అవసరమైన రైతులందరికీ రాయితీపై ఇస్తామని రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని వినియోగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి యాడికి మరియు పెద్దవడుగూరు, వ్యవసాయ అధికారులు, యాడికి మండలం తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి మరియు ఎంపీడీవోలు, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు మండల టిడిపి నాయకులు వేలూరు రంగయ్య మరియు రైతులు పాల్గొన్నారు...



## ఎన్ టిఏ-నీట్ (యుజి) పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

### పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్




ఖమ్మం,(నేటి శుభోదయ): మే 4 వ తేదిన ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నిర్వహించే ఎన్ టి ఏ- నీట్ (యుజి ) - 2025 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

### ఎన్ టి ఏ-నీట్ (యుజి) పరీక్ష కేంద్రాలు

ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల, ఎన్ టిఆర్ సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం. ప్రభుత్వం హై స్కూల్, శాంతి నగర్, చర్చి కంపౌండ్, మిషన్ హాస్పిటల్ సమీపంలో, ఖమ్మం. ప్రభుత్వ హై స్కూల్, ఎన్ఎస్పి కాలనీ, ఎన్ఎస్టి రోడ్, నిర్మల్ హృదయ్ స్కూల్ సమీపంలో, ఖమ్మం. ప్రభుత్వం మహిళ డిగ్రీ కాలేజ్, రాధాకృష్ణ బ్లాక్, రైల్వే స్టేషన్, ఖమ్మం. యూనివర్శిటీ పిజి కాలేజ్ ఫర్ ఉమెన్, ఎన్టిఆర్ సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం. కేంద్రీయ విద్యాలయం, కరుణగిరి సమీపంలో, పోలేపల్లి, ఖమ్మం రూరల్.

## స్వయంకృషి సేవాసంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ చలి వేంద్రం ఏర్పాటు అభినందనీయం

### యారవ రమా శ్రీనివాసులు (కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్)




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): పామూరు పరిసర గ్రామాల నుండి ప్రజలు వివిధ పనుల నిమిత్తం పామూరు వస్తుంటారు. వేసవికాలం దృష్ట్యా వాళ్ళందరికీ ఉచిత చల్లని మజ్జిగ ఇవ్వాలని ఉద్దేశంతో స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో స్థానిక సీ ఎస్ పురం రోడ్డులో ఉచిత చల్లని మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు హాజరై మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ స్వయం కృషి సేవాసంస్థ ను స్థాపించి ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ మంచి ఉన్నతమైన ఆశయాలతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ఇలాంటి వారికి మనందరం తోడుగా ఉండి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో దూబగుంట సర్పంచ్ కందుల శ్రీనివాసులు రెడ్డి, వగ్గం పల్లి సర్పంచ్ సుబ్బయ్య, పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ హాజీ గౌస్, ఫత్తు మస్తాన్ , ఫిష్ హాజరంతుల్లా, ఖాజీ ఖాదర్ బాషా,సిపిఐ మండల కార్యదర్శి పోతుల ప్రభాకర్, వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసులు, రిటైర్డ్ ఆర్ ఐ నాగేశ్వరరావు, పవన్ కుమార్, చల్లా శివయ్య, శేషం మోషే, సంస్థ సభ్యులు సోమిశెట్టి సత్యనారాయణ, సయ్యద్ జిలాని, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు




## భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి**

**ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు కేటాయించాలి**

**నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, నీట్ ప్రవేశ పరీక్ష ల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి వర్యులు పొంగులేటి, సి.ఎస్.**




ఖమ్మం, నేటి శుభోదయ(నేటి శుభోదయ): భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, నీట్ యు.జి. ప్రవేశ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని, భవిష్యత్తులో జరిగే రాష్ట్ర వ్యాప్త రెవెన్యూ సదస్సులలో ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వేకు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్. ఎక్సెస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ క్రింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లాలలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకొనుటకు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని, ఇందిరమ్మ కమిటీల నుంచి వచ్చిన లబ్ధిదారుల జాబితాను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చెక్ లిస్ట్ రూపొందించుకొని అర్హులైన తుది జాబితాను తయారు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక లబ్ధిదారులకు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న ఇళ్లకు ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాలని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతి రోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించి గ్రౌండ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద వార్తాపత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజై%శీ%డర్ లు జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు క్రింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి దరఖాస్తుదారుల సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్. తెలిపారు. నీట్ యూ.జి. ప్రవేశ పరీక్షలపై సి.ఎస్. మాట్లాడుతూ, గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు పునఃరావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని, ఏర్పాట్లలో ఎక్కడా లోటు రాకుండా చూసుకోవాలని అన్నారు. నీట్ యు.జి. ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే సకాలంలో చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 23 రెవెన్యూ గ్రామాల నుంచి 3 వేల 224 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1264 సాదా బైనమా దరఖాస్తులు వచ్చాయని, కటాఫ్ తేది 2 జూన్ 2014 తర్వాత 700 మంది, కటాఫ్ తేది లోపు ఉన్న దరఖాస్తులు 564 ఉన్నాయని, వీటిలో 264 ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకున్నారని, క్షేత్రస్థాయి తనిఖీలలో 30 మంది మాత్రమే ఫీల్డ్ లో ఉన్నారని తెలిపారు. పొజిషన్ లో ఉండి లింక్ డాక్యుమెంట్ ఉంటే సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని రైతులకు అవగాహన కల్పించామని తెలిపారు. సాధా బైనామా దరఖాస్తులు కాకుండా వచ్చిన 1675 దరఖాస్తులలో సర్వే నెంబర్, విస్తీర్ణం తప్పు దరఖాస్తులు అధికంగా ఉన్నాయని, వీటిలో ఇప్పటి వరకు 900 దరఖాస్తుల స్క్రూటిని పూర్తయిందని అన్నారు. అసైన్డ్ భూములు సమస్యలు 94 వచ్చాయని కలెక్టర్ తెలిపారు. నేలకొండపల్లి మండలంలో 7 బృందాలతో భూ సర్వే కు ప్రణాళిక సిద్ధం చేశామని, 20 రోజుల వ్యవధిలో సర్వే చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతుల నుంచి సానుకూలంగా స్పందన వస్తుందని అన్నారు. ఈ వీడియో సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఆర్డీఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, హౌసింగ్ ఈ.ఈ. భూక్యా శ్రీనివాస్, డీపీఓ ఆశాలత, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









## కాంగ్రెస్ లో కష్టపడి పనిచేసే నాయకులకు మంచి పదవులు లభిస్తాయి

### రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి

### కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి సమావేశానికి హాజరు



ఖమ్మం, సత్తుపల్లి, (నేటి శుభోదయ): కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి కచ్చితంగా మంచి పదవులు లభిస్తాయని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శుక్రవారం సత్తుపల్లి లోని ఎంఆర్ గార్డెన్ లో నిర్వహించిన సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. సభా ప్రాంగణం వద్ద కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సభ ప్రారంభానికి ముందు పహాల్గామ్ తీవ్ర వాదుల దాడిలో మృతి చెందిన వారికి మౌనం పాటించారు. పార్టీ సంస్థాగత నిర్మాణం ఇన్ చార్జ్ నాయిని రాజేందర్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ లతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. గ్రామ, మండల స్థాయి నుంచి నాయకులు, కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో సంక్షేమ, అభివృద్ధి పాలన నడుస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీల్లో అత్యధికంగా అమలవుతున్నాయని చెప్పారు. నాయకులంతా గ్రామ గ్రామాన ప్రజల చెంతకు మన పథకాలను తీసుకెళ్లాలని కోరారు. బీఆర్ఎస్ గత పదేళ్లలో చేసింది ఏమీ లేదని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్ చార్జ్ బత్తిని శ్రీనివాస్, కో ఆర్డినేటర్ అనిల్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్ర శేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డ బొందయ్యా, బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు చైర్ పర్సన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ఖమ్మం భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, (నేటి శుభోదయ): భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం మురుగు నీటి పైప్ లైన్ భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో 249.5 కోట్లతో భూగర్భ డ్రైనేజ్ పనులను అమృత్ 2 పథకం క్రింద మంజూరు చేసుకోవడం జరిగిందని, వీటిలో 189 కోట్ల 50 లక్షల రూపాయలు భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణం, 60 కోట్ల రూపాయలు రాబోయే 10 సంవత్సరాలకు వాటి నిర్వహణకు కేటాయించడం జరిగిందని అన్నారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణంలో డ్రైనేజ్ లైన్ 8.5 కిలోమీటర్లకు గాను 1.54 కిలోమీటర్లు, 432 మ్యాన్ హెూల్స్ నిర్మాణానికి గాను 73 మ్యాన్ హెూల్స్ నిర్మాణం పూర్తి చేశారని అన్నారు. ధంసలాపురం చెరువు వద్ద 44 ఎం.ఎల్.డి సామర్థ్యంతో, పుట్టకోట చెరువు వద్ద 9.5 ఎం.ఎల్.డి సామర్థ్యంతో మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. మురుగు నీటి కాల్వల 2.5 కిలో మీటర్ల వరకు ఎటువంటి నిర్మాణాల తొలగింపు లేకుండా పూర్తి చేయవచ్చని, 1.5 కిలో మీటర్ వరకు ప్రస్తుతం పూర్తయిందని, పెండింగ్ కిలో మీటర్ నిర్మాణం అదనపు బృందాలు ఏర్పాటు చేసి పూర్తి చేయాలని అన్నారు. టౌన్ ప్లానింగ్, నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్ర స్థాయి పర్యటించి అవసరమైన పరీక్షలు పూర్తి చేసి, మురుగు నీటి కాల్వల నిర్మాణం అడ్డుగా ఉన్న అక్రమ నిర్మాణాల తొలగింపు కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పనులలో ఆశించిన స్థాయిలో పురోగతి రాకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మురుగు నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ కోసం సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనులు వేగవంతం కాకపోతే చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, డిఇ, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.





## 'దోస్త్' నోటిఫికేషన్ విడుదల




తెలంగాణ: సంగారెడ్డి మే02, (నేటీ శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్ చారి): డిగ్రీ ఫస్టియర్ లో అడ్మిషన్లకు నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్ విడుదలైంది. ఇంటర్ మార్కులు, ఎంచుకునే కోర్సుల ఆధారంగా ప్రవేశాలను కల్పిస్తారు. మే 3 నుంచి 21 వరకు ఫస్ట్ ఫేజ్ దరఖాస్తులు, 29న సీట్ల కేటాయింపు ప్రక్రియ ఉంటుంది. మే 30 నుంచి జూన్ 8 వరకు సెకండ్ ఫేజ్ దరఖాస్తులు,జూన్ 13న సీట్ల కేటాయింపు జూన్ 13 నుంచి 19 వరకు మూడో ఫేజ్,జూన్ 23న సీట్ల కేటాయింపు ఉంటుంది. వెబ్ సైట్ లో https://dost.cgg.gov.in/*చూడచ్చు

# నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ఆర్.పి.వీ. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి

## మస్జిద్ ఏ ఖుబా మస్జిద్ నూతన కమిటీ ప్రెసిడెంట్ (సదర్) గా ఎండి ఫయాజ్



ఖమ్మం,(నేటి శుభోదయ): ఖమ్మం నగరంలోని మస్జీద్ ఏ ఖుబా నూతన కమిటీని రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం పాండురంగాపురం లోని మస్జీద్ ఏ ఖుబా ఆవరణలో నూతనంగా నియమితులైన అధ్యక్షులు సదర్ ఎండి ఫయాజ్, అండ్ కమిటీ పూర్వ బాధ్యులు, నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గతంలో మస్జీద్ అభివృద్ధి కోసం పని చేసిన అధ్యక్షులందరికీ సముచిత ప్రాధాన్యతనిస్తూ వారిని కూడా శాలువాలతో సత్కరించారు. పాండురంగాపురం ప్రాంతంలోని షాదిఖానా, ఖబరస్తాన్ స్థలం ఏర్పాటు కోసం స్థానిక మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వద్దకు తీసుకువెళ్లి ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా



ముస్లిం మైనార్టీలకు చెందిన వక్ఫ్ స్థలాలను కేంద్ర ప్రభుత్వం తమ ఆధీనంలోకి తీసుకోవాలని కుట్ర చేస్తుందని ఆ కుట్రలను భగ్నం చేస్తూ వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేసే వరకు తెలంగాణ రాష్ట్రం నుంచి మొదలుకుని దేశ రాజధాని డిల్లి వ్యాప్తంగా జరగబోయే శాంతియుత ఉద్యమాలకు మీ సహకారం కావాలని, పాండురంగాపురంలో కూడా త్వరలో తమ రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ కమిటీని వేసుకోవాలని కోరారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీర్ తదితరులున్నారు. ఖమ్మం నగరంలోని రెండవ డివిజన్ పాండురంగాపురంలో గల మస్జిద్ ఎ ఖుబా నూతన కమిటీ అధ్యక్షులుగా ఎండీ ఫయాజ్ నియమి తులయ్యారు. గతంలో అధ్యక్షులుగా పని చేసిన అఫ్జల్ సాహబ్ తన సౌదీ అరేబియా విదేశీ పర్యటన ఉన్న నేపధ్యంలో పూర్తి స్తాయి బాధ్యతలను గత రంజాన్ మాసంలోనే ఎండీ ఫయాజ్ కు అధ్యక్షుల పదవిని అప్పగించిన విషయం విధితమే. శుక్రవారం మస్జిద్ ఆవరణలో నూతన కమిటీ సభ్యుల నియామకం జరిగింది. నూతన అధ్యక్షులుగా (సదర్)ఎండి ఫయాజ్, ఉపాధ్యక్షులుగా ఎండి కలీముద్దీన్, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాసిం, జాయింట్ సెక్రటరీగా ఎండి హుస్సేన్ మియా, ప్రచార కార్యదర్శిగా షేక్ జానిపాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ హాషిం షరీఫ్, కోశాధికారిగా మహమ్మద్ జాఫర్, సభ్యులుగా షేక్ అబ్దుల్ ఖదీర్,షేక్ గౌస్ ఫాషా,సయ్యద్ రిజ్వాన్, సయ్యద్ షర్ఫుద్దీన్, సయ్యద్ రిజ్వాన్ లు నియమితులయ్యారు.. శుభాకాంక్షలు తెలిపిన వారు పూర్వ సదర్ లు నజీర్, మహమ్మద్, ఫెరోజ్, పూర్వ సీనియర్లు. బీఎస్ ఎన్ ఎల్ సలీం, ఎం.ఎ. అబ్దుల్ వాహేద్, గఫూర్, రజీమ్, తదితరులున్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై జడ్పీ సీఈఓ తో సమావేశమైన పిఆర్టియు టిఎస్ ఖమ్మం జిల్లా శాఖ నేతలు



ఖమ్మం,(నేటి శుభోదయ): పి ఆర్ టి యు టి ఎస్ ఖమ్మం జిల్లా శాఖ జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు నాయకత్వంలో ఖమ్మం జెడ్పీ సీఈవో దీక్షారైనా ని శుక్రవారం కలిసి వివిధ సమస్యలపై చర్చించడం జరిగింది. జడ్పీ జిపిఎఫ్ ఖాతాల లో 2022 మార్చి నుంచి ఇంట్రెస్ట్ క్రెడిట్ కాకపోవడం, గత మూడు సంవత్సరాలుగా ఖాతాల నిర్వహణ సరిగా లేకపోవడం, ఉద్యోగ విరమణ పొందిన క్యాడర్ మారిన ఉపాధ్యాయుల యొక్క జిపిఎఫ్ ఖాతాలో నిలువల ను బదిలీ చేసేటప్పుడు దానికి వడ్డీ మొత్తం జతచేకపోవడం తో, ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ సమయంలో నష్ట పోతున్న విషయం సీఈవో దృష్టికి తీసుకొని రాగా సీఈఓ స్పందిస్తూ ఖాతా బదిలీ చేసేటప్పుడు వడ్డీ మొత్తాన్ని మాన్యువల్ గా లెక్కించి ఆ మొత్తాన్ని స్టేట్మెంట్ రూపంలో ఇతర జిల్లాల జడ్పీల కు తెలియజేయడం జరుగుతుందని అందుకు అవసరం అయిన చర్యలు తీసుకుంటామని వివరించారు. పార్ట్ ఫైనల్, లోన్ ల చెక్కులు ఏళ్ల తరబడి జమ కావడం లేదని సిఈఓ దృష్టికి తీసుకురాగా ఇది రాష్ట్ర వ్యాప్త సమస్య అని రాష్ట్ర అధికారులతో చర్చిస్తామని తెలియజేశారు. సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తానని తెలియజేసిన జడ్పి సీఈఓ కి పిఆర్ టి యు టిఎస్ జిల్లా శాఖ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టి యు టిఎస్ జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కట్ట శేఖర్ రావు, తాళ్లూరి చంద్రశేఖర రావు, రత్నకుమార్, లింగం సతీష్, డిప్యూటీ సీఈఓ నాగ పద్మజ, సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## నిత్య అన్నదానం కు ఏకగ్రీవ తీర్మానం




ఖమ్మం,(నేటి శుభోదయ): అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ జాతీయ కార్యవర్గ సమావేశం ఇటీవల కేరళరాష్ట్రం అలువ పట్టణం లోని మేఘదూత్ రివర్ రిసార్ట్ నందు జాతీయ అధ్యక్షులు కె అయ్యప్పదాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లో రెండువేల ఇరవై ఐదు - ఇరవై ఆరు సంవత్సరం నకు సంబంధించి సంస్థ చేపట్టనున్న కార్యక్రమాల పై చర్చించి ఏకగ్రీవం గా ఆమోదించి నట్లు ఎ బి ఎ పి తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ టి వి. పుల్లంరాజు తెలిపారు. ప్రతినెలా శబరిమల లో అయ్యప్ప స్వామి దేవాలయం ఓపెనింగ్ రోజు ఉదయం నుండి దేవాలయం ముసివేసే రోజు రాత్రి వరకు ప్రతి రోజు ఉదయం 7గంటల నుండి రాత్రి 11 గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించుటకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించి అందుకు కావలసిన వస్తువుల సమీకరణ కు కార్యాచరణ చేసినట్లు తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో ఎరుమెలి నుండి పంబా వెళ్లే మార్గమధ్యం లో నారాయణతోడు వద్ద నిర్మించిన అన్నదాన మందిరం పైన మొదటి అంతస్తు లో డోనార్స్ రూములు, రెండవ అంతస్థులో షుమారు 200 మంది భక్తులు సేదతీరుటకు కావలసిన పనులు పూర్తి చేయటకు సభ్యులు ఆమోధించి కావలసిన నిధుల సేకరణ కు ప్రణాళిక వేసినట్లు తెలిపారు.శబరిమల లో మండల పూజలు ప్రారంభించే నాటికి అన్నదాన మందిరం ప్రాంగణం లో 18 అడుగుల అయ్యప్ప స్వామి వారి విగ్రహం ప్రతిష్టాపన చేసుకొనుటకు శబరిమల మేల్ శాంతి సమాజం అధ్యక్షులు తిరు శ్రీ ఎజికోడె శశి నంబూత్రి, కార్యదర్శి తిరు శ్రీ రెజీకుమార్ నంబూత్రి, కోశాధికారి తిరు శ్రీ దామోదరన్ పొట్టి లతో శకుస్థాపన చేయించుటకు తీర్మానించారాని తెలిపారు.ఈ సమావేశాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు. తెలంగాణ నుండి ఎ బి ఎ పి ట్రస్ట్ శాశ్వత సభ్యులు రాచర్ల రమేష్, రాష్ట్ర కోశాధికారి పోతురాజుల రమేష్ హాజరయ్యారు.

## బిజెపిని గద్దె దించడమే నేడు కార్మిక వర్గం లక్ష్యం..

### ప్రజా కళలే ఆయుధంగా పాలకుల విధానాలు ఎండగట్టాలి..
### సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.జె.రమేష్...
### మే డే సందర్భంగా ప్రజా కళాకారుల ఆట-పాట..




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం, మే 02, (నేటి శుభోదయ ): ప్రపంచ కార్మిక దినోత్సవం"మే డే" సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ప్రజా కళాకారుల ఆట-పాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆటపాట కార్యక్రమం ప్రారంభ సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ పాలకులు అవలంబిస్తున్న ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజా కళారూపాల ద్వారా ఎండగట్టాలని అన్నారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతాంగం, సమస్త ప్రజల హక్కులపై దాడి పెరిగిందని అన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ వర్గాలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఊడిగం చేస్తోందని విమర్శించారు. సామాన్య ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తుందని అన్నారు. ఇది అన్యాయం అని ప్రశ్నించిన వారిపై దేశద్రోహం కేసులు పెట్టి జైలుకు పంపుతోందని విమర్శించారు. కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తూ దేశభక్తి ముసుగులో భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనాలు పొందుతుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖునిచేస్తూ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తుందని రాజ్యాంగాన్ని నీరుకార్చి ఆ స్థానంలో మనువాదాన్ని తెచ్చేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. సాంస్కృతిక రంగంలో వర్గ పోరాటం చేయడం ద్వారా బిజెపి దాని మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ ల మతోన్మాద చర్యలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రజా కళలే ఆయుధంగా కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని అన్నారు. ప్రజానాట్యమండలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు ఐ వి, పూర్వ ప్రజానాట్యమండలి నాయకులు దేగల మాధవరావు గడ్డం సుధాకర్ సింగు కోటేశ్వరరావు, బందెల చంటి ల సారధ్యంలో ప్రదర్శించిన కళారూపాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఆటపాట కార్యక్రమం నిర్వహణ భద్రాచలం పట్టణ నాయకులు గడ్డం స్వామి, డి సీతాలక్ష్మి, ఏజే గౌతమి లు నిర్వహణ బాధ్యత చూశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, సిఐటియు పట్టణ నాయకులు పి సంతోష్ కుమార్, అజయ్ కుమార్,ఐద్వా నాయకులు నాదెళ్ల లీలావతి, ఉస్తేలా జ్యోతి, జీవనజ్యోతి, డి కనక శ్రీ, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్ భూపేంద్ర, రవీంద్ర గిరిజన సంఘం నాయకులు కుంజా శ్రీనివాస్, కెవిపిఎస్ నాయకులు కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..



## కిశోరి వికాసం.. బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది

### గోళ్ల పద్మజ (ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్)



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): కిశోర వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని, ఉజ్వల, ఆరోగ్యకరమైన, సాధికారిత దిశగా ఆమె వేసే అడుగుకు సమిష్టి కృషితో చేయూతనిద్దామని ఐసిడిఎస్ పామూరు సెక్టార్ సూపర్వైజర్ గోళ్ల పద్మజ అన్నారు.శుక్రవారం బుక్కాపురం అంగన్వాడి కేంద్రం నందు కిశోర వికాసం శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆదేశాల మేరకు బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో కిశోర వికాసం కార్యక్రమం మే 2నుండి జూన్ 10 వరకు 11 నుంచి 18 ఏళ్ల బాలికలు చదువుపై దృష్టి పెట్టేలా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్లు వివరించారు.శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొనేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.బాలికల్లో ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, సైబర్క్రైమ్, ఆన్లైన్ వేదికలపై జాగ్రత్తగా వుండేలా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెంచడం, రక్తహీనతను నివారించడం, బాల్య వివాహాలను అడ్డుకోవడం, యోగా, శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించడం తదితరాలపై శిక్షణ ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సెక్టార్ సూపర్వైజర్ గోళ్ళ పద్మజ, అంగన్వాడీ సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు



## నీట్ (యు జి)-2025 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , మే 02, (నేటి శుభోదయ ): ఎస్పీ కార్యాలయం నీట్ (యు జి) -2025 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు.. పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుంది. జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న 1176 మంది అభ్యర్థులు. నీట్ పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు. ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం తెలిపారు. జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలయిన కొత్తగూడెం లోని సింగరేణి ఉమేన్స్ కళాశాల, పాల్వంచ లోని టి జి ఎస్ డబ్ల్యు ఆర్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్(మహిళలు) మరియు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ( కె ఎస్ ఎం ) వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించ బోయే అధికారుల తో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు పలు సూచనలు అందించారు. అభ్యర్థులంతా అడ్మిట్ కార్డు నందు సూచించబడిన నియమ నిబంధనలను తప్పని సరిగా పాటించాలి . పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడును. పరీక్ష సమయం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగును. పరీక్షా కేంద్రానికి హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను గానీ, ఆభరణాలను గానీ, షూస్, సాక్స్, బెల్ట్ లు (ఉదా: చెవి దిద్దులు, క్లిప్పులు, రింగులు, మెట్టెలు, చైన్లు మరియు ఇతర ఆభరణాలు మరియు తాళ్ళు, తాయేత్తులు) బ్యాగులు లాంటివి అనుమతించ బడవు. ఇలాంటివి ఏమీ లేకుండా అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించడం జరుగుతుంది. పరీక్ష కేంద్రం ప్రవేశద్వారం వద్ద పురుషులను, స్త్రీలను వేరు వేరుగా క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో పాటు, గుర్తింపు కార్డు మరియు రెండు పాస్పోర్ట్ ఫోటోలు, ఒక పోస్ట్ కార్డు సైజు ఫోటోను తమ వెంట తప్పని సరిగా తీసుకొని రావలెను.పరీక్షా కేంద్రాలు పూర్తిగా సీసీ కెమెరాల నిఘాలో ఉంటాయి. పరీక్షా కేంద్రాల నుండి 200 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదు. పరీక్ష రోజున పరీక్షా కేంద్రాలకి దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లు, కంప్యూటర్ సెంటర్లు మూసివేయ బడును. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ప్రతి ఒక్కరిని ముందుగానే బయోమెట్రిక్ ద్వారా చెక్ చేసి, పరీక్ష రాసే సమయంలో వీడియోగ్రఫీ చేయబడును. పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులకు మంచినీటి సౌకర్యం మరియు అత్యవసర వైద్య సేవలకు గాను ఏర్పాటు చేయడం జరుగుతుంది. జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న అభ్యర్థుల కొరకు కొత్తగూడెం బస్టాండు, రైల్వే స్టేషన్ మరియు ప్రధాన కూడళ్లలో, బస్సులు ఆగు స్థలాలలో పరీక్షా కేంద్రాలకు చేరుకొనుటకై "క్యూ ఆర్" కోడ్ ను అంటించడం జరుగుతుంది. అభ్యర్థులు పరీక్ష రాయడాని కి ఎలాంటి పెన్నులు, పెన్సిల్స్ తీసుకురావద్దు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులు ప్రతి ఒక్కరికి బ్లాక్ బాల్ పెన్ ఇస్తారు. పరీక్షకు హాజరయ్య అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లకు సంబంధించిన ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను కూడా పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడవు.




## ప్రధాని మోడీ సభకు తరలి వెళుతున్న పెదపారుపూడి మండల ప్రజలు




గుడివాడ, మే 2 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): ప్రజా రాజధాని అమరావతి పునః ప్రారంభం కార్యక్రమం శుక్రవారం జరుగుతున్న నేపథ్యంలో పెదపారు పూడి మండలం నుండి అత్యంత ఉత్సాహంతో ప్రజలు తరలి వెళ్లారని పెదపారుపూడి ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి వంగా శ్రీనివాస్ పేర్కొన్నారు. వెంట్ర ప్రగడ బస్ స్టాండ్ నుండి అమరావతి కి వెళ్లే 10 బస్సులకు ఆయనపచ్చ జెండా ఊపి బయలుదేర దీశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అధినేత, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగే ఈ అమరావతి పునః ప్రారంభం కార్యక్రమానికి దేశ ప్రధాని గౌరవ శ్రీ నరేంద్ర దామోదర్ దాస్ మోదీ ముఖ్య అతిధిగా హాజరు అవుతున్న సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలానికి కేటాయించిన 10 బస్సులను అల్పాహారం, మంచినీళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, లంచ్ బాక్స్ లతో సహా అందించి ప్రజల్ని పంపించడం జరిగిందని అన్నారు. ఒక్కో బస్ లో ఇద్దరు ఇంచార్జ్ లను, ఎం ఎస్ కె మరియు ఏ. ఎన్. ఎం లను నియమించి పంపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో మండలం లోని వివిధ గ్రామాల నాయకులు, వెలుగు ఏపీఎం మహంకాళి రావు, రంగారావు, మండలం లోని పంచాయతీ కార్యదర్సులు, వెలుగు, వైద్య ఆరోగ్య శాఖ, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలోనే ప్రధమ మఠంగా ఉన్న బ్రహ్మంగారి మఠంలో మొదలైన 75వ వార్షిక ఆరాధన ఉత్సవాలు



మెదక్ జిల్లా/రేగోడ్, మే02, (నేటీ శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్ చారి): శుక్రవారం నాడు బ్రహ్మంగారిమఠంలో జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా ఊరేగింపు విగ్రహాలు తెలంగాణ రాష్ట్రంలోనే ప్రథమ స్థానం బ్రహ్మంగారి మఠం .శరభాంక లింగమయ్య గార్ల మఠం పునర్నిర్మాణంలో భాగంగా శిఖర ప్రతిష్టాపన మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన, శరభక లింగమయ్య, సుబ్రహ్మణ్యస్వామి, కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్టాపన లో భాగంగా శుక్రవారం నాడు ఉదయం 5 గంటల కు వేద పారాయణం వీరబ్రహ్మేంద్రస్వామి సుప్రభాతం ఆరు గంటలకు గణపతి పూజ నిర్వచనం ఏడు గంటలకు జల దివాస బింబము తాత్కాలిక ఉద్వాసన పంచామృత స్నాపనం కుంకుమ హరిద్ర శ్రీగంధ జల వివాస స్నాపనము 9 గంటలకు లక్ష్మీ గణపతి స్వర్ణతో భద్ర మండలం నవ గ్రహ చతుర్ సప్త దేవతల యోగిని దేవతల క్షేత్ర పాలక వాస్తు మండప దేవతల వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందంబ మహా సామి హెూమం ఉదయం 11 గంటలకు మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వితరణ సాయంత్రం నాలుగు గంటలకు ప్రతిష్ట విగ్రహముల గ్రామోత్సవం సాయంత్రం ఐదు గంటలకు ధాన్య పుష్ప శయ్యదివాసం అష్ట దిగ్బంధన కుష్మాండ బలి హరణ మహా మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాద విస్తరణ. ఉంటుందని ఆలయ పూజారి శివకుమార్ తెలిపారు.

## ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నాయకత్వంలో ప్రధాని మోడీ పర్యటనకు భారీగా తరలిన కూటమి శ్రేణులు, ప్రజలు

### ప్రజలతో కలిసి బస్సులోనే.... ప్రధాని సభాస్థలకి బయలుదేరిన ఎమ్మెల్యే రాము



గుడివాడ, మే 2 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించనున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు గుడివాడ నియోజకవర్గం నుండి పదివేల మంది కూటమి శ్రేణులు, ప్రజలు పాల్గొంటున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బస్సుల ర్యాలీలను కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ప్రధాని మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడం శుభసూచకమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు.ఇంత గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం రావడం సంతోషకరమన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతి అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. సభలో పాల్గొని ప్రజలందరూ సురక్షితంగా ఇంటికి చేరేలా అన్ని ఏర్పాట్లు చేశామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము తెలియచేశారు. అనంతరం ప్రజలు కూటమి నాయకులతో కలిసి బస్సులోనే ప్రధాని మోడీ బహిరంగ సభకు ఎమ్మెల్యే రాము బయలుదేరి వెళ్లారు. మార్గమధ్యలో పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే రాము బస్సులోనే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్,గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చాట్రగడ్డ రవి,చేకూరు జగన్మోహన్రావు, కొడాలి రాజా తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ప్రజావాణి



సంగారెడ్డి, మే02, (నేటీ శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్ చారి)రేపు దివ్యాంగుల ప్రజావాణి కార్యక్రమాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 వరకు దివ్యాంగుల నుంచి అధికారులు వినతి పత్రాలు స్వీకరిస్తారని చెప్పారు. దివ్యాంగులు అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత షేక్ అబ్దుల్ రషీద్




ఖమ్మం,(**నేటి శుభోదయ**): మధ్య భారత దేశంలో ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న నరమేధాన్ని వెంటనే నిలుపుదల చేయాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్ రషీద్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని అఖిలపక్ష పార్టీలు, పౌర సమాజం, ప్రజాస్వామిక హక్కుల సంఘాల నేతల ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్ వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మానవ హారం, నిరసన చేపట్టారు. బీజేపీ ప్రభుత్వం అమాయక ఆదివాసీ గిరిజనులను అంతం చేయడానికి ప్రయత్నం చేస్తుందని ఖండించారు. కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ సారధ్యంలో ఈ దేశ ప్రజలు అందరూ కలిసికట్టుగా ఉండాలని, జోడో యాత్ర కు శ్రీకారం చుట్టారనీ ఆయన గుర్తు చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని డిమాండ్ చెయడం జరిగిందని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం రాహుల్ గాంధీ ఆశయాలను సాధించాలన్న కృతనిశ్చయంతో, రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా కులగణన చేపట్టి క్యాబినెట్ ఆమోదం తెలిపి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందని అన్నారు. కేంద్ర క్యాబినెట్ జన గణనతో పాటు కులగణన కూడా చేయాలని ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఈ ఘనత ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీజీ కే చెందుతుందని ఆయన అన్నారు. జరిగినది ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయం అని ఆయన గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ దేశ ప్రతి పౌరుడి కోసం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అల్ సాద్, జాకీర్, జాని, డాక్టర్ కరీం, ఫజల్, మొహమ్మద్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధుల మంజూరు

## - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల,(**నేటి శుభోదయ**): నంద్యాల జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి శుక్రవారం అమరావతిలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రూ.967 కోట్లతో నంద్యాల - యర్రగుంట్ల మధ్య రైల్వే లైన్ ఏర్పాటు, రూ.2.25 కోట్లతో కొనసాగుతున్న 3 పార్కుల అభివృద్ధి పనులు, రూ.39.89 కోట్లతో నంద్యాల - డోన్ మధ్య రోడ్డు ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు, అమృత్ పథకం కింద 5047 కుళాయి కనెక్షన్లు జిల్లాలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, నంద్యాల జిల్లా అభివృద్ధికి నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐ టీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు చెప్పారు.

# ధాన్యం కొనుగోలు చేయాలని కైకరంలో రైతులు ధర్నా

## రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేయాలి

## ధాన్యం టార్గెట్స్ పెంచాలి, గోనె సంచులు ఇవ్వాలి



ఉంగుటూరు( కైకరం ),(**నేటి శుభోదయ**): ధాన్యం కొనుగోలు టార్గెట్స్ పెంచాలి రైతులకు గోనె సంచులు ఇవ్వాలి అంటూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉంగుటూరు మండలం కైకరం వంతెన వద్ద రైతులు,కౌలు రైతులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ధాన్యం కొనుగోలు చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి ధాన్యం కొనుగోలు టార్గెట్స్ పేరుతో అన్నదాతలను ఇబ్బందులు గురి చేయడం తగదని అన్నారు. టార్గెట్స్ పూర్తయ్యాయని రైతులకు గోనె సంచులు ఇవ్వడం లేదని, రవాణా సౌకర్యం కల్పించడం లేదని చెప్పారు. కోసిన ధాన్యం ఆరుదలకు రావడంతో ఏమి చేయాలో అర్థం కాక కౌలు రైతులు దిక్కు తోచని స్థితిలో అల్లాడుతున్నారని చెప్పారు. ధాన్యం కొనుగోలు లక్ష్యం కుదించడం వలన చివరి దశలో రైతులు ఇబ్బంది పడాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మిగిలిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలసూత్రం కన్నారావు, నక్కా వెంకట్రావు, కె. రామారావు, ఎం. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

## సత్తుపల్లి నియోజకవర్గంలో ముమ్మర పర్యటన



ఖమ్మం, సత్తుపల్లి,(**నేటి శుభోదయ**): సత్తుపల్లి నియోజకవర్గంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం పర్యటించారు. తొలుత పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలో రూ. 9లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయితో కలిసి శంకుస్థాపన చేశారు. పనులను నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఆ తర్వాత సత్తుపల్లి లోని జేవీఆర్ డిగ్రీ కళాశాలను సందర్శించారు. అక్కడ రూ. 37 లక్షలతో నిర్మించనున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.



### రూ. 95 లక్షల రూసా ఫండ్ పత్రం అందజేత

సత్తుపల్లి లోని జేవీఆర్ కళాశాల అభివృద్ధి కోసం మంజూరైన రూసా ఫండ్ నిధులు రూ. 95 లక్షల మంజూరు పత్రాన్ని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. గోపి, అధ్యాపక బృందానికి అందజేశారు. ఒక ప్రణాళిక ప్రకారం ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆ తర్వాత ఎన్ సీసీ విద్యార్థులతో ఎంపీ మాట్లాడి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్టా దయానంద్, మండలాల బాధ్యులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎల్ వోసీ చెక్కు అందజేసిన

# ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం,(**నేటి శుభోదయ**): నగరంలోని జహీరాపూర్ కు చెందిన దార్ల శంకర్ కు హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో శస్త్ర చికిత్స నిర్వహించేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ వోసీ చెక్కు మంజూరైంది. ఈ మేరకు రూ. 75 వేల చెక్కును శుక్రవారం తన నివాసం వద్ద లబ్ధిదారుకు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సూరంపల్లి రామారావు, కొప్పుల చంద్రశేఖర్, సేవాదళ్ బాధ్యులు షేక్ జానీ, పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అసాధ్యాలను సుసాధ్యం చేయడం మోడీకే సాధ్యం

## కుల గణన ఒక బృహత్తర కార్యక్రమం ఓబీసీలకు మేలు చేసేందుకే ఈ ప్రక్రియ

## బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

## కులగణను హర్షిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బైక్ర్యాలీ




ఖమ్మం,(**నేటి శుభోదయ**): అసాధ్యాలను సుసాధ్యం చేయడం కేవలం ప్రధాని నరేంద్ర మోడీకే సాధ్యమని, ఇప్పటికే అయోధ్య, కాశ్మీర్, మహిళా బిల్లు, 370 యాక్ట్ తదితర విషయాల్లో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న మోడీ ఇప్పుడు కుల గణనకు శ్రీకారం చుట్టబోతున్నారని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. జనగణనలో భాగంగా కుల గణనను కూడా నిర్వహించాలని కేంద్ర కేబినేట్ నిర్ణయించిన సందర్భంగా కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతూ ఖమ్మం నగరంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. తొలుత గాంధీచౌక్లోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద నుండి ప్రారంభమైన బైక్ర్యాలీ గాంధీచౌక్, వెంకటగిరి బ్రిడ్జి, చర్చికాంపౌండ్, బోనకల్ క్రాస్రోడ్డు, జమ్మిబండ, జడ్పీసెంటర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, కృషి భవన్ చౌరస్తా, గట్టయ్య సెంటర్ మీదుగా బిజెపి జిల్లా కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా గట్టయ్య సెంటర్లో బిజెపి ఖమ్మం టూటౌన్ మండల అధ్యక్షులు దనియాకుల వెంకట నారాయణ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీచౌక్లో కోటేశ్వరరావు మాట్లాడుతూ ఓబీసీలకు సామాజిక న్యాయం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కుల గణనకు శ్రీకారం చుడుతుంటే రాహుల్ గాంధీ ఏదో ఉద్ధరించినట్లు కాంగ్రెస్ నేతలు సంబురాలు చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. త్వరలో జరగబోయే బీహార్ ఎన్నికల కోసం బీజేపీ కులగణన చేపడుతుందని మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు బీహార్లో ఎప్పుడో కులగణన జరిగిన విషయాన్ని గ్రహించాలని చురకలంటించారు. 1934లో బ్రిటిష్ పాలనలో కుల గణన జరిగిందే తప్ప ఇప్పటి వరకూ పలుమార్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ మాత్రం ఏనాడూ ఆవర్గానికి సామాజిక న్యాయం ఊసే ఎత్తలేదని, ఇప్పుడు మాత్రం తామే ఉద్ధరిస్తున్నామంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. కేవలం ముస్లిం ఓట్లను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ఇంతకాలం కులగణన ఊసు ఎత్తలేదని విమర్శించారు. అనంతరం ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ నాయకత్వం వర్ధిల్లాలి.. కులగణనకు శ్రీకారం చుట్టిన మోడీకి ధన్యవాదాలు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, ఇవి.రమేష్, ఖమ్మం అసెంబ్లీ ఇన్చార్జ్ అల్లిక అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి కుమార్, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటీవ్ సభ్యులు జ్వాలా నర్సింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, అధికార ప్రతినిధి వీరవెల్లి రాజేష్, పమ్మి అనిత, టేకుమల్ల వీరూగౌడ్, రవిరాథోడ్, ఆర్విఎస్.యాదవ్, రుద్రగాని మాదవ్ వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్యనేతలు తదితరులు పాల్గొన్నారు.



# విపత్తు నష్ట నివారణకు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక చేయాలి

## ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలి

## విపత్తు నిర్వహణపై పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం,(**నేటి శుభోదయ**): విపత్తుతో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి, విపత్తు నిర్వహణపై రెవెన్యూ, ఇర్రిగేషన్, పంచాయతీ రాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు సన్నద్ధతపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు హెడ్ క్వార్టర్స్ లో ఉంటూ, సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల,మునిసిపాలిటీ స్థాయిలో వారి, వారి పరిధిలో ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉన్న వారిని ముందురోజు సురక్షిత ప్రాంతానికి చేర్చాలని, ఇందుకు ప్రతి గ్రామంలో ఒక భవనాన్ని గుర్తించి సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి మురికికాల్వను ప్రారంభం నుండి తుది వరకు పరిశీలించి, పడ్డ వర్షం బయటకు వెళ్తుందా చూడాలని, ప్రతి మురికికాల్వకు డిసిల్టింగ్ చేసి, ఎక్కడా నీరు ఆగకుండా వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆపద మిత్ర క్రింద యువతి, యువకులను గుర్తించి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 139, పట్టణ ప్రాంతాల్లో 161 మంది యువతను ఆపద మిత్ర క్రింద ఎంపిక చేసి 10 రోజుల క్లాస్ రూమ్ శిక్షణ, క్షేత్ర శిక్షణ ఇచ్చి, వైద్య పరీక్షలు చేపట్టి వారికి ఫిట్ నెస్ పరీక్షలు చేసి, జీవిత భీమ చేయించినట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండిఅధికారులు, ఆపదమిత్ర, ఫిషర్ మెన్, ఈతగాళ్లతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటుచేసి సమాచారం అందిపుచ్చుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామం/వార్డు లో పోర్టబుల్ మైక్ సెట్ సిద్ధం చేసుకోవాలని, విపత్తు సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడానికి వినియోగించేలా ఉంచాలని అన్నారు. ఇది వరకే మైక్ సెట్ ఉన్నచోట, వాటి పనితీరు చూసి, బ్యాటరీ, ప్రత్యామ్నాయ పవర్ సప్లయ్ కి చర్యలు చేపట్టి, ఉపయోగానికి సిద్ధం చేయాలన్నారు. పారిశుద్ధ్య వాహనాల లో సైతం రికార్డు సమాచారం ప్రచారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామం/వార్డ్ వారీగా ప్రభావిత ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలింపుకు పునరావాస కేంద్రాల గుర్తింపు చేసి, కావాల్సిన దుప్పట్లు, తదితర సామాగ్రి సిద్ధం చేయాలన్నారు. ప్రతివారం ఆయా సామాగ్రి పరిస్థితిని తనిఖీ చేయాలని, పాడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యమైన డాక్యుమెంట్లు, విలువైన సామాగ్రిని 15 జూన్ నుండే ప్యాకింగ్ చేసుకొని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే తరలింపుకు సిద్ధంగా ఉంచుకునేలాప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదకర మేజర్ రోడ్లను ముందస్తుగా ఆర్టీసీ బస్సులతో బ్లాక్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పర్యాటకులను ప్రమాదకర ప్రదేశాల్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామం, మండల వారీగా అనుభవజ్ఞులైన ఫిషర్ మెన్, గజ ఈతగాళ్ల జాబితా ఇవ్వాలని, వీరికి గల పడవలు, తెప్పల వివరాలు పొందుపర్చాలని కలెక్టర్ అన్నారు. విపత్తులను ఎదుర్కోవడానికి జూన్ 15 నుండి సెప్టెంబర్ 15 వరకు వీరిని తహశీల్దార్ల ఆధీనంలో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ దళాలను కలెక్టరేట్ వద్ద సిద్ధంగా ఉంచాలన్నారు. టూరిజం, ఫిషర్ మెన్ ల వద్ద గల పడవలకు తనిఖీలు చేసి, ఇంధనంతో అన్ని రకాలుగా సిద్ధపర్చాలనీ అన్నారు. విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండి ముంపు ప్రాంతాల్లో ఉన్న మేజర్ టవర్ లకు ఏమైనా ఇబ్బందులు కలిగే సూచనలు ఉన్నచోట ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రాల్లో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని, ఇందుకై సమర్థ సూపరింటెండెంట్ ని బాధ్యునిగా చేసి, కావాల్సిన అధికారులను నియమించాలన్నారు. మండల కేంద్రాల్లో ల్యాండ్ లైన్ ఫోన్లను క్రియాశీలం చేసి, కంట్రోల్ రూం ల ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, గత అనుభవం దృష్ట్యా ఏం జరిగింది, ఏం చేసాం, ఏం చేయాలనే ఆలోచన చేయాలన్నారు. ప్రతి శాఖ నుండి విపత్తు నిర్వహణకు ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. స్థానిక అధికారులు, నాయకులకు అవగాహన కల్పించి, అత్యవసర సమయాల్లో ప్రజలకు చేసే సేవల్లో అంతరాయం కలగకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి, ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ శాఖ నుండి విపత్తు ఎదుర్కోవడానికి టీములను సిద్ధం చేసి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. పోయిన సంవత్సరం ఊహించకుండా వరదలు వచ్చాయని, ఈసారి ముందస్తుగా పటిష్ట కార్యాచరణతో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పోలీసు కమీషనర్ అన్నారు. సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, డిఆర్ఎఫ్ టీములను డివిజన్ల వారిగా విభజించి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. నాలా/డ్రైయిన్ల క్లియర్ కు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గత వరదల నుండి ఎంతో నేర్చుకున్నట్లు, నష్టం జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్ట నున్నట్లు తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ, ప్రభుత్వ భవనాలను గుర్తించి, ప్రత్యామ్నాయ భవనాల్లోకి ముందస్తుగా మార్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో కంప్యూటర్లు, విలువైన సామాగ్రి, రికార్డు పాడవకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని అన్నారు. విలువైన అసెట్స్ ను గుర్తించి అవగాహన కల్పించి, వాహనాలకు లాగా భీమా చేయించడానికి చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట ఇన్సూరెన్స్ శిబిరాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నీటి వనరుల తనిఖీలు చేపట్టి, వాటి కాల్వలు, కట్టల పటిష్టతను చూడాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.














# చిరు వ్యాపారులకు గోడుగులు పంపిణీ



యాడికి మే 02 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) : మండల కేంద్రంలోని మెయిన్ బజార్ లో చిరు వ్యాపారాలు చేసే వారికి శుక్రవారం ఉదయం గోడుగులు పంపిణీ చేయడం జరిగింది.యాడికి గ్రామానికి చెందిన రైల్వే ఇంజనీరు శశిధర్ మనవడు అకిరా 2వ పుట్టినరోజు సందర్భంగా 22 గొడుగులు పంపిణీ చేయడం జరిగింది.వేసవికాలం కావడంతో చిరు వ్యాపారస్తులు ఎండనక వాననక కష్టపడుతున్న వారికి కాస్త నీడ కొరకు శశిధర్ కోరిక మేరకు ఈ కార్యక్రమం చేయడం జరిగింది.అకీరా కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వారు నిండు మనసుతో ఆశీర్వాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో జోన్నల వెంకటేష్, సురేష్, అరుణ్ బాబు, జివిస్టి రవి,మధు రెడ్డి, రంగనాయకులు, రామంజి తదితరులు పాల్గొన్నారు..





# కిశోర వికాసం... వేసవి శిక్షణ పై అవగాహన కల్పించిన

## ఐసిడిఎస్ సూపర్వైజర్ తేజస్వి, సిహెచ్ఓ రాజశేఖర్



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): మండల కేంద్రం లోని శ్రీ శక్తి భవన్ లో అంగన్వాడీలు, ఆశాలు, వివో ఏలు, మహిళా పోలీసులు, ఏఎన్ఎం లకు మే 2 నుంచి జూన్ 10 వరకు జరుగు కిశోర వికాసం- వేసవి శిక్షణ కార్యక్రమం పై ఐసిడిఎస్ సూపర్వైజర్ తేజస్వి, సిహెచ్ఓ రాజశేఖర్ లు అవగాహన కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమం పై అన్ని శాఖల అధికారులు పాల్గొని బాల్య వివాహాలపై, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, బాల్య వివాహాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. వరికుంటపాడు ప్రభుత్వ వైద్యశాల సిహెచ్ఓ రాజశేఖర్ మాట్లాడుతూ కౌమార బాలికలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత గురించి బాలికలకు ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, ఆశాలు, ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు



# సంగారెడ్డి 4వ తేదీన 144 సెక్షన్



సంగారెడ్డి, మే02, (నేటీ శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్ చారి): నీట్ పరీక్ష సందర్భంగా జిల్లాలోని పరీక్షా కేంద్రాల వద్ద ఈనెల 4వ తేదీన 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్పీ పరితోష్ పంకజ్ శుక్రవారం లో తెలిపారు. నీట్ పరీక్ష కంది మండలంలోని ఐఐటి, ఓడీఎఫ్ లోని కేంద్రీయ విద్యాలయం, సంగారెడ్డిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, చౌటకూర్ మండలం సుల్తాన్పూర్ పరిధిలోని జేఎన్టీయూలో మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరుగుతుందని చెప్పారు.

## జొన్నపాడు మలుపు వద్ద రోడ్డు ప్రమాదం దంపతులు మృతి



గుడివాడ మే 2 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ) పెదపారుపూడి మండలం తమ్మలంపాడు వద్ద(జొన్నపాడుపాడు మలుపు వద్ద) రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతిచెందారు. ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. భార్యాభర్తలు మృతి చెందారు. పెదపారుపూడి పోలీసులు కారు నడిపిన వారిని అదుపులోకి తీసుకున్నారు. మృతులు గుడ్లవల్లేరు మండలం చిన్నగోన్నూరు గ్రామానికి చెందిన కోటప్రోలు రామఅంజయ్య సీతామహాలక్ష్మిలుగా గుర్తించారు. దినకర్మ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఘటన స్థలంలోని దంపతులు ఇరువురు మృతి చెందారు. కారు వేగంగా వచ్చి ఢీకొనడంతోనే ప్రమాదం జరిగినట్లు పోలీసులకు ప్రాథమికంగా గుర్తించారు. వాహనదారులను అదుపులోకి తీసుకున్న పెదపారుపూడి పోలీసులు, దర్యాప్తు చేపట్టారు.



# జానకిపురంలో మా ఇంటి మణి ద్వీపం




రాథోడ్ నేటి శుభోదయ బోనకల్, మే 02 :- మా ఇంటి మణిదీపం కార్యక్రమం మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో నిర్వహించారు. గ్రామంలోని గండేపల్లి అనూష, గోపాల్ రావు దంపతులకు ఇటీవల ఆడపిల్ల జన్మించింది. దంపతుల ఇంటికి వచ్చిన తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ,మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, సిడిపిఓ బాల త్రిపుర సుందరి,మండల హెల్త్ సూపర్వైజర్లు శోభారాణి, ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు సుజాత, రమాదేవి ఆడపిల్ల పుట్టుక వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, కుటుంబ సభ్యులు ఇంటిని అందంగా అలంకరించారు. ఆడపిల్లను పుట్టనిద్దాం ఆడపిల్లను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి అధికారులకు స్వాగతం పలికారు. అనంతరం అనూష, గోపాల్ రావు దంపతులను ఘనంగా సత్కరించారు. చిన్నారి అనన్యకి ఆశీర్వాదనం అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అందజేసిన ప్రశంసా పత్రాన్ని అనూష దంపతులకు అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆడపిల్లల పుట్టిన ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ ,శాలువాలతో సత్కరించాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు .సమాజానికి ఆడపిల్ల ఆవశ్యకత ఎలాంటిదో వివరించారు. ఆడపిల్లలను రక్షించుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు .తద్వారా నేడు సమాజంలో అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా మహిళలు రాణిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఆలోచన పట్ల గ్రామ ప్రజలు హర్షతి రేఖలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు సుజాత ,రమాదేవి గిర్దావర్ మైథిలి, హెల్త్ సూపర్వైజర్ స్వర్ణలత ,అంగన్వాడి టీచర్లు షేక్ చాంద్ తార, విజయలక్ష్మి, ఏఎన్ఎం జయమ్మ ,సాయి లక్ష్మి, ఆశా కార్యకర్త అరుణ , గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



యాడికి మే 02 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) : మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ మైల ఓంకారమ్మ ,, సాంబశివుడు ఆధ్వర్యంలో షబానా ఐ కేర్ తాడిపత్రి వారు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు... ఈ కార్యక్రమానికి గ్రామస్థాయిలో దాదాపు 50 మంది కంటి పరీక్షలకు హాజరు కాగా నేత్ర వైద్యులు డాక్టర్ జగదీష్ రోగులను పరీక్షించి 20 మందికి కంటి ఆపరేషన్ చేయాలని నిర్ధారించారు.. ఈ 20 మందిని కర్నూలులోని శాంతిరాం ఆసుపత్రి కి తరలించి అక్కడే ఉచిత కంటి ఆపరేషన్ అనంతరం మందులు మరియు కంటి అద్దములు పంపిణీ చేయనున్నట్లు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓంకారమ్మ,, సాంబశివుడు గ్రామస్తులు ముల్లా రసూల్, షామీర్, చిట్టెం రెడ్డి రంగారెడ్డి, పెద్ద పుల్లారెడ్డి, పెద్ద కుళ్ళాయి రెడ్డి చిన్న పుల్లారెడ్డి. ఇబ్రహీం .తదితరులు పాల్గొన్నారు....



## తెలంగాణ ఉద్యమకారుడు ముత్తంగి లక్ష్మయ్య జన్మదిన వేడుకలు



మణికొండ ప్రతినిధి.మే2(నేటి శుభోదయ): భారత రాష్ట్ర సమితి మణికొండ సీనియర్ నాయకుడు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు తొలి మలి దశలలో పాల్గొన్న ఉద్యమకారుడు పార్టీ సీనియర్ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య జన్మదిన వేడుకలు పుప్పాలగూడ సెక్రటేరియట్ కాలనీలో గల నల్లపోచమ్మ దేవాలయంలో బిఆర్ ఎస్ పార్టీ నేతల నడుమ ఘనంగా జరిపించారు. మేరకు మణికొండ మున్సిపాలిటీ పరిధిలో గల బి ఆర్ఎస్ పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై ముత్తంగి లక్ష్మయ్యను ఘనంగా సత్కరించారు. పూల గుచ్చాలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్యకు జన్మదిన శుభాకాంక్షలు పోటాపోటిగా తెలియజేశారు సందర్భముగా స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# ఎస్ నారాయణ కు ఏన్కూరు ఎంపీడీవో గా మరో అదనపు బాధ్యత



ఏన్కూర్,(నేటి శుభోదయ): ఏన్కూర్ మండల పంచాయతీ అధికారి గా, కల్లూరు డివిజనల్ పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం జడ్. పి. పి సీఈవో జీ.వీ . ఎస్ నారాయణ కు ఏన్కూర్ మండలం ఎంపీడీవో గా మరో అదనపు బాధ్యతను అప్పగించింది. దీంతో శుక్రవారం ఏన్కూర్ ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు తీసుకున్నారు. దీంతో అధికారులు , వివిధ గ్రామ పంచాయతీ సెక్రెటరీ లు,నాయకులు, పత్రిక విలేకరులు, పలువురు అభినందించారు.



# టీం వర్క్ తోనే అభివృద్ధి సాధ్యం

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

## సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్వహణకు పక్కా ప్రణాళిక

## 20 ఎకరాలలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి కృషి

## ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో చేపట్టిన సింథటిక్ రన్నింగ్ ట్రాక్, టేబుల్ టెన్నిస్ హాల్, ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఐటీ హబ్ వరకు ఫుట్ పాత్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల




ఖమ్మం, (నేటి శుభోదయ): ఒక సంస్థ, వ్యవస్థ అభివృద్ధిలో నడవాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, ఒక్కరి వల్ల ఏదీ సాధ్యం కాదని, టీం వర్క్ తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం నగరంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియంలో 8 కోట్ల 50 లక్షలతో చేపట్టిన సింథటిక్ రన్నింగ్ ట్రాక్, 50 లక్షలతో చేపట్టిన టేబుల్ టెన్నిస్ షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సింథటిక్ రన్నింగ్ ట్రాక్



తెలంగాణ రాష్ట్రంలో 5 చోట్ల మాత్రమే అందుబాటులో ఉందని, ఖమ్మం నగరంలో 6వ సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మించుకుంటున్నామని, ఈ సౌకర్యం కల్పించడం వల్ల భవిష్యత్తులో ఖమ్మం నుంచి మంచి క్రీడాకారులు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, రన్నింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు నిర్వహణకు కూడా పక్కా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. మన పిల్లలకు మంచి శిక్షణ అందించే విధంగా కోచ్ లను ఎంపిక చేయాలని అన్నారు. క్రికెట్ క్రీడాకారులకు స్టేడియం ఏర్పాటు చేసేందుకు 20 ఎకరాల భూమి గుర్తించాలని మంత్రి ఆర్డీఓకు సూచించారు. వైద్య కళాశాల, సమీకృత గురుకులంతో పాటు ఖమ్మంకు అందుబాటులో ఉండేలా పెద్ద స్టేడియం ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుని వెళ్లి మంజూరు చేయిస్తానని అన్నారు. ఒక సంస్థ, వ్యవస్థ నడవాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని, ఒక్కరి వల్ల ఏదీ సాధ్యం కాదని, క్రీడల వల్ల మనం టీం వర్క్ నేర్చుకుంటామని అన్నారు. పాలన పరంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు బృందంగా పనిచేస్తే భవిష్యత్ తరాలకు మెరుగైన వసతులు కల్పించవచ్చని అన్నారు. భారత దేశంలో క్రీడలు మరింత పెరగాల్సిన అవసరం ఉందని, సీఎం రేవంత్ రెడ్డి సైతం క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తూ స్టేడియం, మినీ స్టేడియం నిర్మాణాలకు కృషి చేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల నుంచి నైపుణ్యం గల క్రీడాకారులు బయటకు రావాలని ఆకాంక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. సర్దార్



పటేల్ స్టేడియం అభివృద్ధికి ఎటువంటి అవసరాలు ఉన్న కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లాలని మంత్రి సూచించారు. ఖమ్మం నగరంలో క్రీడల అభివృద్ధికి తమ వంతు కృషి చిత్తశుద్ధితో చేస్తామని అన్నారు. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ సింథటిక్




రన్నింగ్ ట్రాక్ ఖమ్మం నగరంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషమని అన్నారు. 1979-80 రోజులలో 400 మీటర్ల పరుగు పందెంలో తాను పాల్గొన్నానని ఎంపీ గుర్తు చేశారు. గతంలో మన దగ్గర సింథటిక్ ట్రాక్ ఉండేది కాదని, బొగ్గుతో తయారు చేసిన ట్రాక్ పై అభ్యాసం చేసే వారమని అన్నారు. సింథటిక్ ట్రాక్ పై పరుగు కోసం మంచి శిక్షణ అవసరం అవుతుందని ఎంపి అధికారులకు సూచించారు. హాకీ క్రీడ కోసం ట్రాక్ ఏర్పాటుకు గల అవకాశాలు పరిశీలించాలని అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం ఖమ్మం నగరంలో సర్దార్ పటేల్ స్టేడియం నిర్మాణానికి మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారని,నేడు అదే స్టేడియంలో మంత్రివర్యులు వివిధ సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోని ఏ ఇతర జిల్లాల్లో ఖమ్మం స్టేడియంలో ఉన్న వసతులు, సౌకర్యాలు లేవని అన్నారు. క్రీడాకారుల పట్ల ప్రత్యేకమైన ప్రేమతో ఈ సౌకర్యాలు సృష్టించినందుకు మంత్రికి కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడల ద్వారా జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్చుకోవచ్చని, స్వీయ నియంత్రణ, టీం స్పిరిట్, ఓటమి నుంచి కోలుకొని విజయం వైపు కొనసాగడం వంటి అనేక మంచి గుణాలు నేర్పిస్తుందని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల ఆర్థిక అభివృద్ధితో పాటు వారి మానసిక ఉల్లాసం, శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను మన జిల్లాలో ప్రోత్సహించడం సంతోషంగా ఉందని అన్నారు. మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య



మాట్లాడుతూ సింథటిక్ రన్నింగ్ ట్రాక్, టేబుల్ టెన్నిస్ హాల్ నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. వాలీబాల్ గ్రౌండ్ నిర్మాణానికి వచ్చిన ప్రతిపాదనలు కూడా పరిశీలించి త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో కనీస సౌకర్యాలతో పాటు పిల్లలకు క్రీడలు ఆడుకునేందుకు వసతుల కల్పన చేస్తున్నామని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను




పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం సర్దార్ పటేల్ స్టేడియంలో శిక్షణ తీసుకున్న క్రీడాకారులు ఇటీవల నిర్వహించిన సి.ఎం. కప్ 2024 రాష్ట్ర స్థాయి పోటీలలో ఎక్కువ పతకాలు సాధించిన సందర్భంగా వారిని మంత్రి అభినందించారు. సీఎం కప్ విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. అంతకుముందు ఐటీ హబ్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు కోటి 25 లక్షలతో నిర్మించనున్న ఫుట్ పాత్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు,సంబంధితఅధికారులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## సోమాజిగూడ లోని రాజభవన్ లో రాష్ట్ర గవర్నర్ ని కల్సిన బీసీ ఎమ్మెల్యే లా బృందం...



రాజేంద్రనగర్ (ప్రతినిధి.మే2=నేటి శుభోదయ): బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపి,రాష్ట్ర పతి గారికి పంపిన సందర్భంగా రాష్ట్ర గవర్నర్ గారిని కలసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిఫిన బీసీ మంత్రులు, ఎమ్మెల్యేల బృందంతో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈసందర్భంగాప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ....బీసీ రిజర్వేషన్ బిల్లులకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపి. విద్య, ఉద్యోగ నియామకాల్లో బీసీలకు 42 శాతం రిజ్వరేషన్లు కల్పించేలా బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించింది. అలాగే, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు ఆమోద ముద్ర వేసిందని అయన అన్నారు. ఇది దేశానికే ఒక ఆదర్శం అని,బీసీ లా ఎన్నో ఏండ్ల కళ నెరవేరిదన్నారు. దేశానికే ఒక ఆదర్శం ఈ నిర్ణయం. ఇక, బ్యాక్ వర్డ్ క్లాస్ అంటే సమాజానికి బ్యాక్ బోన్ అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.

## వెలిగండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి దేవ కృపావరం కి ఘన సన్మానం



నేటి శుభోదయ ( ఏపీ హీరో చంద్ర) ( కనిగిరి/ పామూరు):: నూతనంగా వెలిగండ్ల ప్రాజెక్ట్ సిడిపిఓగా దేవ కృపావరం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి .ఏనా సుజన్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు వెలిగండ్ల ప్రాజెక్ట్ సిడిపిఓగా దేవకృపవరం బాధ్యతలు చేపట్టడం జరిగింది. కృపావరం సిడిపిఓగా బాధ్యతలు స్వీకరించినందుకు పామూరు స్వయంకృషి సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. సన్మానించిన వారిలో గద్దె అనిత, సిహెచ్ రామసుబ్బులు, పార్వతి, ఝాన్సీ లక్ష్మీబాయి , నాగవాణి తదితరులు పాల్గొన్నారు

## శ్రీనివాస్ నగర్ లో 27 వ డివిజన్ సిపిఐ మహా సభ జెండా ఆవిష్కరణ



ఖమ్మం,(నేటి శుభోదయ): స్థానిక శ్రీనివాస్ నగర్ 27'వ డివిజన్ మహాసభ కు నామా విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సలాం మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్న శాఖ సభ్యులకు, నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. త్రీ టౌన్ కార్యదర్శి నూనె శశిధర్, ఏఐ వై ఎఫ్ జిల్లా నాయకులు భూక్యా రవీందర్ మాట్లాడారు. ఈ మహా సభలో 27'వ డివిజన్ శాఖ కార్యదర్శి గా నామా విజయ్ కుమార్, సహాయ కార్యదర్శులు గా దుంగ్రోతూ గోపి, మైబు పాషా,నాగరాజు లతో పాటు నూతన కమిటీ ఏర్పాటు జరిగింది. ఈ కమిటీలో శ్రీధర్, పల్లి శ్రీనివాస్,సతీష్, సుమన్,హుస్సేన్, నాగుల్, శ్రీనివాస్, మాధవ్ సలీమ్, లింగయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## మధిర డిపో జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె సన్నాహక పోస్టర్ ఆవిష్కరణ




ఖమ్మం , మధిర, (నేటి శుభోదయ): మధిర డిపో జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల మే 7వ తేదీన మొదటి డ్యూటీ నుండి జరుగు సమ్మెను జయప్రదం చేయాలని పోస్టర్ ను ఖమ్మం రీజియన్ జేఏసీ చైర్మన్ పిల్లి రమేష్ శుక్రవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, ట్రేడ్ యూనియన్ లపై ఆంక్షలు ఎత్తివేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, 2017 సంవత్సర వేతన సవరణ బకాయిలు చెల్లించాలని, కొత్త అలవెన్సు అమలు చేయాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు 2017 వేతన సవరణ జరిగి అన్ని బకాయిలు చెల్లించాలని, 2021,2025 వేతన సవరణలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సిబ్బందిపై అధిక ఫన్నీ భారాలు తగ్గించాలని, బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ కారణంగా నిరపారాదులైన డ్రైవర్లను శిక్షించరాదని , వారిని వైద్య పరీక్షలకు పంపాలని, మహాలక్ష్మి పథకం అమలు జరిగే తప్పులకు సిబ్బందిని అక్రమంగా శిక్షించరాదని అన్నారు. ఎలక్ట్రిక్ బస్సులను కేంద్రం ప్రభుత్వం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు కొని ఆర్టీసీకి ఇవ్వాలని, కారుణ్య నియామకాలు రెగ్యులర్ రెగ్యులర్ ప్రతిపాదన కింద పని చేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని అద్దె బస్సుల ఎలక్ట్రిక్ బస్సుల డ్రైవర్లను ఇతర సిబ్బందిని ఆర్టీసీలోనికి తీసుకోవాలని 2019 సమ్మె కాలంలో ఉద్యోగులపై నమోదు చేసిన పోలీస్ కేసులను ఎత్తివేయాలని, పిఎఫ్, సిసిఎస్ నుండి యాజమాన్యం వాడుకున్న డబ్బులను వడ్డీతో సహా చెల్లించాలని, ఔట్సోర్సింగ్ , కాంటాక్ట పేరు మీద పనిచేస్తున్న అధికారులను సూపర్వైజర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తిమ్మినేని రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే. అరుణకుమారి, సహాయ కార్యదర్శి ఎం రామచంద్ర రావు , రీజియన్ నాయకులు లాజర్,మధిర డిపో అధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు , ఎం గోపాలరావు, జెవి కృష్ణారావు ,జేఏసీ సభ్యులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేయడం జరిగింది.

## దేశ రక్షణ పై దృష్టి పెట్టిన కేంద్రం జనాభా. తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్ ప్రతినిధి.మే2(నేటి శుభోదయ): రాజేంద్ర నగర్ నియోజక వర్గ డివిజన్ పరిధిలోని కాటేదాన్ బీజేపీ పార్టీ కార్యాలయం లో డివిజన్ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్ ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమాన్ని కి ముఖ్య అతిథిగా రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి దేశ రక్షణ పై దృష్టి పెట్టిన కేంద్రం అన్నారు.జనాభా లెక్కలతో పాటు కులగణన కు సంబంధించి కులగణన చేపట్టాలని నిర్ణయించడం తో దేశ ప్రజలు హర్షిస్తున్నారని బీజేపీ నాయకులూ ఆనందం వ్యక్తం చేయడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం లో మూడో సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ పార్టీ ప్రధాని మోడీ నేతృత్వంలో అసాధారణమైన నిర్ణయాలను తీసుకుంటూ దేశం తో పాటు ప్రపంచ దేశాలు భారత దేశం వైపు చూసే విధంగా మోడీ పాలన కొనసాగుతుందని ఆయా రాష్ట్రాల్లో కుల గణన పారదర్శకంగా లేదని, కేంద్ర ప్రభుత్వ సంచలన నిర్ణయంతో దేశ ప్రజలు హర్షిస్తున్నారని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, రావుల భాస్కర్, నెలుట్ల జగన్, పాండు యాదవ్, నర్సి రెడ్డి, ఏల్ వి రెడ్డి, మధుసూదన రెడ్డి, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు, ఉడుత లక్ష్మీ, అంజమ్మ, నందిని, మజార్, సి ఎచ్ . ప్రభుదాస్, షకీల్, కొండలు, రాజవర్ధన్ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, ఏ,శివ, జి,. శంకర్, రామ రావు, శేఖర్,రవి, అంజి సురేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## దివ్యాంగుల సదరం సద్వినియోగం చేసుకోవాలి



మెదక్ జిల్లా:, మే02, (నేటీ శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్ చారి): జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మెదక్ జిల్లా మరియు జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి మెదక్ గారల ఆధ్వర్యంలో మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు కాళ్ళు చేతులు వంకర , చెవుడు ముగా , మానసిక వికలత్వం మరియు దృష్టిలోపము గల వికలాంగులను ఇదివరకే గుర్తించి వారికీ అర్హత మేరకు తాత్కాలిక వికలంగా ధ్రువపత్రములు జరిచేయబడినవి. ఇప్పటివరకు కాలపరిమితి అయి పోయిన ధ్రువపత్రములు గల వికలాంగులు తేది.10.05.2025 లోపల మీ దగ్గరలోని మీ సేవ సెంటర్లలో యుడిఐడి క్రింద రెన్యువల్ రిజిస్ట్రేషన్ చేసుకొనగలరు. రిజిస్ట్రేషన్ గావించిన తదుపరి అట్టి వివరములతో తేది.11.05.2025 నుండి డిఆర్ డిఎ కార్యాలయ ఫించను విభాగమునకు సంప్రదించి సదరం / యు.డి.ఐ.డి రెన్యువల్ స్లాట్ బుక్ చేసుకోనటకు సంప్రదించగలరు. అని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, తెలిపారు

## ఎస్ ఎస్ సి ఫలితాలలో విజయం సాధించిన వారికి అభినందనలు



ఖమ్మం ,(నేటి శుభోదయ): ఖమ్మం జిల్లాలో మ్నెదటి ర్యాంకు, రాష్ట్ర ర్యాంకులు సాధించిన మున్నూరు కాపు ముద్దు బిడ్డలకు అభినందనలు తెలియచేసిన మున్నూరు కాపు రాష్ట్ర, జిల్లా నాయకత్వం. ఖమ్మం నగరానికి చెందిన ముత్యాల గోవర్ధన్-స్వప్నప్రియల కుమారుడు అఖిలేష్ 600 కి గాను 592 మార్కులు సాధించి జిల్లా మ్నెదటి స్థానంలో నిలిచాడు. గోగం సురేష్ కుమార్-సత్యల కుమార్తె పూజితా లక్ష్మీ 600 కి గాను 582 మార్కులు సాధించి జిల్లా,రాష్ట్ర స్థాయిలో నిలిచింది. ఈ సందర్భంగా మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు మాట్లాడుతూ ఎస్ ఎస్ సి ఫలితాలలో ఉన్నతమైన ర్యాంకులు సాధించి మన ప్రతిష్టను మరింత పెంచిన ఈ విద్యార్థి- విద్యార్థినీలను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదిస్తూ తన ఆనందాన్ని తెలియజేస్తూ అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పగడాల మంజుల, నగర అధ్యక్షులు మదూరి పూర్ణచంద్రరావు, 50 డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్, సముద్రాల శ్రీనివాసరావు, రిటైర్డ్ డిఎస్పి నర్సయ్య, పర్వతనేని నాగయ్య, వెంకటేశ్వర్లు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## న్యాయవాద సంక్షేమ సంఘం ఏన్నికల ఫలితాలు



ఖమ్మం లీగల్,(నేటి శుభోదయ): శుక్రవారం జరిగిన ఖమ్మం జిల్లా న్యాయవాద సంక్షేమ సంఘం ఎన్నికలలో 4 డైరెక్ట్ ల కు జరిగిన ఏన్నికల ఉదయం 10గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. మొత్తం 529 ఓట్ల కు గాను 429 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అని ఏన్నికల అధికారి ప్రకటించారు. నాలుగు డైరెక్ట్ ల పోస్టులకు ఆరుగురు అభ్యర్థులు పోటి పడగా వారిలో ఆవుల అనురాధ,షేక్ నస్రిన్, కాసర రాజశేఖర్ రెడ్డి, పాలవెల్లి వెంకటేశ్వర్లు. ఏన్నికైనట్లు ఏన్నికల అధికారి ప్రకటించారు. ఫలితాల అనంతరం న్యాయవాదులు సంబరాలు చేసుకున్నారు. నూతన నాలుగు డైరెక్ట్ లకు ఐఏఎల్ పట్టణ కమిటి అధ్యక్షు, కార్యదర్శి జి. వి. లక్ష్మి నారాయణ, ముమ్మడి సతీష్ సీనియర్ధ, జూనియర్, మహిళా న్యాయవాదులు అభినందనలు తెలిపారు.వివిద న్యాయవాద సంఘాలు ఐఏఎల్, ఐలు, టిడిపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ సంఘాలు అభినందనలు తెలిపాయి.

## వడదెబ్బకు ఆరెంపుల గ్రామంలో దోరెపల్లి శ్రీను అనే వ్యక్తి మృతి



ఖమ్మం రూరల్, (నేటి శుభోదయ): ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో వడదెబ్బ తగిలి దోరెపల్లి శ్రీను (55 సం")అనే వ్యక్తి మృతి చెందాడు.గత వారం రోజులనుండి ఖమ్మం జిల్లాలో పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా దోరెపల్లి శ్రీను అస్వస్థకు గురయ్యాడు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో శ్రీను 1గం"సమయంలో తీవ్ర డీ హైడ్రేషన్ కు లోను కావడంతో హాస్పిటల్ కు తీసుకువెళ్ళే క్రమంలో మార్గ మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు.చనిపోయిన దోరెపల్లి శ్రీను కు భార్య ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.

## ప్రధాన మంత్రికి ఘనంగా వీడ్కోలు పలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

విజయవాడ, మే 2 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ) : అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభించి తిరుగు ప్రయాణ మైన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభం కార్యక్రమం ముగించుకుని శుక్రవారం సాయంత్రం భారత ప్రధానమంత్రి అమరావతి నుంచి హెలికాప్టర్లో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. పార్టీ నాయకులు, అధికారులతో ముచ్చటించిన అనంతరం భారత ప్రధాని ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుండి న్యూఢిల్లీకి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, హెూంమంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా వైద్యసేవలు శాఖ, కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని), బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ తెన్నేటి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీ పి హరి ప్రసాద్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి అనంత రాము, పోలీసు జైల్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డిజి అంజనీ కుమార్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, బిజెపి జిల్లా ప్రెసిడెంట్ పీక్కి నాగేంద్ర, బిజెపి మాజీ విస్తారక్ పొనంగి సంతోష్ పవన్, కొవ్వూరు అసెంబ్లీ బిజెపి కన్వీనర్ మాట్లా వీరాంజనేయులు, బిజెపి సీనియర్ కార్యకర్త పెనుమాక శేషగిరిరావు, పశ్చిమగోదావరి బిజెపి జిల్లా ప్రెసిడెంట్ ఐ శ్రీదేవి, పశ్చిమగోదావరి జిల్లా జనరల్ సెక్రెటరీ పులపర్తి వెంకటేశ్వరరావు, పశ్చిమగోదావరి జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీలు అల్లూరి సాయి దుర్గరాజు, కోమటి రవికుమార్, జిల్లా ప్రెసిడెంట్ సిహెచ్ విక్రమ్ కిషోర్, బిజెపి జిల్లా జనరల్ సెక్రటరీలు నగరపాటి వెంకట సత్యనారాయణ, కోటప్రోలు నాగ వెంకట కృష్ణారావు, నడపన ధన భాస్కరరావు, కట్ట సత్యనారాయణ ప్రధానమంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు.భారత ప్రధానమంత్రికి వీడ్కోలు పలికిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన ఉండవల్లిలోని తన నివాసానికి బయలుదేరి వెళ్లారు.



# కమ్యూనిస్టు యోధుల సేవలు ప్రశంసనీయం

### ప్రకాశిస్తున్న ఎర్ర సూర్యులకి ఆర్.పి.వి. వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి అధ్వర్యంలో ఘన సత్కారం

### అలసి సొలసిన భుజాల కామ్రేడ్ల ఇంటి తలుపు తట్టి పలకరించిన ఆర్ పి వి ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలీ

### దివంగత ఎమ్మెల్యే రజబ్ అలీతో ఉన్న అనుబంధాలను సాదిక్ అలికు వివరించి కమ్యూనిస్టు పార్టీ ఘన చరిత్రను గుర్తు చేసుకున్న కామ్రేడ్స్

### ఆర్ పి వి సంస్థ పురస్కారాలకు మురిసిన కామ్రేడ్స్

ఖమ్మం, (నేటి శుభోదయ): కార్మికుల దినోత్సవం మే డే పండుగను పురస్కరించుకుని గత ఆరు దశాబ్దాలుగా ఎర్రజెండా నీడన శ్రమిస్తూ ఆనాటి ఎమ్మెల్యే రజబ్ అలీతో కలిసి ఎర్రజెండాను తన భుజ స్కందాలపై మోసి పార్టీ నిర్మాణం కోసం, ఆనాడు



అవిశ్రాంతంగా శ్రమించి సిపిఐ పార్టీ తరఫున సర్పంచ్ పదవులలో ప్రాతినిధ్యం వహించి ప్రజలకు ఆనాడు మేమున్నామనే భరోసాను కల్పించి ప్రజలను అన్ని విధాలా ఆదుకుని, నేడు విశ్రాంతి పొందుతున్న అలసి సొలసిన భుజాల కామ్రేడ్ ల నివాసాలకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలీ అప్యాయపు పలకరింపులతో బాబాయ్ ఎలా ఉన్నారు. ఆరోగ్యం ఎలా ఉంది. అని అడిగారు. ఖమ్మం జిల్లాలోని తనికెళ్ళ గ్రామంలోని మాజీ సర్పంచ్ (సీపీఐ) గడల సీతారామయ్య , మరో మాజీ సర్పంచ్ (సిపిఎం) కొత్తపల్లి నారాయణరావు, ఖమ్మం నగరంలోని నగర నేత



సీపీఐ నాయకులు మహమ్మద్ సలాం లను పలుకరించారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి వారి సేవలకు నిదర్శనంగా వారి శ్రమకు గుర్తింపుగా సముచిత గౌరవాన్ని ఇస్తూ సయ్యద్ సాదిక్ అలి సెల్ఫీలు దిగారు. కార్మికుల పండుగ రోజున తమను గుర్తు పెట్టుకొని తమకు సముచిత గౌరవాన్ని ఇస్తూ



సత్కరించడం తాను తన మాటల్లో వర్ణించలేక పోతున్నానని తన్మయత్వంతో సంభ్రమాశ్చర్యాలకు లోనై ఆనంద భాష్పాలతో పేగు బంధం వలె ఆత్మీయతను చూపారు.



### ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గడల సీతా రామయ్య మాట్లాడుతూ

తమ పార్టీ కార్యక్రమాలలో భాగంగా ఆనాడు దివంగత ఎమ్మెల్యే రజబ్ అలీ తో కలిసి పనిచేసిన గత అనుభవాలను సాదిక్ అలితో పంచుకున్నారు. మహమ్మద్ రజబ్ అలి ఆనాడు గిరిజన, పేద ప్రజల హృదయాలను గెలుచుకున్న నేపథ్యంలో తాను వారితో కలిసి నడిచానని, పార్టీ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం అయినని సాదిక్ అలీకి వివరించారు. అనంతరం తుమ్మలపల్లి మాజీ సర్పంచ్ కొత్తపల్లి నారాయణరావు మాట్లాడుతూ 1985 వరకు సర్పంచ్ గా పని చేశానని 85 తర్వాత సిపిఎం పార్టీలోకి చేయడం జరిగిందని ఆయన



అన్నారు. దివంగత ఎమ్మెల్యే రజబ్ అలీ హయాంలో తుమ్మలపల్లి గ్రామాన్ని సృష్టించామని ఆనాడు ఇక్కడ రహదారులు, విద్యుత్, సరఫరా లేవని, పోడు భూములను నరికి ఆనాడు ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇచ్చిన పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. అనంతరం సిపిఐ నగర నాయకులు మహమ్మద్ సలాం మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం మేడే పండుగ రోజున కార్మిక జెండా ఆవిష్కరణలు ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో తమ సేవలను గుర్తించి రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ తమను సత్కరించడం సంతోషంగా ఉందని పార్టీ నాకు పోషించిన కార్యక్రమాలన్నీ ఈ సత్కారాలు తమకు స్ఫూర్తి నిస్తాయని ఆయన అన్నారు. మే డే కార్మిక దినోత్సవమైన కార్మికుల దినోత్సవ మే డే పండుగను పురస్కరించుకొని పార్టీకి విశేష సేవలు అందిస్తూ



నాయకులుగా వెలుగొందుతున్న వారిని తమ రాజ్యాంగ పరిరక్షణ వేదిక గుర్తించి ఈ సత్కారాలను మేడే వారోత్సవాల్లో భాగంగా ఏడు రోజులు పాటు కార్యక్రమాలను నిర్వహించ బోతున్నామని ఈ



సందర్భంగా వారిని కలిసి వారి గత అనుభవాలను రాజకీయ పటిమ, వారి పోరాటాలను స్వయంగా తెలుసుకోవడం తనకెంతో అనుభూతిని ఇచ్చిందని సయ్యద్ సాదిక్ అలి అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి అధ్యక్షులు సుభాని తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చు

### - తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

### రైతులు ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటలను సాగు చేయాలి

### ఈదురు గాలులు, అకాల వర్షాలతో దెబ్బతిన్న బొప్పాయి తోటలను పరిశీలించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, రఘునాథపాలెం, (నేటి శుభోదయ): పంట మార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చని, అకాల వర్షాల వల్ల దెబ్బతినని ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటను రైతులు సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాధపాలెం మండలం సూర్య తండాలో గురువారం నాటి అకాల వర్షం, తీవ్రమైన గాలులకు దెబ్బతిన్న బొప్పాయి తోటలను, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 25 వేల ఎకరాలలో పంట నష్టం జరిగిందని, గత రెండు, మూడు రోజులుగా కురిసిన రాళ్ళ వాన, అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలపై కలెక్టర్లు నివేదికలు పంపారని మంత్రి తెలిపారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు తాత్కాలిక సహాయం అందిస్తూ, ఏప్రిల్, మే నెలలో వచ్చే రాళ్ళ వానలకు పంట నష్టపోకుండా ఉండాలంటే ఆ కాలంలో తగిన పంటలు సాగు చేయాలని మంత్రి తెలిపారు. బొప్పాయి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటలు నష్టపోతున్నాయని, ప్రభుత్వం అందించే పరిహారం సరిపోవడం లేదని, రైతు నష్టపోకుండా ఉండాలంటే పంట కాలం, పంటలు మార్చుకోవాలని మంత్రి సూచించారు. ఆయిల్ పామ్ వేసిన రైతులు అకాల వర్షాలతో నష్టపోవడం లేదని, రైతులందరూ ఆలోచన చేసి లాభసాటి పంటలు సాగు చేయాలని అన్నారు. పంట మార్పిడి విధానం తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. నష్టం జరిగిన రైతులకు తాత్కాలికంగా ప్రభుత్వం తరపున సహాయం అందిస్తామని, భవిష్యత్తులో ఇటువంటి నష్టాలు జరగకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









## ప్రకాశం జిల్లా ఆయుష్ డ్రగ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ గద్దె ఏడుకొండలు ను సన్మానించిన పిడుగు, వాయినేని, తడికమళ్ళ



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): ప్రకాశం జిల్లా ఆయుష్ డ్రగ్ ఇన్స్పెక్టర్ గా కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం కంబాలదిన్నె ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గద్దె ఏడుకొండలు ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన సందర్భంగా పామూరు గ్రామపంచాయతీ వార్డు సభ్యు లు పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, టిడిపి తెలుగు యువత కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు తడికమళ్ళ సుబ్బారావు లు ఆయనను పూలదండలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి మహేష్, షేక్ చాంద్ భాషా, వేముల రాజు, మీనిగ శ్రీను, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు

## మంథని లో ఘనంగా ఆది శంకరాచార్యుల జయంతి ఉత్సవాలు

( చేరాలరవీందర్, మంథని ఆర్సీ ఇంచార్జ్)



మంథని, ఏప్రిల్-02 (నేటిశుభోదయ దినపత్రిక): భారతదేశంలో సనాతన ధర్మాన్ని గురించి ప్రబోధించిన శ్రీ ఆది శంకరాచార్యుల జయంతి ఉత్సవాలు మంథని లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ శీలేశ్వర, సిద్దేశ్వర స్వామి దేవాలయంలోని శ్రీ ఆది శంకరాచార్యుల ఆలయంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ఐదు రోజులుగా స్వామివారికి నిత్య రుద్రాభిషేకం నిర్వహిస్తూ భక్తులు శ్రీ సూక్తం, నమ్మకం చమకం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ ఆది శంకరాచార్యుల విశిష్టత...శంకరులు లేక పోతే ఈ రోజు మనకు సనాతన ధర్మం లేదు. మూడవ యేటనే తండ్రిని కోల్పోయిన శంకరులకు ఐదవ యేట ఉపనయన సంస్కారము జరిగింది. బ్రహ్మచర్య దీక్షలో భాగంగా భిక్షాటనకు వెళ్లిన శంకరులకు ఒక పేద బ్రాహ్మణుని ఇంటి ఇల్లాలు వద్ద ఉసిరికాయ తప్ప ఏమీ దొరకలేదు. ఆమె దుస్థితికి కరిగిన శంకరులు లక్ష్మీదేవిని కనకధారా స్తోత్ర రూపంలో ప్రార్థించగా ఆ తల్లి కరుణించి ఆ ఇంట బంగారు ఉసిరికలు కురిపించి వారి దారిద్ర్యాన్ని పోగొట్టింది. దిన దిన ప్రవర్ధమాన మవుతున్న శంకరులకు మహర్షులు వచ్చి దేశాన్ని ఉద్ధరించాలన్న కర్తవ్యాన్ని గుర్తు చేస్తారు. అప్పుడు తల్లి అనుమతితో సన్యాసం స్వీకరించి శంకరులు భారత దేశ యాత్ర మొదలు పెడుతారు. ఉద్ధృతంగా ప్రవహిస్తున్న నర్మదానదిని తన కమండలములో బంధించిన శంకరులని చూసి ముగ్ధులైన గురువు గారు గోవింద భగవత్పాదులు శంకరులను తన శిష్యునిగా స్వీకరిస్తారు. గోవింద భగవత్పాదులు శంకరులకు వేదవేదాంగాలు ఉపదేశిస్తారు. ఆత్మ, పరమాత్మ ఒక్కటే అన్న అద్వైత సిద్ధాంతాన్ని కూడా శంకరులకు బోధిస్తారు. ఆ సందేశాన్ని ప్రపంచానికి చాటమని శంకరులను ఆశీర్వదించి పంపిస్తారు. సాక్ష్యాత్తు కైలాస శంకరుడు కాలడి శంకరులుగా ఈ భూమి మీదకు అవతరించారు.ఈ కార్యక్రమం లో వేద పండితులు దుద్దిల్ల మారుతి శర్మ, ఒజ్జల గణేష్, నల్లగొండ మదన గోపాల్, ఆలయ పూజారి దహగం రమేష్, రామడుగు సాయి శ్రీనివాస్,వేద పాఠశాల విద్యార్థులు శ్రీ నందన్, చైతన్య, శ్రీవత్సవ, సుమేధ, ప్రసాద్, అశ్విన్లతోపాటు నల్లగొండ వెంకటేష్ శర్మ , హరికృష్ణ, కొల్లారపు దత్తు శర్మ, యజ్ఞంబట్ల శ్రీపాద, మహావది శివ,నచ్చగారి సృజన్, దేవల్ల శైలేష్, గడ్డం రామకృష్ణ మంథని పట్టణ పురవీధుల గుండా భక్తులు శోభాయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## రామగిరి లో బంద్ ప్రశాంతం



(నేటి శుభోదయ) పెద్దపల్లి జిల్లా ప్రతినిధి-02: కాశ్మీర్ పహల్గాం లో జరిగిన హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తూ రామగిరి మండలంలో శుక్రవారం బీజేపీ రామగిరి మండల శాఖ మరియు హిందూ పరిషత్ మండలంలో బంద్ కీ పిలుపునివ్వగా రామగిరి పట్టణం లోని మరియు వివిధ గ్రామాల్లో అన్ని రకాల వ్యాపారస్థులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేసి ఈ బందుకు సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. ఈ యొక్కబంద్ వలన పట్టణంలోని రోడ్లన్నీ నిర్మానుషంగా మారాయి. రామగిరి మండల బీజేపీ అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ మరియు బిజెపి నాయకులు ఈయొక్క బంద్ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ యొక్క బందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంపూర్ణ మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికి మరియు వ్యాపార యజమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల హిందువుల్లో ఐక్యత భావం పెంపొందుతుందని ఇప్పటికైనా హిందువులంతా ఏకతాటిపై ఉండాలని అన్నారు. దేశంలోని హిందువుల పైన దాడి జరిగితే ప్రతి ఒక్క హిందువు ఖండించవలసిన అవసరం ఉందని మరియు పాకిస్తాన్ లాంటి దేశంలోని వివిధ మతాలకు చెందిన వారు హిందువులపై దాడి చేస్తే ప్రతి ఒక్క హిందువు స్పందించి వారిని తరిమి కొట్టాలని హిదువుకి హిందువే తోడుగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తొట్ల రాజు, బిజెపి నాయకులు కొత్త కమలాకర్, ఇరుగురాళ్ల సంపత్, సిరారపు వెంకటేష్, చిదురాల శివ, గసిరెడ్డి నాగరాజు, రేణిగుంట్ల విజయ్, నరేష్, మునుగోటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే బీజేపీ ధ్యేయం

## అన్ని వర్గాలకూ సామాజిక న్యాయమే లక్ష్యం

## బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



ఖమ్మం,**(నేటి శుభోదయ):** ప్రజా సంక్షేమమే భారతీయ జనతా పార్టీ ధ్యేయమని, అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఉద్ఘాటించారు. జనగణనలో భాగంగా కులగణన కూడా నిర్వహించాలని బీజేపీ ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా మోడీ ప్రభుత్వానికి దన్యవాదాలు తెలుపుతూ ఆపార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు రాష్ట్ర కార్యవర్గంతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా మద్ధతుతో, వారి ఆమోదంతో బిజెపి ప్రభుత్వం అనేక చారిత్రాత్మక బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించిందన్నారు. గతంలో కాంగ్రెస్ పాలకులు యూపీఏ ప్రభుత్వంలో వారి స్వలాభం కోసమే బిల్లులను ప్రవేశపెట్టి బలవంతంగా ప్రజలపై రుద్దేవారని విమర్శించారు. ప్రజలకు లబ్ధి చేకూరేలా, సామాజిక న్యాయం కల్పించేలా పాలిస్తున్నది ఒక్క బిజెపి ప్రభుత్వం మాత్రమేనని, కుల మతాలకతీతంగా దేశ ప్రజలంతా బిజెపి బిల్లులను స్వాగతిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. దశాబ్ధాల కాలం క్రితం జరిగిన జన గణన తప్ప ఇప్పటి వరకూ దాన్ని పునరుద్ధించిన దాఖలాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోయిందన్నారు. అప్పటి జనాభా ప్రాతిపదికన ఆలోచిస్తే 50శాతం మేర జనాభా పెరిగిందని, దానికనుగుణంగా కులగణన నిష్పత్తి ప్రకారం సామాజిక న్యాయం చేయడమే బీజేపి లక్ష్యమని పేర్కొన్నారు. అందులో భాగంగానే జనగణనలో కులగణనను క్రోడీకరించిందని స్పష్టం చేశారు. కుల గణన వలన ఓబీసీలతో పాటు పేద మైనార్టీ వర్గాలకు కూడా రాజకీయపరంగా, ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాల పరంగా, రిజర్వేషన్ల పరంగా న్యాయం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర తీసుకున్న కులగణన నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని, ప్రజలకు మేలు చేకూర్చేలా బిల్లులను ప్రవేశపెడుతూ వారి గుండెల్లో గూడు కట్టుకుంటున్న ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, ఇవి.రమేష్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణను తీసుకురావడంలో ఏదో ఘనత సాధించినట్లు ప్రగల్భాలు పలుకుతుందని, ఆది నుండి కులగణను వ్యతిరేకించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇన్‌చార్జ్ అల్లిక అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి కుమార్, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటీవ్ సభ్యులు జ్వాలా నర్సింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, అధికార ప్రతినిధి వీరవెల్లి రాజేష్, పమ్మి అనిత, టేకుమల్ల వీరూగౌడ్, రవిరాథోడ్, ఆర్‌వీఎస్.యాదవ్, రుద్రగాని మాదవ్ వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్యనేతలు తదితరులు పాల్గొన్నారు.

# 70 లక్షల మొక్కలు నాటడమే వన మహోత్సవ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 02,, ( నేటి శుభోదయ), 2025-26 వన మహోత్సవంలో భాగంగా 70 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో అన్ని శాఖల అధికారులతో వనమహోత్సవం పై ఐటీడీఏ పీవో రాహుల్ మరియు అటవీశాఖాధికారి కృష్ణ గౌడ్ తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని లక్ష్యంతో ప్రభుత్వం ఏటా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపడుతుందని, దీనిలో భాగంగా అన్ని శాఖలకు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ ఏడాది వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా రైతులకు, ఇంటి ఆవరణ, రహదారుల వెంట, కెనాల్ బండ్ ప్లాంటేషన్ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యధికంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖకు 30 లక్షల మొక్కలు, టీ జి ఎఫ్ డి సి శాఖకు 12 లక్షల మొక్కలు, అటవీశాఖ 10 లక్షలు, సింగరేణి 10 లక్షలు, ఉద్యానవన శాఖ 5.7 లక్షలు, వ్యవసాయ శాఖ 5 లక్షలు, ఇరిగేషన్ 2 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యాలను నిర్దేశించారు. వన మహోత్సవంలో భాగంగా నాటే మొక్కలు ఎక్సైజ్ శాఖ అధికారులు తాటి మరియు ఈత చెట్లను నాటాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మునగ మొక్కలు, అటవీశాఖ వెదురు మొక్కలు, విద్యాశాఖ అధికారులు అన్ని పాఠశాలల్లో ఔషధ మొక్కలు అయినటువంటి తులసి, కరివేపాకు, ఉసిరి, మునగ మరియు వెలగ మొక్కలను నాటాలన్నారు. ఇరిగేషన్ అధికారులు జిల్లావ్యాప్తంగా ఉన్న కెనాల్ బండ్ ప్లాంటేషన్ లో సుబాబులు మరియు వట్టివేర్లు మొక్కలు నాటాలన్నారు. ఆసక్తి గల రైతులకు అటవీ శాఖ నర్సరీలలో టేకు, ఎర్రచందనం మరియు వెదురు మొక్కలు అందుబాటులో ఉన్నాయని అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించటానికి ఖచ్చితమైన ప్రణాళికను రూపొందించు కోవాలని, వారికి కావలసిన మొక్కలను గ్రామీణ అభివృద్ధి సంస్థ నర్సరీ నుండి తీసుకోవాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల త్రవ్వకం చేపట్టాలన్నారు. మొక్కలు నాటడం తో పాటు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి కిషోర్, ఇరిగేషన్ ఈ ఈ అర్జునరావు, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రకాశం జిల్లా ఆయుష్ డ్రగ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ గద్దె ఏడుకొండలు ను సన్మానించిన ఉప్పలపాటి,ఈర్ల



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): ప్రకాశం జిల్లా ఆయుష్ డ్రగ్ ఇన్స్పెక్టర్ గా కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం కంబాలదిన్నె ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గద్దె ఏడుకొండలు ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన సందర్భంగా పామూరు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, పామూరు మండల తెలుగు యువత అధ్యక్షులు, పట్టణ ఫోర్ మెన్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి హరిబాబు,ఈర్ల సత్యనారాయణ లు ఆయనను పూలదండలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాయినేని మాధవ తదితరులు పాల్గొన్నారు

# నారాయణ కొంగరకలాన్ బ్రాంచ్ పదవ తరగతి ఫలితాల్లో విజయ దుందుభి



ఇబ్రహీంపట్నం మే 2 (నేటి శుభోదయ): నిన్న విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో నారాయణ కొంగరకలాన్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు 600 మార్కులకు గాను 589 మార్కులు సాధించడం జరిగింది. దీనిపై నారాయణ పాఠశాల జి ఎం గోపాల్ రెడ్డి ఏ జీ ఎం మనోహర్ కోఆర్డినేటర్ మోహన్ ప్రిన్సిపల్ రజిని అకాడమిక్ డీన్స్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు

# అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలి

## గిరిజనుల అభివృద్ధి కోసం ఐటిడిఏ అధికారులు కృషి చేయాలి

## తృప్తికి మించిన ఆస్తి ఏమీ లేదు

## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క




వరంగల్, ములుగు,**(నేటి శుభోదయ):** అధికారులు ఎంత పని చేసిన వారి చేసిన పనిలో తృప్తి ఉంటే చాలని, కోట్లాది రూపాయలు సంపాదించిన తృప్తికి మించిన ఆస్తి ఏమీ లేదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఐటీడీఏలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు గిరిజన గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి ఆయా గ్రామాల ప్రజల సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలిపాలని మంత్రి సీతక్క సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా అధ్యక్షతన ఐటీడీఏలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ పాల్గొనగా సమావేశంలో సీతక్క మాట్లాడుతూ లోని ఐటీడీఏ లోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గిరిజన అభివృద్ధి తోడ్పడాలని, గిరిజనుల అభివృద్ధి కోసం చేపట్టిన పనులను నిరంతరం సమీక్ష చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, ఇంజనీరింగ్ శాఖ అధికారులు నిరంతరం గ్రామాలలో పర్యటించాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేస్తూ గిరిజన జీవనశైలిలో మార్పు తీసుకురావాలని కోరారు. తెలిసి తెలియని విషయాలు ఎన్నో ఉంటాయని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసినప్పుడే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. అధికారులు ఎక్కడ పని చేసిన తమ ఇంటి వద్దనే పనిచేస్తున్నామని ఆలోచనతో ముందుకు సాగాలని, మంచి పనులు చేసినప్పుడే ప్రజల మన్ననలు పొందుతారని అన్నారు. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చలికి వణుకుతూ ఉన్నప్పుడే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని, ఏజెన్సీ గ్రామాల ప్రజలు అన్ని తట్టుకునే శక్తి ఉన్న కారణంగానే కరోనా లాంటి భయంకరమైన వ్యాధి గిరిజన గ్రామాల ప్రజలకు శోక లేదని తెలిపారు. కోట్ల రూపాయలు సంపాదించిన ఏమి ఉండదని, తృప్తికి మించిన ఆస్తి లేదని అన్నారు. ప్రజల మనల్ని పొందిన అధికారులకు ప్రజలు ఎప్పుడు అండగా ఉంటారని అన్నారు. రానున్న రోజులలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పాలక మండలి సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని సూచించారు. ఇప్పటి నుండే ఐటీడీఏ పరిధిలోని ఆరు జిల్లాలో చేపట్టిన పనుల వివరాలను సేకరించి పొందుపరచాలని సీతక్క తెలిపారు. ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, డి డి పోచం, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి

## అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి కష్టంతో ఇష్టపడి చదవాలి

## విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



వరంగల్, ములుగు, **(నేటి శుభోదయ):** రాష్ట్రంలో విద్య వైద్యాన్ని అనుకున్న స్థాయిలో అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు విద్యతో



పాటు సంస్కారం నేర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రతి వ్యక్తి అనుకున్న లక్ష్యాలను ఛేదించడానికి కష్టంతో ఇష్టపడి విద్యను అభిసించాలని అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ ఇంటర్మీడియట్, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడంతో గిరిజన విద్యార్థుల అభినందన సభ ఐ టి డి పి ఓ చిత్ర మిశ్రా అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని, పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎనిమిదవ స్థానంలో నిలవడం సంతోషకరమైన విషయమైనప్పటికీ రానున్న పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని కోరారు. ఉన్నత చదువులు చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందినప్పటికీ గిరిజన ప్రాంతాలలో నిరక్షరాస్యత రూపొందించి అక్షరాస్యత పెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు. పట్టుదలతో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఉపాధ్యాయులు,



విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రాష్ట్రంలో విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు సైతం తాము సాధించే విద్యను



ఎంచుకోవాలని, ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారికి ప్రత్యేకంగా స్కాలర్షిప్ లు అందిస్తున్నామని వివరించారు. ఎంత చదివినా విద్యార్థిని విద్యార్థులు ఆత్మగౌరవం, ఇతరులను గౌరవించడం నేర్చుకోవాలని, ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యని అభ్యసించాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తప్పు దారి పట్టకుండా ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యను అభ్యసించాలని, జిల్లాలో గిరిజన గిరిజన ప్రాంతాలలో విద్యను బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకునే ముందు పోతున్నామని తెలిపారు. చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని దానికి నిదర్శనమే ప్రస్తుత మంత్రి సీతక్క డబుల్ పి హెచ్ డి చేయడం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పనిచేయాలని, తాను సైతం పేదరికం నుండే వచ్చి నేడు కలెక్టర్ గా కొనసాగుతున్నానని వివరించారు. రానున్న భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులు నిలవాలని కోరారు.ముందుగా జిల్లాలోని తాడ్వాయి,



జగ్గన్నపేట ఆశ్రమ జూనియర్ కళాశాలలో 22 మంది లెక్చరర్స్ కు గత మూడు సంవత్సరాల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న దృశ్య మంత్రి ప్రత్యేక చొరవ చూపి పెండింగ్ జీతాన్ని



ఇప్పించినందుకు గాను కృతజ్ఞతగా మంత్రి సీతక్కను లెక్చర్లు సన్మానించారు. అనంతరం జిల్లాలోని ఆశ్రమ పాఠశాల హాస్టల్ లలో విద్యనభ్యసించి 541 మార్కులు పొంది టాపర్లుగా నిలిచిన 12 విద్యార్థిని విద్యార్థులకు మంత్రి శాలువాతో సన్మానించారు. ఐటీడీఏ పరిధిలో డ్రైవర్ ఎంపవర్మెంట్ స్కీమ్ లో భాగంగా దరఖాస్తు చేసుకున్న 9 మంది గిరిజన యువతకు డ్రైవింగ్ ట్రైనింగ్ ఇచ్చి లైట్ మోటార్ వెహికల్ లెర్నింగ్ లైసెన్స్ మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, డి డి పోచం, ఎస్ ఓ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు,ఉపాధ్యాయులు,లెక్చర్లు,విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపి వేసి శాంతి చర్చలు జరపాలని మానవహారం




ఖమ్మం, **(నేటి శుభోదయ):** ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న నరమేధాన్ని వెంటనే ఆపివేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేస్తూ జడ్పీ సెంటర్ (అంబేద్కర్ చౌరస్తా) వద్ద రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక హక్కుల సంఘాల ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ , ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి హేమంతరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్,




టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, తెలంగాణ పీపుల్స్ జేఏసీ జిల్లా కన్వీనర్ దేవిరెడ్డి విజయ్, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, సేవాలాల్ సేన అధ్యక్షులు కిషన్ నాయక్, ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు, భారత్ బచావో జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్, డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, కాకి భాస్కర్, రవి మారుత్, ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ పారా మిలిటరీ బలగాలు, గ్రేహౌండ్స్ దళాలు, సిఆర్పిఎఫ్, బస్తర్ ఫైటర్స్ సి- 60 కమాండోలు సంయుక్తంగా ఆదివాసులపై దాడులు చేస్తూ అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దేశ సరిహద్దుల్లో పాకిస్తాన్ బార్డర్ లో లేదా బంగ్లాదేశ్, చైనా సరిహద్దుల్లో ఉండాల్సినటువంటి బలగాలని ఈ దేశ పౌరులైనటువంటి ఆదివాసుల పైన దాడులు చేయడం దుర్మార్గమన్నారు. మావోయిస్టు ముక్తభారత్ అని మాట్లాడుతూ మావోయిస్టులను తుద ముట్టించడమే మా లక్ష్యం అని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడడం అప్రజాస్వామికమన్నారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తూ అమాయక ఆదివాసి ప్రజల పైన నరమేధం జరుపుతున్నారు. ఈ దేశ బిడ్డలైనటువంటి



ఆదివాసులను నిర్బంధంగా అణిచివేయడం సహించరానిది, దీన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. మరొక ప్రక్క కాల్పుల విరమణ పాటించండి అని మావోయిస్టు పార్టీ శాంతి చర్చలకు మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేసినప్పటికీ నేటికీ కనీస స్పందన లేకపోవడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. మేధావులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నప్పటికీ స్పందించకపోవడం సరైన విధానం కాదని అన్నారు. ఆదివాసులపై కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి కేంద్ర బలగాలని వెనక్కి పంపాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చే విధంగా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ మానవహారం కార్యక్రమంలో ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం



వేణుగోపాల్, లక్ష్మీనారాయణ, యలమద్ది కృష్ణయ్య, గుంతటి వీరభద్రం, సిఎల్పి రాష్ట్ర నాయకులు విప్లవ కుమార్, హెచ్ ఆర్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాదర్ బాబా, తెలంగాణ విద్యావంతుల వేదిక ఉపాధ్యక్షులు నరేందర్, రమేష్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు మోదం వెంకన్న, అశోక్, తెలంగాణ కార్మిక సంఘం నాయకులు దాసరి శ్రీను,దశరథ, జానీ, మహిళా సంఘం నాయకురాలు ఝాన్సీ, పోటు కళావతి, శోభ మంగతాయి, విద్యార్థి సంఘాల నాయకులు మస్తాన్, ప్రవీణ్, రామకృష్ణ, వెంకటేష్ అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్, టిఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు పేర్ల మధు, మాల మహానాడు నాయకులు సుధాకర్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు వై విక్రం, సింగు నర్సింగరావు, రషీద్, సర్దార్ హుస్సేన్ ఈ మానవహారంలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## ఇంగ్లండ్‌తో టెస్టుల్లో అతడిని ఆడించండి..
## అదరగొడతాడు: టీమిండియా మాజీ కోచ్



ఐపీఎల్-2025 ముగిసిన తర్వాత టీమిండియా ఆటగాళ్లు మళ్లీ అంతర్జాతీయ షెడ్యూల్‌తో బిజీ కానున్నారు. ఇందులో భాగంగా తొలుత ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్నారు. కాగా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2025-27 లో భాగంగా టీమిండియా తమ తొలి సిరీస్‌లో ఇంగ్లండ్‌తో తలపడనుంది. ఇరుజట్ల మధ్య జూన్ 20 నుంచి ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆరంభం కానుంది. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ కోచ్, కామెంటేటర్ రవిశాస్త్రి జట్టు ఎంపికపై కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్‌లో అదరగొడుతున్న సాయి సుదర్శన్‌ను ఈ టూర్‌కు తప్పక సెలక్ట్ చేయాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి కి విజ్ఞప్తి చేశాడు.

ఇంగ్లండ్‌తో టెస్టుల్లో అతడిని ఆడించండి..

మూడు ఫార్మాట్లలోనూ రాణించగల సత్తా సాయి సుదర్శన్‌కు ఉందన్న రవిశాస్త్రి.. అతడికి ఒక్క అవకాశం ఇవ్వాలని సెలక్టర్లకు సూచించాడు. ఈ మేరకు ఐసీసీ రివ్యూ షోలో మాట్లాడుతూ.. “సాయి సుదర్శన్.. అతడొక క్లాస్ ప్లేయర్. తను బ్యాటింగ్ చేస్తుంటే నేనైతే కళ్లు తిప్పుకోలేను. అన్ని ఫార్మాట్లలోనూ అదరగొట్టగలడు. ఇంగ్లండ్ పరిస్థితులకు తగ్గట్లుగా ఎడమచేతి వాటం బ్యాటర్ అయిన సాయి తప్పక రాణించగలడు. అతడి టెక్నిక్ అక్కడి పరిస్థితులకు అనుగుణంగా ఉంటుంది. ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే జట్టులోని కొత్త ఆటగాళ్లలో నేనైతే సాయి సుదర్శన్‌కు మొదటి ప్రాధాన్యం ఇస్తాను” అని రవిశాస్త్రి పేర్కొన్నాడు.

అదే విధంగా ఐసీసీ చాంపియన్‌స? ట్రోఫీ-2025లో, ఐపీఎల్‌లో దుమ్ములేపుతున్న శ్రేయస్ అయ్యర్ కూడా ఈ సిరీస్ ద్వారా టెస్టుల్లో పునరాగమనం చేస్తాడని అంచనా వేశాడు.

అర్ష్‌దీప్ సింగ్‌ను కూడా ఆడిస్తే

అదే విధంగా పేస్ దళంలో రైటార్మ్ బౌలర్లు జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ తరచూ గాయాల బారిన పడుతున్న వేళ.. ఓ లెఫ్టార్మ్ సీమర్‌ను కూడా తీసుకోవాలని రవిశాస్త్రి సూచించాడు. వైట్‌బాల్ స్పెషలిస్టు అర్ష్‌దీప్ సింగ్‌ను టెస్టుల్లోనూ ఆడిస్తే బాగుంటుందని సూచించాడు. కాగా ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న తమిళనాడు ఆటగాడు సాయి సుదర్శన్ ఓపెనర్‌గా దుమ్ములేపుతున్నాడు. ఇప్పటి వరకు తొమ్మిది మ్యాచ్‌లలో కలిపి 456 పరుగులు చేసి.. అత్యధిక పరుగుల వీరుల జాబితాలో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.

### రోహిత్ సిద్ధమే

మరోవైపు.. టీమిండియా టాప్ బ్యాటర్, కెప్టెన్ రోహిత్ శర్మ ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లడంపై సందిగ్ధత వీడింది. అతడు ఇంగ్లండ్‌కు వెళ్లడం దాదాపు ఖాయమైనట్లే. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో పాల్గొనే సీనియర్ టీమ్, భారత 'ఎ' జట్టు కోసం కలిపి సెలక్టర్లు ప్రాథమికంగా 35 మంది ప్రాబబుల్స్‌ను ఎంపిక చేశారు. ఇందులో రోహిత్ శర్మకు చోటు లభించింది. ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌లో భారత్ 1%-%3తో ఓడిన తర్వాత రోహిత్ శర్మ టెస్టు భవితవ్యంపై సందేహాలు రేగాయి. ఈ సిరీస్‌లో భాగంగా సిడ్నీలో జరిగిన చివరి టెస్టులో ఫామ్ బాగా లేదంటూ రోహిత్ స్వచ్ఛందంగా తానే తుది జట్టు నుంచి తప్పుకున్నాడు. దాంతో అతని టెస్టు కెరీర్ ముగిసినట్లే అనిపించింది. ఈ ఫార్మాట్‌లో వరుసగా విఫలమవుతున్న అతను ఇంగ్లండ్‌కు వెళ్లక ముందే రిటైర్ కావచ్చని ఊహాగానాలు వచ్చాయి. అయితే ఇప్పుడు బీసీసీఐ సెలక్టర్లు ప్రాబబుల్స్‌ను ఎంపిక చేయడంతో వాటికి తెర పడినట్లే. అయితే రోహిత్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించే విషయంలో మాత్రం బీసీసీఐ తేల్చుకోలేకపోతోంది. ఇంగ్లండ్ లాంటి బలమైన జట్టుతో ఇంగ్లండ్‌లో టెస్టు సిరీస్ అంటే పూర్తి ఫామ్, ఫిట్‌నెస్ ఉన్న ఆటగాడిని ఎంపిక చేయడం సరైందిగా బోర్డు భావిస్తోంది. ఈ కోణంలో రోహిత్ తగిన వ్యక్తిగా కనిపించడం లేదు. అయితే ఇప్పటికిప్పుడు మరో సరైన ప్రత్యామ్నాయం లేకుండా రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించే సాహసం బోర్డు చేయకపోవచ్చు. పైగా ఇంగ్లండ్‌లాంటి టీమ్‌పై బలమైన నాయకుడు ఉంటే బాగుంటుందనే ఆలోచన కూడా బోర్డులో ఉంది కాబట్టి రోహిత్‌నే ఎంపిక చేసే అవకాశం ఉంది.

## డివిలియర్స్ కాదు!..
## ఆ సౌతాఫ్రికా ఆటగాడి ప్రభావం ఎక్కువ:



రాయల్ చాలెంజర్స్ బెంగళూరు స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆర్సీబీతో పనిచేసిన తొలి రోజుల్లో తనపై ఓ వ్యక్తి ప్రభావం చూపాడంటూ సౌతాఫ్రికా ఆటగాడి పేరు చెప్పాడు. అయితే, ఆ వ్యక్తి ఏబీ డివిలియర్స్ మాత్రం కాదు!.. ఇంతకీ విషయం ఏమిటంటారా?!

కాగా 2008లో ఐపీఎల్ మొద లుకాగా.. ఆరంభ సీజన్ నుంచి కోహ్లి ఆర్సీబీతోనే కొనసాగుతున్నాడు. బెంగళూరు జట్టుకు కెప్టెన్‌గానూ పనిచేసిన కింగ్.. టైటిల్ మాత్రం అందించలేకపోయాడు. ప్రస్తుతం కేవలం ఆటగాడిగా కొనసాగుతున్న కోహ్లి.. ఈసారి ఆరెంజ్ క్యాప్ రేసులో ముందుకు దూసుకుపోతున్నాడు. ఇదిలా ఉంటే.. ఆర్సీబీ పాడ్‌కాస్ట్‌లో తాజాగా కోహ్లి చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. జట్టుతో చేరిన తొలినాళ్లలో సౌతాఫ్రికా స్టార్ మార్క్ బౌచర్ తననెంతో ప్రభావితం చేశాడని కింగ్ చెప్పుకొచ్చాడు.

అడగకముందే ఎన్నో విలువైన సలహాలు

“ఆరంభ రోజుల్లో నాతో పాటు ఆడిన ఆటగాళ్లలో బౌచర్ అప్పట్లో నన్ను బాగా ప్రభావితం చేశాడు. నేను అడగకముందే ఎన్నో విలువైన సలహాలు ఇచ్చాడు. నేను అనుకున్న స్థాయికి చేరాలంటే.. బలహీనతలు ఎలా అధిగ మించాలో వివరించాడు. ఇండియా మ్యాచ్‌లకు కామెం టేటర్‌గా వచ్చే తదుపరి మూడు-నాలుగేళ్లలో టీమిం డియాకు కీలక ప్లేయర్‌గా మారాలని.. లేదంటే.. నీకు నువ్వు ద్రోహం చేసుకున్న వాడివి అవుతావని చెప్పాడు. ఆయనతో జరిగిన సంభాషణ నన్ను ఎంతో ప్రభావితం చేసింది” అని కోహ్లి చెప్పుకొచ్చాడు. కాగా మార్క్ బౌచర్ 2008 నుంచి 2010 వరకు ఆర్సీబీకి ప్రాతినిథ్యం వహించాడు.

### ప్లే ఆఫ్స్ చేరాలని

కాగా ఐపీఎల్-2025లో ఆర్సీబీ ఇప్పటికి పది మ్యా చ్‌లు పూర్తి చేసుకుని ఏడు గెలిచింది. తద్వారా పద్నాలుగు పాయింట్లు సాధించి పట్టికలో రెండో స్థానంలో కొన సాగుతోంది. ఈసారి ప్లే ఆఫ్స్ చేరాలని పట్టుదలగా ఉంది. ఇక ఆర్సీబీ ఓపెనర్ కోహ్లి ఇప్పటికి పది మ్యాచ్‌లలో కలిపి 443 పరుగులు సాధించాడు. అత్యధిక పరుగుల వీరుల జాబితాలో మూడో స్థానంలో కొనసాగుతూ ఆరెంజ్ క్యాప్ కోసం పోటీపడుతున్నాడు. కాగా ఆర్సీబీ తదుపరి శనివారం నాటి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది. బెంగ ళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియం ఇందుకు వేదిక.

## ఐపీఎల్ ప్రారంభం నుండి మొదట నిష్క్రమించిన జట్లు ఇవే..!



ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన తొలి జట్టుగా చెన్నై సూపర్ కింగ్స్ నిలిచింది. 49వ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ చేతిలో ఓటమితో ఈ సీజన్‌లో సీఎస్‌కే ఖేల్ ఖతమైంది. ఆ జట్టు ఇప్పటివరకు ఆడిన 10 మ్యాచ్‌ల్లో కేవలం రెండే విజయాలు సాధించి, పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది. ఈ సీజన్‌లో సీఎస్‌కే మరో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. మే 3న ఆర్సీబీ, మే 7న కేకేఆర్, మే 12న రాజస్థాన్, మే 18న గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది.కాగా, ఓ ఐపీఎల్ సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన తొలి జట్టుగా నిలవడం ఐదు సార్లు ఛాంపియన్ అయిన చెన్నై సూపర్ కింగ్స్ ఇది కొత్తేమీ కాదు. 2020 సీజన్‌లో కూడా ఆ జట్టు ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన తొలి జట్టుగా నిలిచింది. ఐపీఎల్ ప్రారంభం నుండి అత్యధిక సార్లు తొలుత ఎలిమినేట్ అయిన జట్టుగా ఢిల్లీ క్యాపిటల్స్ ఉంది. ఈ ఫ్రాంచైజీ అత్యధికంగా మూడు సీజన్లలో అన్ని జట్లకంటే ముందే ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఢిల్లీ తర్వాత డెక్కన్ ఛార్జర్స్, కింగ్స్ ఎలెవెన్ పంజాబ్, ఆర్సీబీ, సీఎస్‌కే, ముంబై ఇండియన్స్ తలో రెండు సీజన్లలో అన్నిటి కంటే ముందే టైటిల్ వేట నుంచి నిష్క్రమించాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్, రైజింగ్ పూణే సూపర్ జెయింట్స్, పూణే వారియర్స్ ఇండియా, కేకేఆర్, పంజాబ్ ?కింగ్స్ తలో సారి అన్ని జట్ల కంటే ముందే టైటిల్ వేటను ముగించాయి.

**సీజన్ల వారీగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి మొదట నిష్క్రమించిన జట్లు..**

2008- డెక్కన్ ఛార్జర్స్
2009- కేకేఆర్
2010- కింగ్స్ ఎలెవెన్ పంజాబ్
2011- డెక్కన్ ఛార్జర్స్
2012- కింగ్స్ ఎలెవెన్ పంజాబ్
2013- పూణే వారియర్స్ ఇండియా
2014- ఢిల్లీ క్యాపిటల్స్
2015- పంజాబ్ కింగ్స్
2016- రైజింగ్ పూణే సూపర్ జెయింట్స్
2017- ఆర్సీబీ
2018- ఢిల్లీ క్యాపిటల్స్
2019- ఆర్సీబీ
2020- సీఎస్‌కే
2021- సన్‌రైజర్స్ హైదరాబాద్
2022- ముంబై ఇండియన్స్
2023- ఢిల్లీ క్యాపిటల్స్
2024- ముంబై ఇండియన్స్
2025- సీఎస్‌కే

కాగా, ప్రస్తుత సీజన్‌లో సీఎస్‌కే ఎలిమినేట్ అయిన మరుసటి రోజే రాజస్థాన్ రాయల్స్ కూడా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ప్రస్తుతం మరో రెండు జట్లు ప్రమాదం అంచుల్లో (ఎలిమినేషన్) ఉన్నాయి. వీటిలో సన్‌రైజర్స్ భవితవ్యం ఈ రోజే తేలిపోతుంది. కేకేఆర్ ఫేట్ డిసైడ్ కావాలంటే మరికొద్ది రోజులు ఎదురు చూడాల్సిందే. ఇవాళ (మే 2) సన్‌రైజర్స్ గుజరాత్ టైటాన్స్‌ను వారి సొంత మైదానంలో ఢీకొట్టనుంది.

## పిల్లలంతా హ్యాపీ అంటూ ట్రోలింగ్!..
## వైభవ్‌ను ఓదార్చిన రోహిత్.. ఆటలో ఇవి మామూలే



వైభవ్‌ను ఓదార్చిన రోహిత్

రాజస్తాన్ రాయల్స్ చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ కి చేదు అనుభవం ఎదురైంది. గుజరాత్ టైటాన్స్‌తో గత మ్యాచ్‌లో శతక్కొట్టిన పద్నాలుగేళ్ల ఈ పిల్లాడు.. గురువారం ముంబై ఇండియన్స్ తో మ్యాచ్‌లో డకౌట్ అయ్యాడు. రెండు బంతులు ఎదుర్కొని పరుగులేమీ చేయకుండానే వెనుదిరిగాడు. ముంబై పేసర్ దీపక్ చహర్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు యత్నించి విల్ జాక్స్‌కు క్యాచ్ ఇచ్చిన వైభవ్ పెవిలియన్ చేరకతప్పలేదు. ఫలితంగా 218 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్తాన్‌కు ఇలా ఆరంభంలోనే షాక్ తగిలింది. ముంబై బౌలర్ల ధాటికి మిగతా బ్యాటర్లు కూడా చేతులెత్తేయడంతో రాజస్తాన్ 16.1 ఓవర్లలో కేవలం 117 పరుగులకే ఆలౌట్ అయింది. తద్వారా ఏకంగా 100 పరుగుల భారీ తేడాతో ముంబై చేతిలో చిత్తుగా ఓడి.. ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది.

వైభవ్ వయసు పిల్లలంతా హ్యాపీ!.. ఎందుకింత ఓర్వలేనితనం?

ఇదిలా ఉంటే.. ఈ మ్యాచ్‌లో రాజస్తాన్ బ్యాటర్లంతా విఫలమైనా సోషల్ మీడియా మాత్రం వైభవ్ సూర్యవంశీపైనే ఎక్కువగా దృష్టి సారించింది. ఆటలో ఇవన్నీ సహజమేనని కొంత మంది అతడికి అండగా నిలుస్తుంటే.. మరికొంత మంది మాత్రం విపరీతంగా ట్రోల్ చేస్తున్నారు.

“చిన్న వయసులో విజయవంతం కావడం బాగానే ఉంటుంది. కానీ ప్రతిసారీ అదృష్టం కలిసి రాదు.. ఈరోజు వైభవ్ వయసు పిల్లలంతా సంతోషపడి ఉంటారు.. ఎందుకంటే చాలా మంది తల్లిదండ్రులు అతడిని చూపించి వారి పిల్లలకు గట్టిగా క్లాసులు ఇస్తున్నారు.. అందుకే ఈ ఒక్కరోజు వారికి ఉపశమనం కలిగి ఉంటుంది.. ఇక చాలు వైభవ్ నువ్వు కూడా వెళ్లి హోం వర్క్ చేసుకో” అంటూ పద్నాలుగేళ్ల వయసులోనే సంచలనాలు సృష్టించిన అతడిని ఓర్వలేక విద్వేషం చిమ్ముతున్నారు.

వైభవ్‌ను ఓదార్చిన రోహిత్

మరోవైపు.. వైభవ్ అవుట్ కాగానే ముంబై ఇండియన్స్ స్టార్, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అతడిని ఓదార్చిన తీరు మ్యాచ్‌లో హైలైట్‌గా నిలిచింది. వైభవ్ వెన్నుతట్టి మరేం పర్లేదు అన్నట్లుగా రోహిత్ అతడి పట్ల సానుభూతి కనబరిచాడు.

తప్పక పాఠాలు నేర్చుకుంటాడు

ఈ విషయం గురించి కామెంటేటర్ రవిశాస్త్రి లైవ్‌లో మాట్లాడుతూ.. “వైభవ్ కచ్చితంగా తన పొరపాట్లను సరిచేసుకుంటాడు. రోహిత్ శర్మ అతడిలో ఆత్మవిశ్వాసం నింపేలా మంచి మాటలు చెప్పాడు. ముంబై జట్టులోని చాలా మంది ఆటగాళ్లు అతడికి అండగా నిలిచారు. ప్రతి మ్యాచ్‌లోనూ ఇలాంటి గొప్ప సన్నివేశాలు చూడలేము. 14 ఏళ్ల పిల్లాడు సెంచరీ చేసిన మరుసటి మ్యాచ్‌లోనే ఇలా డకౌట్ అయ్యాడు. క్రికెట్ అంటే అంతే మరి!.. అతడు తప్పక ఈ అనుభవం నుంచి పాఠాలు నేర్చుకుంటాడు” అని వైభవ్ సూర్యవంశీకి మద్దతు ప్రకటించాడు. కాగా ఐపీఎల్-2025 ద్వారా క్యాష్ రిచ్ లీగ్‌లో అరంగేట్రం చేసిన వైభవ్ సూర్యవంశీ.. గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లో 35 బంతుల్లోనే సెంచరీ చేశాడు. తద్వారా ఐపీఎల్ చరిత్రలో అతి పిన్న వయసులోనే ఈ ఘనత సాధించిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. అంతేకాకుండా మరెన్నో రికార్డులు సొంతం చేసుకుని.. క్రికెట్ ప్రపంచం దృష్టిని తన వైపునకు తిప్పుకొన్నాడు.

ఐపీఎల్-2025: రాజస్తాన్ వర్సెస్ ముంబై
వేదిక: సవాయ్ మాన్‌సింగ్ స్టేడియం, జైపూర్
టాస్: రాజస్తాన్.. తొలుత బౌలింగ్
ముంబై స్కోరు: 217/2 (20)
రాజస్తాన్ స్కోరు: 117 (16.1)
ఫలితం: వంద పరుగుల తేడాతో రాజస్తాన్‌పై ముంబై గెలుపు.

## ఇంటర్నేషనల్ బ్రాండ్‌కు గ్లోబల్ అంబాసిడర్‌గా కేఎల్ రాహుల్



ప్రముఖ ఇంటర్నేషనల్ బ్రాండ్ పాల్ & షార్క్‌కు గ్లోబల్ అంబాసిడర్‌గా టీమిండియా స్టార్ క్రికెటర్ కేఎల్ రాహుల్ నియమితుడయ్యాడు. ఈ విషయాన్ని పాల్ & షార్క్ సంస్థ యాజమాన్యం ఇవాళ (మే 2) ప్రకటించింది. రాహుల్ లాంటి నిష్ణాతుడైన క్రికెటర్‌తో భాగస్వామ్యం పొందడం తమ సంస్థకు గర్వకారణమని పేర్కొంది. రాహుల్ పాల్ & షార్క్‌కు గ్లోబల్ అంబాసిడర్‌గా ఎంపికైన మొట్టమొదటి భారత అథ్లెట్. పాల్ & షార్క్ అనేది ఇటలీకి చెందిన లగ్జరీ దుస్తుల కంపెనీ. ఈ సంస్థను పాలో డిని అనే వ్యాపారవేత్త 1975లో స్థాపించాడు. దీని ప్రధాన కార్యాలయం? వారెస్‌లో ఉంది. ఈ ఫ్యాషన్ బ్రాండ్ ప్రధానంగా లైఫ్‌స్టైల్ మరియు స్పోర్ట్‌వేర్ దుస్తులను తయారు చేస్తుంది. ఈ కంపెనీ లోగోపై షార్క్ గుర్తు ఉంటుంది. ఈ కంపెనీకి ప్రపంచవ్యాప్తంగా 280 స్టోర్లు ఉన్నాయి. పాల్ & షార్క్ భారత్‌లో 15 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ కంపెనీకి భారత్‌లో ప్రముఖ నగరాల్లో స్టోర్లు ఉన్నాయి. ఇదిలా ఉంటే, కేఎల్ రాహుల్ ప్రస్తుతం ఐపీఎల్ 2025తో బిజీగా ఉన్నాడు. ఈ సీజన్‌లో అతను ప్రాతినిథ్యం వహిస్తున్న ఢిల్లీ క్యాపిటల్స్ ప్లే ఆఫ్స్ బెర్త్‌కు ప్రధాన పోటీదారుగా ఉంటూ, పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో కొనసాగుతుంది. ఢిల్లీ ఇప్పటివరకు ఆడిన 10 మ్యాచ్‌ల్లో 6 విజయాలు సాధించింది. ఈ జట్టు విజయాల్లో కేఎల్ రాహుల్‌ది కీలకపాత్ర. రాహుల్ ఈ సీజన్‌లో 9 మ్యాచ్‌లు ఆడి 53 సగటున, 146.06 స్ట్రయిక్‌రేట్‌తో 371 పరుగులు చేసి లీడింగ్ రన్‌స్కోరర్ల జాబితాలో తొమ్మిదో స్థానంలో ఉన్నాడు. ఢిల్లీ తమ తదుపరి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ మే 5న హైదరాబాద్‌లో జరుగనుంది.

## వైభవ్ సూర్యవంశీపై సీఎస్‌కే మాజీ ఓపెనర్ సంచలన కామెంట్స్



ఐపీఎల్‌లో తన మూడో ఇన్నింగ్స్‌లోనే విధ్వంసకర శతకం (35 బంతుల్లో) బాది బేబీ బాస్‌గా గుర్తింపు తెచ్చుకున్న 14 ఏళ్ల రాజస్థాన్ రాయల్స్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీపై చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ఓపెనర్ అభినవ్ ముకుంద్ సంచలన కామెంట్స్ చేశాడు. రాయల్స్ సూర్యవంశీని వేలంలో కొనుగోలు చేయాల్సింది కాదని అభినవ్ అభిప్రాయపడ్డాడు. రాయల్స్ యాజమాన్యం సూర్యవంశీతో పాటు నితీశ్ రాణాపై అనవసర పెట్టుబడి పెట్టిందని అన్నాడు. తానైతే సూర్యవంశీని రూ. 1.1 కోట్లకు, నితీశ్ రాణాను రూ. 4.2 కోట్లకు కొనుగోలు చేసేవాడిని కాదని తెలిపాడు. వైభవ్, నితీశ్‌పై పెట్టిన పెట్టుబడిని మంచి బౌలర్ల కోసం వినియోగించుకుని ఉండాల్సిందని అభిప్రాయపడ్డాడు. రాయల్స్ మేనేజ్‌మెంట్ బ్యాటర్ల మోజులో పడి బౌలింగ్ విభాగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నాడు. ఈ సీజన్‌లో ఆర్చర్ ఒక్కడే తీసుకున్న డబ్బుకు న్యాయం చేశాడని పేర్కొన్నాడు. రాయల్స్ యాజమాన్యం ఎంపిక చేసుకున్న భారత్ బౌలర్లలో (తుషార్ దేశ్‌పాండే, యుద్ధ్‌వీర్ సింగ్, ఆకాశ్ మధ్వాల్, కుమార్ కార్తికేయ) ఒక్కరు కూడా సత్తా చాటలేకపోయారని అన్నాడు. తుషార్ దేశ్‌పాండేపై రూ. 6.75 కోట్ల పెట్టుబడి పెట్టి అనవసరంగా డబ్బును వృధా చేసుకున్నారని అన్నాడు. గత సీజన్‌లో తమ పంచన ఉన్న బౌల్ట్, చహల్, ఆవేశ్ ఖాన్, అశ్విన్‌ను వదిలేసి రాయల్స్ యాజమాన్యం మూల్యం చెల్లించుకుందని అభిప్రాయపడ్డాడు. మొత్తంగా మెగా వేలంలో రాయల్స్ ఎంపికలను తప్పుబట్టాడు. కాగా, ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం ఇదివరకే సత్తా చాటిన ఆటగాళ్లను వేలానికి వదిలేసి పెద్ద తప్పిదం చేసింది. బ్యాటింగ్‌లో బట్లర్, బౌలింగ్‌లో చహల్, బౌల్ట్ ఆ జట్టుకు ఎన్నో అపురూప విజయాలు అందించారు. వీరిని కాదని రాయల్స్ యాజమాన్యం యువ ఆటగాళ్లపై పెట్టుబడి పెట్టి చేతులు కాల్చుకుంది. ఎన్నో అంచనాలు పెట్టి కొనుగోలు చేసిన లంక స్పిన్ ద్వయం హసరంగ, తీక్షణ ఆశించిన ప్రభావం చూపలేకపోయారు. రిటైన్ చేసుకున్న వారిలో కెప్టెన్ శాంసన్ గాయంతో సైడ్ అయిపోగా.. జురెల్, హెట్‌మైర్ దారుణంగా విఫలమయ్యారు. నితీశ్ రాణా ఒక్క మంచి ఇన్నింగ్స్‌కే పరిమితమయ్యాడు. పరాగ్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పజెప్పి అతడి కాస్తో కూస్తో ఫామ్‌ను చెడగొట్టుకున్నారు. సూర్యవంశీ ఫేట్‌ను నాలుగు మ్యాచ్‌లకే డిసైడ్ చేయలేని పరిస్థితి. ఇదిలా ఉంటే, ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ కథ ముగిసింది. నిన్న (మే 1) ముంబై ఇండియన్స్ చేతిలో ఓటమితో ఆ జట్టు ప్లే ఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా నిష్క్రమించింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడిన రాయల్స్ ఏకంగా 8 పరాజయాలు మూటగట్టుకుంది. కేవలం మూడే విజయాలు సాధించింది. కొన్ని గెలవాల్సిన మ్యాచ్‌ల్లో అనూహ్యంగా ఓటమిపాలైంది. ఈ సీజన్‌లో రాయల్స్ మరో మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. తమ తదుపరి మ్యాచ్‌ల్లో కేకేఆర్ (మే 4), సీఎస్‌కే (మే 12), పంజాబ్ (మే 16) జట్లను ఢీకొట్టనుంది.

# సినిమా చిత్రం



## రజనీ, కమల్‌లా చిరు ఎందుకు చేయడం లేదు!

సీనియర్ హీరోలు చాలా వరకు తమదైన మార్కు సినిమాలతో బాక్సీఫీస్‌ని దుమ్ముదులిపేస్తున్నారు. రికార్డు స్థాయి వసూళ్లతో సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. గత కొంత కాలంగా వరుస ఫ్లాపుల్ని ఎదుర్కొంటూ అభిమానుల్ని షాక్‌కు గురి చేస్తూ వచ్చిన సూపర్ స్టార్ రజనీకాంత్ %-%జైలర్%-% మూవీతతో బాక్సాఫీస్‌ని షేక్ చేసిన విషయం తెలిసిందే. హిట్టు కొడితే చాలు అని చేసిన %-%జైలర్%-% రజనీకి తిరుగులేని విజయాన్ని అందించి కొత్తదారి చూపించింది. సన్ పిక్చర్స్ నిర్మాణంలో నెల్సన్ తెరకెక్కించారు. ఎలాంటి అంచనాలు లేకుండా తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదలైన ఈ మూవీ రజనీ కెరీర్‌లోనే రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టి ఒక్కసారిగా ఆశ్చర్యపరిచింది. రజనీ మేనిరిజమ్స్, రజనీ మార్కు మెరుపులతో రూపొందిన ఈ సినిమా రికార్డు స్థాయిలో బాక్సాఫీస్ వద్ద రూ.650 కోట్లు రాబట్టి సంచలనం సృష్టించింది. అదే ఊపుతో రజనీ చేసిన %-%వేట్టయాన్%-% ఆ స్థాయిలో ఆకట్టుకోలేకపోయినా వసూళ్ల పరంగా కూడా - జైలర్%-%ని అధిగమించలేకపోయింది. దీంతో ఇప్పుడు అందరి దృష్టి లోకేష్ కనగరాజ్ %-%కూలీ%-%, నెల్సన్ - జైలర్ 2%-% చిత్రాలపై పడింది. ఈ రెండు సినిమాలపై భారీ క్రేజ్ ఏర్పడింది. రెండింటిలోనూ రజనీ తన ఏజ్‌కు తగ్గ క్యారెక్టర్‌లో పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఏజ్‌కి తగ్గ కథలని, పాత్రలని ఎంచుకుంటూ రజనీ తన మార్కు స్టైల్‌తో బ్లాక్ బస్టర్లని దక్కించుకుంటున్నాడు. ఇదే ఫార్ములాని కమల్ హాసన్ కూడా ఫాలో అవుతున్నాడు. కమల్ హాసన్ విశ్వరూపం 2 తరువాత ఒక్క హిట్‌ని అందుకోలేకపోయారు. రెగ్యులర్ హీరో పాత్రల్లో నటిస్తూ చేసిన సినిమాలేవీ ఆడకపోవడంతో కొత్తగా ట్రై చేయాలని నిర్ణయిం చుకున్నారు. అప్పుడే తన ఏజ్‌కు తగ్గ పాత్రలతో ప్రేక్షకుల ముందుకు రావాలనుకున్నారు. అలా నిర్ణయించుకుని చేసిన సినిమా %-%విక్రమ్%-%. ఏడుపదుల వయసులో తన వయసుకు తగ్గ పాత్రలో కమల్ చేసిన ఈ మూవీ రికార్డు స్థాయి విజయాన్ని అందించి కమల్ కు సరికొత్త ఉత్సాహాన్ని అం దించింది. విక్రమ్ అందించిన ఉత్సాహంతో కమల్ ఇప్పుడు శింబుతో కలిసి %-%థగ్ లైఫ్ చేస్తున్నాడు. చిరు కూడా ఇదే ఫార్ములాని ఫాలో అయిపోయి సరికొత్త యాక్షన్ డ్రామాలకు తెరలేపాలని ఫ్యాన్స్‌తో పాటు సినీ లవర్స్ చాలా కాలంగా కోరు కుంటున్నారు. కానీ చిరు మాత్రం ఇప్పటికీ తన ఏజ్‌కు తగ్గ పాత్రలు చేయకుండా నేలవిడిచి సాము చేస్తున్నారు. ఇప్పటికైనా కమల్, రజనీలని ఫాలో అయితే కెరీర్ మరింత ఊపందుకుంటుందని, మరిన్ని కొత్త కథలు తెరపైకొస్తాయని ఇండస్ట్రీ వర్గాలు, సినీ లవర్స్ ఫీలవుతున్నారు. మరి చిరు అటు వైపుగా అడుగులు వేస్తారా లేదా అన్నది వేచి చూడాల్సిందే. ప్రస్తుతం చిరు %-%విశ్వంభర%-%లో నటిస్తున్నారు.

## ఆసక్తి పెంచుతున్న బకాసుర రెస్టారెంట్




టాలీవుడ్ ప్రముఖ కమెడియన్ ప్రవీణ్ త్వరలోనే హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. బకాసుర రెస్టారెంట్ పేరుతో ఓ హంగర్ కామెడీ మూవీ చేస్తున్నాడు ప్రవీణ్. ఈ సినిమా ఫస్ట్ లుక్ ను మేకర్స్ తాజాగా రిలీజ్ చేశారు. ఈ సినిమాలో వైవా హర్ష టైటిల్ రోల్ పోషిస్తుండగా, షైనింగ్ ఫణి కీలక పాత్రలో నటిస్తున్నాడు. కొన్నాళ్ల ముందట ప్రవీణ్ తర్వలోనే బకాసుర అనే పేరుతో రెస్టారెంట్ ను స్టార్ట్ చేయనున్నాడని వార్తలొచ్చిన విషయం తెలిసిందే. ఆల్రెడీ యాక్టర్ గా బిజీగా ఉన్న ప్రవీణ్ కు రెస్టారెంట్ ను స్టార్ట్ చేసి, దాని బాధ్యతలు తీసుకునేంత టైమ్ముందా అని అందరూ అనుకుంటున్న టైమ్ లో ఆ విషయంపై క్లారిటీ వచ్చేసింది. అయితే ప్రవీణ్ రెస్టారెంట్ స్టార్ట్ చేయడం లేదు. బకాసుర రెస్టారెంట్ అనే పేరుతో సినిమాను చేస్తున్నాడు. అందులో ప్రవీణ్ హీరోగా నటిస్తున్నాడనేది అసలు మ్యాటర్. తాజాగా మేకర్స్ ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. ఆ పోస్టర్ లో ప్రవీణ్ వంట చేస్తూ పెద్ద గెరిటతో కనిపించగా, పక్కన విచిత్ర ఆకారాల్లో వైవా హర్ష, షైనింగ్ ఫణి కనిపించి పోస్టర్ ను మరింత ఇంట్రెస్టింగ్ గా మార్చారు. అదే పోస్టర్ లో పాడుబడిన పాత బంగళా, మోడుబోయిన చెట్టు చూస్తుంటే సినిమాలో హర్రర్ ఎలిమెంట్స్ కూడా ఉన్నట్టు అర్థమవుతుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగానే ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేయగా, ఆ లుక్ అందరినీ ఆకట్టుకుంటుంది. బకాసుర రెస్టారెంట్ సినిమాతో ప్రవీణ్ లోని కొత్త యాంగిల్ ను అందరూ చూస్తారని అందరూ చెప్పుకుంటున్నారు. హంగర్ కామెడీ అనే కొత్త కాన్సెప్ట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా అన్ని వర్గాల ఆడియన్స్ ను ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ చెప్తోంది. బకాసుర రెస్టారెంట్ అనే సినిమాతో ఎస్‌జె శివ దర్శకుడిగా పరిచయం కానుండగా, ఈ సినిమాను ఎస్‌జె మూవీస్ బ్యానర్ లో లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి నిర్మిస్తున్నారు.

## మహాభారత్ వర్సెస్ మహాభారత్ తప్పదా?



మన ఇతిహాసాల నేపథ్యంలో ఇప్పటి వరకు ఎన్నో సినిమాలొచ్చాయి. అయితే - మహాభారత్ - ఇప్పటికీ ప్రత్యేకమే. దీన్ని మారుతున్న టెక్నాలజీని జోడించి హాలీవుడ్ స్థాయిలో తెరపైకి తీసుకురావాలని ప్రయత్నాలు మొదలైన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కథతో ఓ భారీ కాన్వాస్‌పై సినిమా చేయాలని ఉందని, దీంతో మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలని యావత్ ప్రపంచానికి తెలియజెప్పాలని ఉందని స్టార్ డైరెక్టర్ రాజమౌళి ఇప్పటికే ప్రకటించారు. అయితే దానికి ఇంకా సమయం ఉందని, అది తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని కూడా వెల్లడించారు. అయితే జక్కన్న తరహాలోనే - మహాభారత్ - తనకు డ్రీమ్ ప్రాజెక్ట్ అని తాజాగా బాలీవుడ్ స్టార్ హీరో అమీర్‌ఖాన్ ప్రకటించడం సరికొత్త చర్చకు తెరలేపింది. ఇటీవల ఓ మీడియాకు ప్రత్యేకంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అమీర్‌ఖాన్ మహాభారత్ - ప్రాజెక్ట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. - మహాభారత్ - ను రూపొందించడం తన కళ అన్నారు. అంతే కాకుండా తనకున్న అతిపెద్ద ఆశయాల్లో ఇది కూడా ఒకటన్నారు. భారతీయ ఇతిహాసానికి ప్రాణం పోయాలన్నది తన కల అన్నారు. ఈ ఏడాది దీనికి సంబంధించిన పనులను ప్రారంభించాలనుకుంటున్నాను. దీని రైటింగ్‌కు కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఒకే సినిమాలో మొత్తం కథని చూపించలేం. అందుకే దీన్ని సిరీస్‌లుగా రూపొందించాలని నిర్ణయించుకున్నాను. భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇండస్ట్రీలోనిఎంతో మంది దర్శకులు దీని కోసం పనిచేయనున్నారు. స్టోరీ రాసుకున్న తరువాత పాత్రలకు ఏ నటీనటులు సరిపోతారో చూసుకుని ఎంపిక చేస్తాం. నేను నటిస్తానా? లేదా అనేది తరువాత ఆలోచిస్తాను - అన్నారు. దాదాపు రూ.1000 కోట్లతో ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే అమీర్ - మహాభారత్ -కు టైమ్ పట్టేలా కనిపిస్తోంది. స్క్రిప్ట్ వర్క్ కోసమే సంవ త్సారాలు సమయం తీసుకోబోతున్నట్టుగా స్పష్టమవుతోంది. పురాణాలని తిరగేసి ఆ తరువాతే కథని సిద్ధం చేస్తారట. అయితే అమీర్ ఖాన్ - మహాభారత్ - యావత్ ఇండియన్స్ ని ఆకట్టుకునే స్థాయిలో ఉంటుందా? అన్నది ఇప్పుడు ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తోంది. రాజమౌళి అయితే బాగుంటుందని, బాలీవుడ్ వాళ్లకు పురాణాలని తెరకెక్కించడంలో అంత పట్టుఉండదని ఇటీవల వచ్చిన - ఆదిపురుష్%-%తో తేలిపోయిందని ఇన్ సైడ్ టాక్. అంతే కాకుండా అంతా రీసెర్చ్ చేసి అమీర్‌ఖాన్ - మహాభారత్ - ను మొదలు పెట్టే సమయానికిరాజమౌళి కూడా మొదలు పెట్టేస్తాడని, అప్పుడు రెండు మహాభారత్‌ల మధ్య పోటీ అనివార్యం అని ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తోంది. అంతే కాకుండా ఇటవల రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్‌ని స్క్రీన్‌ప్లే కోసం అమీర్ ఖాన్ కలిశారట. తరువాత ఎందుకో అంతగా ఆసక్తిని చూపించలేదట. దాంతో తను కూడా ఆసక్తి చూపించలేదని తెలిపారు. అయితే రాజమౌళి కూడా మహాభారత్ చేయాలనే ఆలోచనలో ఉన్నందునే అమీర్ మరోసారి విజయేంద్ర ప్రసాద్‌ని కలవడానికి ఇష్టపడలేదని ఇన్ సైడ్ టాక్. అమీర్ తను రూపొందించనున్న - మహాభారత్ - లో తనే కృష్ణుడిగా నటించనున్నాడట, అయితే జక్కన్న మహాభారత్‌లో మాత్రం అదే పాత్రని మహేష్ బాబుతో చేయించాలనుకుంటున్నారట.

## ఆషిష్ దేత్తడి ఫస్ట్ లుక్.. మాసీవ్ అండ్ ఇంట్రెస్టింగ్




సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ తమశ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మిస్తున్న 60వ ప్రాజెక్ట్‌ని ప్రకటించారు. తమ వారసుడు ఆశిష్ హీరోగా అత్యంత భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌ని ప్రకటించారు. రౌడీ బాయ్స్ మూవీతో హీరోగా పరిచయమైన ఆశిష్ తరువాత %-%లవ్ మీ%-% పేరుతో హారర్ థ్రిల్లర్‌లో నటించడం, అది ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల్ని మెప్పించలేకపోవడం తెలిసిందే. దీంతో కొంత విరామం తీసుకున్న ఆశిష్ సరికొత్త కథతో ప్రేక్షకుల్ని ఆకట్టుకోవాలనే ఉద్దేశ్యంతో కొత్త కథను ఎంచుకున్నాడు. వెర్సటైల్ క్యారెక్టర్లతో హీరోగా తనకంటూ ప్రత్యేతను చాటుకోవాలని తొలి సినిమా నుంచి ప్రయత్నాలు చేస్తున్న ఆశిష్ తాజాగా మన కల్చర్‌ని రిప్రజెంట్ చేసే కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ మూవీకి ఆదిత్య రావు గంగసాని దర్శకత్వం వహిస్తుండగా ఇందులో ఆశిష్ అత్యంత సహజత్వంతో సాగే స్ట్రీట్ డ్రమ్మర్‌గా నేటీవిటీకి చాలా దగ్గరగా ఉన్న క్యారెక్టర్‌లో కనిపించనున్నాడు. ఆశిష్ మూడవ ప్రాజెక్ట్‌గా తెరపైకి వస్తునక్న ఈ మూవీని దిల్ రాజు, శిరీష్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. %కూశ్రీంశీ =ముం% - తక్కువ అంచనా వేయొద్దు.. నాని వన్ లైనర్స్ ఎవరికోసం..? విభిన్నమైన కథ, కథనాలతో ఆశిష్‌ని హీరోగా, నటుడిగా నిలబెట్టే రూటెడ్ స్టోరీతో తెరకెక్కుతున్న ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు టైటిల్‌ని మేకర్స్ గురువారం విడుదల చేశారు. హీరో ఆశిష్ పుట్టిన రోజుని పురస్కరించుకుని ఈ మూవీ టైటిల్‌తో పాటు ఫస్ట్‌ని విడుదల చేశారు. ఈ చిత్రానికి %-%దేత్తడి%-% అనే టైటిల్‌ని ఫైనల్ చేశారు. ఇక ఫస్ట్ లుక్‌లో హీరో ఆశిష్ టైటిల్‌కు తగ్గట్టుగానే మాసీవ్ క్యారెక్టర్‌లో స్ట్రీట్ డ్రమ్మర్‌గా కనిపించడంఅందరిని ఆకట్టుకుంటోంది. ఆశిష్ మాసీవ్ లుక్‌లో డ్రమ్మర్‌గా కనిపిస్తున్న తీరు ప్రాజెక్ట్‌పై అందరిలోనే ఆసక్తిని రేకెత్తిస్తోంది. టైటిల్‌తో పాటు క్యాప్షన్ కూడా ఇంట్రెస్ట్‌ని క్రియేట్ చేస్తోంది. %-%గాడ్ ఫటీతో ఫటీ మగర్ నవాబి నా ఘటీ%-% అనే క్యాప్షన్‌ని చూస్తుంటే ఈ సారి ఆశిష్ పక్కా రూటెడ్ స్టోరీతోకంటెంట్ రా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడని స్పష్టమవుతోంది. అంతే కాకుండా ఆశిష్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్, క్యాప్షన్‌ని బట్టి ఈ మూవీ పక్కా తెలంగాణ స్లాంగ్‌తో సాగుతుందని తెలుస్తోంది. తెలంగాణ నేపథ్య కథలతో విజయాలు అందుకుంటున్న దిల్ రాజు మరో సారి అదే స్లాంగ్‌ని, అదే నేపథ్యాన్ని ఆశిష్ కోసం ఎంచుకున్నట్టుగా తెలుస్తోంది. ఇండియన్ సినిమాల్లో ఇంత వరకు ఎవరూ టచ్ చేయని నేపథ్యంలో రానున్న ఈ మూవీ ఆశిష్‌కు హీరోగా సరికొత్త ఇమేజ్‌ని అందించడం ఖాయం అని మేకర్స్ భావిస్తున్నారు. సరికొత్త నేపథ్యంలో విభిన్నమైన కథగా రూపొందనున్న ఈ మూవీ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.

## ప్రభాస్ 'స్పిరిట్' కౌంట్‌డౌన్:
## లైనప్‌లో మార్పు లేదు!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సినిమాల కోసం అభిమానులు ఏ స్థాయిలో ఎదురుచూసగున్నారో.ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అతని లైనప్‌లో 'ది రాజా సాబ్', 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాలు ఉన్నాయి.

'స్పిరిట్' సినిమా కోసం ఫ్యాన్స్ ఎక్కువగా ఎగ్జైట్ అవుతున్నారు. సందీప్ రెడ్డి వంగ డైరెక్షన్‌లో తెరకెక్కే ఈ కాప్ యాక్షన్ డ్రామా, ప్రభాస్‌ను ఇంటెన్స్ రోల్‌లో చూపించనుంది. ఈ సినిమా షూటింగ్, రిలీజ్ గురించి అభిమానుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. అయితే, లైనప్‌లో మార్పులు ఉంటాయనే రూమర్స్ ఫ్యాన్స్‌ను కొంత టెన్షన్‌లో పడేశాయి. 'ది రాజా సాబ్' సినిమా షూటింగ్ దాదాపు పూర్తయింది, ఇది సెప్టెంబర్ 2025లో రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. ఈ హారర్ కామెడీ జోనర్‌లో మారుతి డైరెక్షన్‌లో వస్తున్న సినిమా, ప్రభాస్‌ను డబుల్ రోల్‌లో చూపిస్తుంది. ఆ తర్వాత 'ఫౌజీ' హను రాఘవపూడి డైరెక్షన్‌లో 1940ల నేపథ్యంలో రూపొందుతోంది. ఈ యాక్షన్ డ్రామా 2026లో రావొచ్చు. ప్రభాస్ షెడ్యూల్ బిజీగా ఉండటంతో 'స్పిరిట్' ఆలస్యం అవుతుందని కొందరు అనుకున్నారు. ఈ నేపథ్యంలో, ప్రభాస్ లైనప్ గురించి తాజా అప్‌డేట్ బయటకొచ్చింది. నిర్మాత భూషణ్ కుమార్ 'స్పిరిట్' సినిమా గురించి కీలక సమాచారం షేర్ చేశాడు. ఈ సినిమా షూటింగ్ మరో 2-3 నెలల్లో మొదలవుతుందని, అంటే జూలై లేదా ఆగస్టు 2025లో స్టార్ట్ అవుతుందని కన్ఫర్మ్ చేశాడు.

అలాగే, ప్రభాస్ సినిమాల లైనప్‌లో ఎలాంటి మార్పులు లేవని, 'ది రాజా సాబ్', 'ఫౌజీ' తర్వాత 'స్పిరిట్' రాబోతుందని క్లారిటీ ఇచ్చాడు. ఈ అప్‌డేట్‌తో ఫ్యాన్స్‌లో టెన్షన్ తగ్గి, ఎగ్జైట్‌మెంట్ మళ్లీ పెరిగింది. 'స్పిరిట్' సినిమా టీ సిరీస్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. సందీప్ రెడ్డి వంగ స్టైల్‌లో ఇంటెన్స్ యాక్షన్, ఎమోషన్స్‌తో నిండి ఉంటుందని అంటున్నారు.

ఈ సినిమాలో ప్రభాస్ స్టైలిష్ కాప్ రోల్‌లో కనిపించనున్నాడు. హీరోయిన్‌గా ఒకరిద్దరు పేర్లు వినిపిస్తున్నా ఇంకా ఫైనల్ కాలేదు, విలన్‌గా అర్జున్ రాంపాల్ నటిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమా 2026 సమ్మర్‌లో రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. ప్రభాస్ ఫ్యాన్స్ 'స్పిరిట్' కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. మొత్తంగా, ప్రభాస్ లైనప్‌లో మార్పులు లేవని, 'స్పిరిట్' షూటింగ్ త్వరలో మొదలవనుందని తెలియడంతో ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. 'ది రాజా సాబ్', 'ఫౌజీ' తర్వాత 'స్పిరిట్'తో బాక్సాఫీస్ షేక్ చేయడానికి ప్రభాస్ సిద్ధమవుతున్నాడు. మరి ఈ సినిమా ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.




Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499